జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 11 మే 2026 | సంపుటి: 19 | సంచిక: 64 | పేజీలు: 21 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: అష్టమి - 15:09:36 వరకు నక్షత్రంధనిశ్ఠ - 24:50:46 వరకు కరణంకౌలవ - 15:09:36 వరకు, తైతిల - 27:24:43 వరకు పక్షంకృష్ణ యోగంబ్రహ్మ - 26:07:47 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com

## అసోం సీఎంగా హిమంత

### మే 12న ప్రమాణ స్వీకారం

అసోం ఎన్నికల్లో భారీ విజయాన్ని సాధించిన హిమంతను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నియమిస్తున్నట్లు ఆదివారం రాష్ట్ర గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య పేర్కొన్నారు. దీంతో రాష్ట్రంలో ఎన్‌డీఏ కూటమి వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి మార్గం

మిగతా 12లో..

## 12న బీఆర్ఎస్ పార్టీ కీలక సమావేశం

### కేసీఆర్ అధ్యక్షత ముఖ్య నేతలతో భేటీ

బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన ఈ నెల 12న పార్టీ కీలక సమావేశం జరుగనున్నది. ఈ మేరకు పార్టీ వర్గాలు ఆదివారం వివరాలు వెల్లడించాయి. ఇటీవల హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన

మిగతా 2లో..



మోదీ నేతృత్వంలో దేశమంతా కాషాయంగా మారుతుంది..ఇక తెలంగాణనే మన నెక్స్ట్ టార్గెట్. పరిస్థితులన్నీ మనకు అనుకూలంగా ఉన్నాయంటున్నారు తెలంగాణ బీజేపీ నేతలు. కాంగ్రెస్ చేతిలో మోసపోయిన తెలంగాణను రక్షించుకోవాల్సిన అవసరం బీజేపీపై ఉందన్నారు ఆ పార్టీ నేతలు. మోదీ ఇచ్చిన స్ఫూర్తితో మరింత దూకుడుగా ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# ఇక ఇక్కడా కమల వికాసమే..

- తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే
- తెలంగాణ ప్రజల నుంచి కనిపిస్తోంది
- దేశం మొత్తం మార్పు కోరుకుంటోంది
- బంగాల్‌లో తొలిసారి బీజేపీ ప్రభుత్వం
- కాంగ్రెస్, బీఆర్ఎస్ కుటుంబ పార్టీలు
- రాష్ట్ర అభివృద్ధికి ఎన్డీఏ కట్టుబడి ఉంది
- యుద్ధం ఏదైనా.. భారం పడనివ్వను:
- బంగారం, పెట్రోల్, డీజిల్ వాడకం తగ్గించాలి
- బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ
- పరేడ్ గ్రౌండ్స్ వేదికగా భారీ బహిరంగ సభ
- రాష్ట్రంలో ప్రధాని పర్యటన.. ప్రారంభోత్సవాలు
- 9,400 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం



పశ్చిమ బంగాల్‌లో తొలిసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పడిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పశ్చిమబంగాల్‌లో బీజేపీ చరిత్రాత్మక విజయం సాధించిందని గుర్తు చేశారు. అక్కడి ప్రజలు చేసిన ప్రతిజ్ఞ ప్రకారం బీజేపీని గెలిపించుకున్నారని కొనియాడారు. తెలంగాణ ప్రజల నుంచి కూడా అలాంటి ఉత్సాహమే కనిపిస్తోందని చెప్పారు. తెలంగాణలో ఈసారి వచ్చేది బీజేపీ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున బీజేపీ శ్రేణుల నినాదాలు : అంతకుముందు తన కోసం కార్యకర్తలు తెచ్చిన పెయింటింగ్స్‌ను సేకరించాలని ప్రధాని ఎస్పీజీని ఆదేశించారు. పెయింటింగ్స్ వేసిన చిత్ర కళాకారులకు తిరిగి లేఖలు రాస్తానని చెప్పారు. ప్రియమైన తెలంగాణ ప్రజలందరికీ

మిగతా 2లో..

# మీ సహకారం కావాలి

- మీ ఆశీర్వాదం ఉంటే తెలంగాణ వేగంగా అభివృద్ధి
- తెలంగాణ ప్రాజెక్టులపై మోదీ దృష్టి సారించాలి
- వికసిత్ భారత్‌తో మా ప్రభుత్వం కలిసి నడుస్తోంది
- 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంగా ముందుకు
- 2034 నాటికి తెలంగాణ ట్రిలియన్ డాలర్ల ఎకానమీ
- దేశానికి 10 శాతం జీడీపీ ఇస్తామని వాగ్దానం చేస్తున్నా
- హెచ్ఐసీసీ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి
- సైబరాబాద్ అతి పెద్ద ఉపాధి కేంద్రంగా మారింది
- దేశాభివృద్ధిలో సైబరాబాద్ కీలక పాత్ర పోషిస్తోంది
- తెలంగాణకు దేశానికి పెద్ద ఉత్పత్తి తయారీ కేంద్రం
- సైబర్ టెక్నాలజీ, విద్యుత్, ఈవీ రంగాల్లో కీలక పాత్ర
- రాష్ట్రాల అభివృద్ధి లేనిదే దేశాభివృద్ధి సాధ్యం కాదు
- హెచ్ఐసీసీ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ




ఇది కేవలం కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం కాదని, ఇది అభివృద్ధి ఉత్సవమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ముందుకెళ్లేందుకు అవసరమైన అభివృద్ధి ఉత్సవమని, ప్రధాని ప్రణాళిక అయిన వికసిత్ భారత్‌తో కలిసి నడుస్తామని ప్రకటించారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో ప్రధాని మోదీ చేతుల మీదుగా వర్చువల్‌గా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానితో పాటు రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.ఐదు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయిపోయాయని, ఇప్పుడు రాజకీయాలు మాట్లాడాల్సిన పని లేదని రేవంత్ పేర్కొన్నారు. అభివృద్ధి గురించే మాట్లాడదామని వ్యాఖ్యానించారు. 2047 నాటికి భారత్ 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంగా పెట్టుకున్నామని గుర్తు చేసిన ఆయన,

మిగతా 2లో..

# ఇది సరికొత్త ప్రారంభం

- తమిళనాడులో ఇప్పుడు ప్రజా ప్రభుత్వం
- మిత్రులైనా శత్రువులైనా అందరికీ ఒకే చట్టం
- తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ వెల్లడి
- తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణం
- ఉచిత విద్యుత్ ఫైలుపై తొలి సంతకం





తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన జోసెఫ్ విజయ్, ఇళ్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే ఫైల్‌పై తొలి సంతకం చేశారు. ఆ తర్వాత యాంటీ డ్రగ్ టాస్క్‌ఫోర్స్, మహిళల రక్షణకు ప్రత్యేక దళం దస్త్రాలపై విజయ్ సంతకాలు చేశారు. తమిళనాడుకు ఇది సరికొత్త ప్రారంభమని ప్రమాణస్వీకార కార్యక్రమంలో వెల్లడించారు. చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో విజయ్‌తో గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ సీఎంగా ప్రమాణం చేయించారు. అయితే సీఎంగా ప్రమాణం చేశాక విజయ్ ప్రజలనుద్దేశించి మాట్లాడారు. తమిళనాట లౌకిక, సామాజిక, న్యాయశకం మొదలైందని అన్నారు. తాము సాధ్యమయ్యేవే చెబుతామని, చెప్పిందే చేస్తామని వెల్లడించారు. ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు ఇచ్చిన

మిగతా 12లో..

## రాజకీయంగా ఎదుర్కోలేక ఏదో కుట్రలు

- కాషాయ జెండాను భుజంపై మోసిన వ్యక్తిని
- ఢిల్లీకి మూటలు మోస్తున్న కాంగ్రెస్ నేతలు
- 6 గ్యారంటీలు అమలు చేయకుండా మోసం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

జై శ్రీరామ్ అంటే మాలో ఆవేశాన్ని నింపుతోంది, ఆలోచనలు నింపుతుంది. మాలో పౌరుషాన్ని నింపుతుంది. జై శ్రీరామ్ నినాదమే కేసీఆర్ కుటుంబ గడీలు బద్ధలుకొట్టి మిమ్మల్ని ఫాం హౌస్‌కు పరిమితం చేసిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఏరోజూ పార్టీ తలవంచుకునే పని చేయలేదన్నారు. తాను బీజేపీ కార్యకర్తనని జై శ్రీరామ్, భారత్ మాతాకీ జై అని నినాదం చేసేవాడ్ని.. ఏ తప్పు చేయలేదన్నారు. రాజకీయంగా తనను ఎదుర్కోలేక

మిగతా 12లో..



# భూభారతి వచ్చినా అవే సమస్యలు!

### పరిష్కారం కాని భూసమస్యలు ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి



తెలంగాణలో భూ సమస్యల పరిష్కారం కోసం గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ స్థానంలో, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ఆశతో భూభారతి వ్యవస్థను ప్రవేశపెట్టింది. భూ రికార్డులను సమూలంగా ప్రక్షాళన చేసి, రైతులకు శాశ్వత పరిష్కారం చూపుతామని చేసిన ప్రకటనలు క్షేత్రస్థాయిలో ఆవిరవుతున్నాయి. భూభారతి అమల్లోకి వచ్చినా సమస్యలు తగ్గకపోగా, సరికొత్త సాంకేతిక, పరిపాలన చిక్కులు తోడై రైతుల పాలిట భూ స్వప్నంగా మారుతోంది. ధరణిలోని లోపాలను సరిదిద్దేందుకు భూభారతిని తీసుకువచ్చినప్పటికీ, దరఖాస్తుల పరిష్కార వేగం మందగించింది. ధరణి కాలం నాటి 2.45 లక్షల పెండింగ్ దరఖాస్తులకు , భూభారతి ప్రారంభమయ్యాక కొత్తగా వచ్చిన దరఖాస్తులు తోడయ్యాయి. ముఖ్యంగా వారసత్వ బదిలీ , భూ విస్తీర్ణంలో వ్యత్యాసాల సవరణకు

మిగతా 12లో..

# సంపాదకీయం

## కొనుగోళ్ల కోసం పడిగాపులు

ఏటా దేశంలో ధాన్యం కొనుగోళ్లు అన్నది ఓ పజిల్‌గా మారింది. పెద్ద ఎత్తున ధాన్యం కొంటున్నామని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రకటిస్తుంటాయి. క్షేత్రస్థాయిలో మాత్రం అది కానరావడం లేదు. తెలుగు రాష్ట్రాలనే తీసుకుంటే ధాన్యం కొనండి అని రైతులు లబోదిబోమంటున్నారు. అయినా కొనుగోళ్లు పెద్ద ఎత్తున ఎక్కడా కానరావడం లేదు. దీనికితోడు అకాల వర్షం రైతుల నెత్తిన పిడుగు పడేసింది. ఇటీవలి అకాల వర్షం నిండా ముంచింది. అన్నదాత రెక్కలకష్టాన్ని నీళ్లపాల్జేసింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పలుప్రాంతాల్లో పడిన వర్షం దాటికి, మార్కెట్ యార్డుల్లోని ధాన్యం తడిసి ముద్దయింది. పలు గ్రామాల్లో తీవ్రమైన గాలులతో అకాల వర్షం కురవడంతో మంథని మార్కెట్ యార్డుతోపాటు ఆయా మండలాల్లోని వ్యవసాయ ధాన్యమంతా మట్టిలో కొట్టుకుపోయింది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది. పదిహేను రోజుల కిందటే కోతలు కోసి, ధాన్యాన్ని కేంద్రాలకు తరలించి కొనుగోళ్ల కోసం పడిగాపులు పడుతున్న తరుణంలో కోలుకోలేని దెబ్బతీసింది. కొనుగోళ్లు వేగంగా చేస్తే తమ ధాన్యం తడిసేది కాదని కుప్పల చుట్టూ వర్షం నీటిని చూపిస్తూ రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. తడిసి ముద్దయిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడ్డారు. తడిసిన ధాన్యాన్ని మంత్రులు, అధికారులు పరిశీలించారు. నష్టపోయిన రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ మేరకు కలెక్టర్, ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. అసలు ధాన్యమే కొనడం లేదని తెలంగాణలో బిఆర్ఎస్ ఆరోపిస్తోంది. మక్కల కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు పడుతున్నారు. కొన్నిచోట్ల రైతులు కుప్పలమీదే ప్రాణాలు వదిలిన ఘటనలు చూస్తున్నాం. తడిసిన ధాన్యాన్ని కూడా కొంటామని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. బిఆర్ఎస్ విష ప్రచారం చేస్తోందన్నారు. ఎపిలో కూడా ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగుతున్నాయని మంత్రి అచ్చన్నాయుడు చెబుతున్నారు. మరి లోపం ఎక్కడో తెలియడం లేదు. కేంద్రం కూడా దేశంలో ఏయే పంటలు పండుతున్నాయో, వాటిని ప్రజలకు చేర్చడమెలా అన్నది ఆలోచన చేయడం లేదు. పంటులు బాగానే పండుతున్నాయి. గోదాముల్లో ఫుల్లుగా ఉంటున్నాయి. రైతులకు గిట్టుబాటు కావడం లేదు. ప్రజలకు ధరలు అందుబాటులో ఉండడం లేదు. ఈ వ్యత్యాసాన్ని గుర్తించి పరిష్కరించే చిత్తశుద్ధి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల్లో కానరావడం లేదు. పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాల్లో గోధుమల సేకరణ ఎక్కువగా జరుగుతుంది. అక్కడి ధరలు ఎంఎస్‌పీకి చేరువగా ఉంటాయి. గోధుమల సేకరణ పరిమితంగా ఉండే రాష్ట్రాల్లో మాత్రం ధరలు పడిపోతుంటాయి. ఈ అసమానత రైతులు సంపాదించే దానికి, వినియోగ దారుడు చెల్లించే దానికి మధ్య అంతరాన్ని మరింతగా పెంచుతోంది. మార్కెట్ నియంత్రణ సంస్థలు కానీ, ప్రభుత్వం కానీ ఇదేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నాయి. వినియోగ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో ధరల పర్యవేక్షణ విభాగం ఉంటుంది. అయితే అది కేవలం సమాచారాన్ని సేకరిస్తోందా లేక అడ్డూ అదుపూ లేని ధరలను నియంత్రిస్తోందా అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. గోధుమల ధర తగ్గితే రైతుకు గిట్టుబాటు ధర లభించదు. వినియోగదారుడికీ ఉపశమనం కలగదు. మరి ప్రయోజనం పొందేది ఎవరు? మధ్యలో ఉన్న కొద్ది మంది దళారులు మాత్రమే. పంజాబ్, హర్యానాల్లో గోధుమలు బాగా పండిస్తారు. గోధుమల ధర తగ్గితే సహజంగానే గోధుమ పిండి ధర కూడా తగ్గుతుంది. తద్వారా ప్రజలకు ఊరట లభిస్తుంది. కానీ మన దేశంలో అలా జరగడం లేదు. దేశవ్యాప్తంగా గోధుమల ధరలు తగ్గినప్పటికీ దాని ప్రభావం ఎక్కడా కన్పించడం లేదు. రైతులు గోధుమలను కనీస మద్దతు ధర కంటే తక్కువకే అమ్ముకోవాల్సి వస్తున్నప్పటికీ మార్కెట్‌లో గోధుమ పిండి, బ్రెడ్ ధరలు మాత్రం దిగిరావడం లేదు. వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ చెబుతున్న దాని ప్రకారం ఇటీవలి కాలంలో గోధుమల ధరలు గణనీయంగా పడిపోయాయి. ఈ నెలలో మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలోని హోల్‌సేల్ మండీల్లో కిలో గోధుమల ధర రూ.23 నుంచి రూ.25 మధ్య నడుస్తోంది. చాలా వరకూ కిలో ధర రూ.25.85 పలికినప్పటికీ అది ఎంఎస్‌పీ కంటే తక్కువగానే ఉంది. గత సంవత్సరం నరేంద్ర మోడీ ప్రభుత్వం గోధుమల కనీస మద్దతు ధరను క్వింటాలుకు రూ.160 పెంచి రూ.2,585గా నిర్ణయించింది. 2024-25లో ఇది రూ.2,425గా ఉంది. గోధుమల ధర తగ్గినప్పుడు సహజంగానే పిండి ధర కూడా తగ్గాలి. కానీ మన దేశంలో అలా జరగడం లేదు. దేశవ్యాప్తంగా రిటైల్ మార్కెట్‌లో కిలో గోధుమ పిండి ధర రూ.36 నుంచి రూ.40 మధ్య పలుకుతోంది. బ్రాండెడ్ ఉత్పత్తుల విషయానికి వస్తే కిలో ధర రూ.40 నుంచి రూ.50 మధ్య నడుస్తోంది. అంతకంటే ఎక్కువ వసూలు చేస్తున్న దాఖలాలు కూడా ఉన్నాయి. ఇది రైతుకు నష్టమా లేక వినియోగదారుడికి లాభమా లేక వినియోగదారుడి పేరుతో వేరెవరైనా లాభాలు గడిస్తున్నారా అన్నదే ఇక్కడ ప్రశ్న. గోధుమ పిండి ధర పెరిగినప్పుడు మిల్లు యజమానులు, కంపెనీలు ఆ భారాన్ని వినియోగదారుల నెత్తిన వేస్తాయి. కానీ పిండి ధర తగ్గినప్పుడు ధరలను తగ్గించడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు. లాభాల మార్జిన్‌ను కాపాడుకోవడానికి, వీలైతే దానిని మరింతగా పెంచుకోవడానికి వీలుగా వారు ఇలా వ్యవహరి స్తుంటారు. దేశంలో ప్రతి పంట పరిస్థితి ఇలాగే ఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వరి, మక్క రైతులు నాన కష్టాలు పడుతున్నారు. దీనికంతటికి కొనుగోలు విధానాలు, మద్దతు ధరల విధానాలు సక్రమంగా లేకపోవడమే అని గుర్తించాలి. దీనిని సంస్కరిస్తే తప్ప రైతులకు, వినోగదారులకు మనశ్శాంతి ఉండదు.

# ఇక ఇక్కడా కమల వికాసమే..

మొదటిపేజీ తరువాయి..

హృదయపూర్వక శుభాకాంక్షలు అంటూ తెలుగులో మాట్లాడి ఆకట్టుకున్నారు. మోదీని చూసిన ఆనందంలో బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలతో సభ ప్రాంగణాన్ని హోరెత్తించారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమన్న ప్రధాని మోదీ, పశ్చిమ బెంగాల్‌లో ఓడిపోయింది రాజకీయ పార్టీ కాదని, రాజ్యాంగ వ్యతిరేక శక్తులని అన్నారు. పశ్చిమబెంగాల్‌లో అవినీతి, కుటుంబ పార్టీలను ప్రజలు ఓడించారని తెలిపారు. తెలంగాణ ప్రజలు ఇంత ప్రేమ చూపించటం తన అదృష్టమన్నారు. దేశం మోదీ, తెలంగాణ కూడా నక్సలైట్ల రహితంగా మారిందని ప్రకటించారు. వికసిత్ తెలంగాణ లక్ష్యంగా బీజేపీ ముందుకు సాగుతోందన్నారు. బంగారం కొనుగోళ్లపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏడాది పాటు జనం బంగారం కొనుగోళ్లకు దూరంగా ఉంటే మంచిదన్నారు. బంగారం కొనుగోళ్లతో విదేశీ మారక ద్రవ్య నిల్వలు బాగా తగ్గిపోతున్నాయన్నారు. అంతేకాకుండా.. పెట్రోల్, డీజిల్ వాడకం తగ్గించాలని సూచనలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సభను తెలంగాణ బీజేపీ పరిమితం కాకూడదని, ఈ సంక్షోభాలను అధిగమించి దేశ ప్రయోజనాల కోసం ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఎరువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నా, భారతీయ రైతులపై ఆ భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం రక్షణ కవచంలా నిలుస్తోందని మోదీ స్పష్టం చేశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో యూరియా ధరలు భారీగా పెరిగినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ఒక్కో బస్తా యూరియాను సుమారు రూ. 3,000 వెచ్చించి కొనుగోలు చేస్తోంది. ప్రభుత్వం



మొత్తం మార్పును కోరుకుంటోందన్న ప్రధాని, ఏ రాష్ట్రంలోనూ కుటుంబ పాలనను ప్రజలు కోరుకోవట్లేదని పేర్కొన్నారు. ఈసారి తెలంగాణలోనూ బీజేపీ సర్కార్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు కూడా కుటుంబ పార్టీలేనని తెలంగాణ అభివృద్ధికి ఎన్డీఏ సర్కార్ కట్టుబడి ఉందన్నారు .తెలంగాణలో జహీరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్ మంజూరు చేసినట్లు మోదీ ప్రకటించారు. దేశం మొత్తానికి 7 పీఎం మిత్ర టెక్స్‌టైల్ పార్కులు ఇస్తే, అందులో ఒకటి తెలంగాణకు ఇచ్చినట్లు గుర్తు చేశారు.
కాకతీయ టెక్స్‌టైల్ పార్క్‌తో రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, బీజేపీ దృష్టి ఎప్పుడూ అభివృద్ధి, ఉపాధి మీద మాత్రమే ఉంటుందని తెలిపారు.
కాంగ్రెస్‌ను గెలిపించినందుకు కర్ణాటక ప్రజలు బాధపడుతున్నారని, తెలంగాణలోనూ అలానే ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ విధానం మొదట ఓట్లు దండుకో, తర్వాత మర్చిపో అన్నట్లుగా ఉందన్నారు. కాంగ్రెస్ పొత్తులు ఎప్పుడూ అభివృద్ధి నిరోధకులతోనే ఉంటాయని మండిపడ్డారు. దేశాన్ని ఇప్పటికే నక్సలైట్ల రహితంగా మార్చివేశామన్న ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఇప్పటికే భారీ ఏర్పాట్లు చేసింది. హైదరాబాద్ నగరమంతా కాషాయ తోరణాలు, బీజేపీ ఫ్లెక్సీలు, కటౌట్లతో నింపేసింది. ఈ క్రమంలోనే.. గచ్చిబౌలిలోని ఓ ప్రైవేట్ కార్యక్రమం తర్వాత.. సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌కు చేరుకోనున్న మోదీకి గెలిచిన సుమారు వంద మంది కార్పొరేటర్లు, కౌన్సిలర్లతో స్వాగతం పలకనున్నారు.
పరేడ్ గ్రౌండ్ సభలో కేంద్రమంత్రులు, బీజేపీ నేతలు మాట్లాడిన తర్వాత.. ప్రధాని మోదీ సుమారు 40నిమిషాలు ప్రజలను, పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ప్రస్తుత అంతర్జాతీయ పరిణామాలు, యుద్ధ మేఘాలు దేశంపై చూపుతున్న ప్రభావాన్ని వివరిస్తూనే, సామాన్యుడిపై భారం పడకుండా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన వెల్లడించారు. ప్రస్తుతం ప్రపంచం ఎన్నో సవాళ్లను, సంక్షోభాలను ఎదుర్కొంటోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ముఖ్యంగా పశ్చిమాసియా సంక్షోభం, ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా సరఫరా వ్యవస్థ దెబ్బతిన్నదని ప్రధాని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో భారత్ కేవలం ప్రేక్షక పాత్రకే ఇంత భారీ ధరకు కొనుగోలు చేసినా, రైతులకు మాత్రం పాత ధరలకే అందిస్తోంది. ఈ అదనపు భారాన్ని అంతా కేంద్ర ప్రభుత్వమే భరిస్తోందని ప్రధాని మోదీ వివరించారు. యుద్ధం కారణంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు ప్రపంచవ్యాప్తంగా పెరిగాయని, పశ్చిమాసియా యుద్ధ ప్రభావం దేశంపై తీవ్రంగా ఉన్నప్పటికీ ప్రజలపై భారం పడకుండా గత రెండు నెలలుగా కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నట్లు ప్రధాని తెలిపారు.
"యుద్ధం కారణంగా వచ్చే ఆర్థిక నష్టాన్ని కేంద్ర ప్రభుత్వమే భరిస్తోంది తప్ప, ధరలను పెంచి సామాన్య ప్రజలపై ఆ భారాన్ని వేయడం లేదు" అని ప్రదాని నరేంద్ర మోదీ వెల్లడించారు.
"అంతర్జాతీయ సంక్షోభాల నుంచి భారత్ లాభపడాలి.. ఈ పరిస్థితులను అధిగమించాలి..ఇందుకోసం మన వంతు పాత్ర పోషించాలి.. అప్పుడే మన దేశానికి ప్రయోజనం. ప్రతి భారత పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే, ఈ సంక్షోభం నుంచి బయటపడతాం.. ఇదే సంకల్పం తీసుకుని అందరూ పనిచేయాలని" ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు.

# మీ సహకారం కావాలి

మొదటిపేజీ తరువాయి..

2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని తెలంగాణ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. 2034 నాటికి తెలంగాణ ట్రిలియన్ డాలర్ల ఎకానమీ సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మోదీ ఆశీర్వాదం ఉంటే తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతుందని, కేంద్ర పాత్ర పోషిస్తున్నాయని, దేశానికి సింహభాగం ఆదాయం ఇస్తున్న ఆరు నగరాలను కేంద్రం ప్రోత్సహించాలని ప్రధానిని కోరారు. రాష్ట్ర పెండింగ్ ప్రాజెక్టులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, తెలంగాణ ప్రాజెక్టులపై 2 గంటలు కేటాయించి సమీక్షించాలని మోదీకి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మెట్రో విస్తరణ, మారిందన్న మోదీ, సైబర్ టెక్నాలజీ, విద్యుత్, ఈవీ రంగాల్లో కీలక పాత్ర పోషిస్తోందని గుర్తు చేశారు. వరంగల్ పీఎం మిత్ర టెక్స్‌టైల్ పార్కును ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, టెక్స్‌టైల్ రంగంలో వరంగల్ పీఎం మిత్ర పార్కు కీలక పాత్ర పోషిస్తుందని ఆకాంక్షించారు. దీంతో అక్కడ ఉ




మంత్రులను తాను తరచూ కలుస్తుంటానని అన్నారు. కొన్ని పనులు అయ్యాయని, ఇంకొన్ని పనులు కావాల్సి ఉన్నాయని మోదీ దృష్టికి తెచ్చారు. తెలంగాణ కూడా మిగిలిన రాష్ట్రాల్లా అభివృద్ధి చెందాలని, తెలంగాణ ప్రాజెక్టులపై మోదీ దృష్టి సారించాలని కోరారు. దేశానికి 10 శాతం జీడీపీ ఇస్తామని వాగ్దానం చేస్తున్నామని, మోదీకి విశాల హృదయం ఉందని కిషన్‌రెడ్డి చెబుతుంటారని, మోజీ తెలంగాణ పెండింగ్ ప్రాజెక్టులకు సహకరిస్తే వేగంగా అభివృద్ధి చెందుతామని అన్నారు. దేశ జనాభాలో తెలంగాణ 3 శాతం వాటా కలిగి ఉందన్న సీఎం, దేశ జీడీపీకి తెలంగాణ 5 శాతం వాటా ఇస్తోందని గుర్తు చేశారు. 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను కేంద్రం లక్ష్యంగా పెట్టుకుందని, 30 ట్రిలియన్ డాలర్లలో తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల వాటా ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. దేశ జీడీపీకి 10 శాతం వాటా ఇవ్వాలనే లక్ష్యంతో సాగుతున్నామని, దేశాభివృద్ధిలో ఆరు మహానగరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఢిల్లీ, ముంబయి, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, హైదరాబాద్ కీలక ఫ్యూచర్ సిటీ, రీజనల్ రింగ్ రోడ్, మూసీ ప్రాజెక్టు, రేడియల్ రోడ్లు, హైదరాబాద్ - మచిలీపట్నం వరకూ 12 లైన్ల ఎక్స్‌ప్రెస్ హైవేకు సహకరించాలని కోరారు. రాష్ట్రాల అభివృద్ధి లేనిదే దేశాభివృద్ధి సాధ్యం కాదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పదేళ్లుగా గుజరాత్‌కే ఎక్కువ నిధులు ఇచ్చారని రేవంత్ రెడ్డి అంటున్నారని, కేంద్రం పదేళ్లలో గుజరాత్‌కు ఎంత ఇచ్చిందో చెప్పాలని రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తున్నా అంటూ ఛలోక్తులు విసిరారు. దీంతో అందరి ముఖాల్లో నవ్వులు పూశాయి. మూడోసారి ప్రధాని అయ్యాక తొలిసారి తెలంగాణ పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ హైదరాబాద్ హైటెక్‌సిటీలోని హెచ్ఐసీసీ నుంచి పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు వర్చువల్‌గా చేశారు. గుజరాత్‌తో సమానంగా తెలంగాణకు నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని మోదీ ప్రకటించారు. సైబరాబాద్ దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని, అనేక పెద్ద ప్రాజెక్టులు ఇక్కడ ప్రాణం పోసుకుంటున్నాయని తెలిపారు. సైబరాబాద్ అతి పెద్ద ఉపాధి కేంద్రంగా ద్యోగావకాశాలు భారీగా వస్తాయని చెప్పారు. ఉమ్మడి ఏపీ కంటే తెలంగాణకు రైల్వే బడ్జెట్ పెంచామని ప్రధాని మోదీ తెలిపారు. హైవేలపై కేంద్రం రూ.లక్షల కోట్లు ఖర్చు చేస్తోందని, వాటి అభివృద్ధి ద్వారా తెలంగాణ కూడా లాభపడుతోందని అన్నారు. ఉమ్మడి ఏపీలో రైల్వే బడ్జెట్‌లో రూ.వెయ్యి కోట్లు కూడా దక్కేవి కావని గుర్తు చేశారు. ఇప్పుడు ఒక్క తెలంగాణకే రూ.ఐదున్నర వేల కోట్లు కేటాయించామని తెలిపారు. 'సీఎం రేవంత్‌రెడ్డి గారూ ఇది వింటున్నారా? తెలంగాణ అభివృద్ధికి కేంద్రం భరోసా ఇస్తుంది' అని ప్రధాని మోదీ ప్రత్యేకంగా చెప్పారు. తెలంగాణ వికసిస్తే దేశం కూడా వికసిస్తుందని అన్నారు. అంతకుముందు హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని మోదీకి డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొన్నం, అజహరుద్దీన్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు ఈటల, ధర్మపురి అర్వింద్, రఘునందన్ రావు, ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డి ఘనస్వాగతం పలికారు. మోదీ పర్యటన దృష్ట్యా మల్కాజిగిరి కమిషనరేట్ పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## 12న బీఆర్ఎస్ పార్టీ కీలక సమావేశం

మొదటిపేజీ తరువాయి..

సమావేశానికి కొనసాగింపుగా మంగళవారం మధ్యాహ్నం ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ ప్రధాన కార్యదర్శులు, మండలి ప్రతిపక్ష నేతతో పాటు మండలి, శాసనసభాపక్షాల డిప్యూటీ లీడర్లు హాజరుకానున్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, సభ్యత్వ నమోదు, పార్టీ ఇన్‌చార్జుల నియామకం, బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. ఈ సందర్భంగా పార్టీ ముఖ్యనేతలకు కేసీఆర్ కీలక సూచనలు చేసి బాధ్యతలు అప్పగించనున్నట్టు తెలిసింది. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న తీరుపై దిశానిర్దేశం చేయనున్నారు. భవిష్యత్‌లో చేపట్టాల్సిన పోరాట కార్యక్రమాలు, ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలపై సూచనలు, సలహాలు ఇవ్వనున్నట్టు సమాచారం. అదేవిధంగా పరిషత్, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కార్పొరేషన్ల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కూడా ముఖ్యనేతలకు దిశానిర్దేశం చేసే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు తెలిపాయి.

## అసోం సీఎంగా హిమంత

మొదటిపేజీ తరువాయి..

సుగమమైంది. మే 12వ తేదీ ఉదయం 11:40 గంటలకు ఖానాపారాలోని వెటర్నరీ కళాశాల మైదానంలో హిమంత ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు చీఫ్ సెక్రటరీ పేర్కొన్నారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ శాసనసభాపక్ష సమావేశంలో హిమంత బిశ్వ శర్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన కూటమి భాగస్వామ్య పార్టీల నేతలతో కలిసి లోక్ భవన్‌కు వెళ్లి గవర్నర్‌ను కలిశారు. ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించిన మద్దతు పత్రాలను గవర్నర్‌కు ఇచ్చారు. ఇక, మంగళవారం జరిగే హిమంత ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌తో పాటు తదితర ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. బీజేపీ కేంద్ర పరిశీలకులుగా నియమితులైన కేంద్ర మంత్రి జేపీ నడ్డా, హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ కూడా హిమంత బిశ్వ శర్మతో కలిసి లోక్ భవన్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా జేపీ నడ్డా మాట్లాడారు. అసోం ఎన్నికల ఫలితాలు ప్రధాని నరేంద్ర మోదీ అభివృద్ధి విధానాలకు ప్రజలు ఇచ్చిన మద్దతుగా అభివర్ణించారు. కేంద్ర సంక్షేమ పథకాలను అసోంలో సమర్థవంతంగా అమలు చేసినందుకుగాను హిమంత ప్రభుత్వాన్ని ప్రశంసించారు. వచ్చే ఐదేళ్లలో మోదీ అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెడతారని, వాటిని హిమంత సమర్థంగా అమలు చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అంతకుముందు నిర్వహించిన సమావేశంలో హిమంత మాట్లాడారు. ప్రజలు మరోసారి ఎన్‌డీఏపై విశ్వాసం ఉంచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం మరింత ఉత్సాహంతో పనిచేస్తామని పేర్కొన్నారు. ఇక, అసోంలో నూతన ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగుమం చేస్తూ ముఖ్యమంత్రి పదవికి హిమంత బుధవారం రాజీనామా చేశారు.



గౌహాటిలో లోక్‌భవన్‌కు వెళ్లి గవర్నర్ లక్ష్మణ్‌ప్రసాద్ ఆచార్యను కలిసి రాజీనామా లేఖను సమర్పించారు. తర్వాత కొద్ది నిమిషాలకే హిమంత బిశ్వశర్మ రాజీనామాను గవర్నర్ ఆమోదం తెలిపారు. కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు ఆపద్ధర్మ సీఎంగా కొనసాగాలని హిమంతను, గవర్నర్ కోరారు. అనంతరం హిమంత మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ఫలితాలను ఈసీ అధికారికంగా ప్రకటించిన తర్వాతే రాజీనామా సమర్పించామన్నారు. ప్రస్తుత అసెంబ్లీని రద్దు చేయాలని కూడా గవర్నర్‌ను అభ్యర్థించామని చెప్పారు. అయితే, తన రాజీనామాను గవర్నర్ అంగీకరించారని, కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు సీఎంగా కొనసాగాలని ఆదేశించినట్లుగా చెప్పారు. కొత్త ప్రభుత్వం ఏర్పడేవరకు తాత్కాలిక ప్రభుత్వంగా పనిచేస్తామని హిమంత తెలిపారు. అసోం అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ కూటమి ఘన విజయం సాధించింది. మొత్తం 126 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో ఎన్‌డీఏ 102 స్థానాలను కైవసం చేసుకుంది. ఇందులో బీజేపీ ఒక్కటే 82 సీట్లు గెలుచుకోగా ఏజీపీ, బీపీఎఫ్ చెరో 10 స్థానాల్లో విజయం సాధించాయి. 2021లో తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన హిమంత బిశ్వ శర్మ, అసోంలో వరుసగా రెండు సార్లు ముఖ్యమంత్రి అయిన తొలి కాంగ్రెస్‌యేతర నాయకుడిగా గుర్తింపు పొందారు. 2016లో అప్పటి ముఖ్యమంత్రి సర్బానంద సోనోవాల్ నాయకత్వంలో బీజేపీ కూటమి తొలిసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది ఎన్‌డీఏకు వరుసగా మూడో ప్రభుత్వం కానుంది.

# కాంగ్రెస్, బీజేపీ చీకటి ఒప్పందం

### బండి సంజయ్ కుమారుడిపై చర్యలేవి?
### 48గంటలైనా చర్యలెందుకు తీసుకోలేదు?
### బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ లీడర్ హరీశ్‌రావు

రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ చీకటి ఒప్పందం నడుస్తున్నదని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ లీడర్ హరీశ్‌రావు ఆరోపించారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి



బండి సంజయ్ కుమారుడి పోక్సో కేసు వ్యవహారంపై ఆదివారం ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. ప్రభుత్వ, పోలీసుల వైఫల్యాలను ఎత్తిచూపారు. 'బాధితురాలు న్యాయం కోసం పోలీస్‌స్టేషన్‌కు వెళ్తే కేసు నమోదుకు ఎనిమిది గంటలు ఎందుకు పట్టింది? కేసు నమోదై 48గంటలు దాటినా నిందితుడిపై చర్యలు తీసుకొనేందుకు పోలీసులు ఎందుకు వెనుకాడుతున్నారు? హోం మంత్రిగా వ్యవహరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలి?' అంటూ ప్రశ్నలవర్షం కురిపించారు. కేసు నమోదులో తాత్సారం, నిందితుడిపై చర్యలు తీసుకోవడానికి వెనుకాడుతున్న తీరు రెండు పార్టీల కుమ్మక్కు రాజకీయాలకు నిదర్శనం కాదా? అని నిలదీశారు.

## కార్మిక వాడల్లో 4 రోజులుగా మంచినీటి సరఫరా నిలిచిపోయిన స్పందించని యాజమాన్యం

– ఏఐటీయూసీ నాయకులు



మంచిర్యాల,10,మే (ప్రజాజ్యోతి) : మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా లోని శ్రీరాంపూర్ కాలనీ, ఆర్కే–8, గాంధీనగర్ కార్మిక వాడల్లో గత నాలుగు రోజులుగా మంచినీటిసరఫరా లేక కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నాయని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా తెలిపారు. మంచినీటి సరఫరా అంత రాయం కారణాలపై ఆరా తీయగా ఎస్ఆర్పీ–1 గనిలో రెండు పంపులు మునిగిపో యాయని, దీనివల్ల నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని యాజమాన్యం పేర్కొంటోందన్నారు. అయితే ఒక గనిలో పంపులుమునిగితే మరో గని నుంచి నీటి సరఫరా చేయాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉన్నప్పటికీ గత నాలుగు రోజులుగా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కార్మిక వాడల్లో నీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా యాజమాన్యం వెంటనే స్పందించి మంచినీటి సరఫరాను పునరుద్ధరించా లని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మిక కుటుంబాలతో కలిసి జీఎం కార్యాలయాన్ని ముట్టడిస్తా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్‌రావు, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోదీ సభతో తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులు

**2028లో రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వమే వస్తుంది : రఘునాథ్ వెరబెల్లి**



మంచిర్యాల, 10, మే (ప్రజా జ్యోతి) : హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించ నున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభ తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులకు నాంది కాబోతుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. మోదీ సభకు హాజరయ్యేందుకు రఘునాథ్ వెరబెల్లి నాయకత్వంలో మంచిర్యాల జిల్లా నుండి బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక రైలులో హైదరాబాద్‌కు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ఘన విజయం సాధించిన అనంతరం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలంగాణకు తొలిసారిగా వస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం దాదాపు రూ.8 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారని పేర్కొన్నారు. మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందని, రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి జరుగుతోందని అన్నారు. ఈ సభతో తెలంగాణ రాజకీయాల్లో కీలక మార్పులు చోటుచేసుకుంటాయని, 2028 ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, పురుషోత్తం జాజు, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, కుర్రే చక్రవర్తి, మోటపలుకుల తిరుపతి, కస్తూరి నాగరాజు, బోట్ల అనిత, ఎనగందుల కృష్ణమూర్తి, బేర సత్యనారాయణ, సత్రం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమలులోకి లేబర్ కోడ్స్

• అధికారిక గెజిట్ విడుదల చేసిన కేంద్రం • మారనున్న పని గంటలు, జీతాల విధానం • కార్మిక సంఘాల్లో ఈ అంశంపై మళ్లీ చర్చ?






మంచిర్యాల, 10, మే (ప్రజా జ్యోతి) : గత కొన్ని ఏళ్ల తరబడి వివాదాస్పదంగా కొనసాగుతున్న నాలుగు కొత్త లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం అధికారిక గెజిట్ ద్వారా నోటిఫై చేయడంతో దేశవ్యాప్తంగా కార్మిక రంగంలో మరోసారి చర్చ మొదలైంది. దాదాపు 29 పాత కార్మిక చట్టాల స్థానంలో తీసుకొచ్చిన ఈ కొత్త నిబంధనలు ఉద్యోగుల పని గంటలు, జీతాల నిర్మాణం, సామాజిక భద్రత, మహిళా భద్రత, గిగ్ వర్కర్ల హక్కులపై ప్రత్యక్ష ప్రభావం చూపనున్నాయని పరిశీలకులు భావిస్తున్నారు . కొత్త కోడ్స్ ప్రకారం వారానికి గరిష్ఠంగా 48 గంటల పని, ఒక రోజు వీక్లీ ఆఫ్, ఓవర్ టైమ్‌కు అదనపు భత్యం, ప్రతి ఉద్యోగికి నియామక పత్రం, 40 ఏళ్లు దాటిన కార్మికులకు వార్షిక ఆరోగ్య పరీక్షలు, మహిళా ఉద్యోగుల రాత్రి షిఫ్ట్ భద్రత వంటి అంశాలను తప్పనిసరి చేశారు. అలాగే ఉద్యోగి మొత్తం జీతంలో కనీసం 50 శాతం బేసిక్ పే ఉండేలా నిబంధనలు రూపొందించడంతో పీఎఫ్, గ్రాట్యుటీ ప్రయోజనాలు పెరగనున్నాయి. డెలివరీ బాయ్స్, గిగ్ వర్కర్లను కూడా సామాజిక భద్రత పరిధిలోకి తీసుకురావడం ఈ కోడ్స్‌లో కీలక అంశంగా మారింది.

– వ్యతిరేకించిన రాజాకీయ పార్టీలు, వాటి అంబంధ కార్మిక సంఘాలు.......

అయితే ఈ లేబర్ కోడ్స్‌ను కాంగ్రెస్ పార్టీతో పాటు సీపీఐ, సీపీఎం, బీఆర్ఎస్ సహా పలు రాజకీయ పార్టీలు గతంలోనే తీవ్రంగా వ్యతిరేకించాయి. వాటి అనుబంధ కార్మిక సంఘాలైన ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, హెచ్ఎంఎస్, సీఐటీయూ, టీబీజీకేఎస్ తదితర సంఘాలు దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టాయి. ముఖ్యంగా సింగరేణి బొగ్గు గనుల్లో ఒక రోజు సమ్మె నిర్వహిస్తూ కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకించాయి. కార్మిక హక్కులు బలహీనపడతాయని, యాజమాన్యాలకు అధిక అధికారాలు కల్పించే ప్రమాదం ఉందని అప్పట్లో కార్మిక సంఘాలు ఆరోపించాయి. ఇప్పుడిక కేంద్ర ప్రభుత్వం అధికారిక గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో ప్రతిపక్ష రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాల నుంచి ఇప్పటివరకు పెద్దగా వ్యతిరేక స్పందన వెలువడకపోవడం గమనార్హంగా మారింది. కార్మిక వర్గాల్లో కూడా దీనిపై చర్చ కొనసాగుతోంది.

– బొగ్గు పరిశ్రమలో ఈ లేబర్ కోడ్స్ అమలు ఎలా ...?

ముఖ్యంగా బొగ్గు గనుల్లో, అందులోనూ అండర్ గ్రౌండ్ గనుల్లో పని పరిస్థితులు ఇతర పరిశ్రమలతో పోలిస్తే పూర్తిగా భిన్నంగా ఉంటాయని కార్మిక నాయకులు చెబుతు న్నారు. అధిక ఉష్ణోగ్రతలు, ప్రమాదకర పరిస్థితులు, నిరంతర శారీరక శ్రమ మధ్య పనిచేసే గనికార్మికులకు సాధారణ పరిశ్రమల మాదిరిగా ఒకే విధమైన పని గంటలు, షిఫ్ట్ విధానాలు అమలు చేయడం కష్టసాధ్యమవుతుందని అభిప్రాయపడుతున్నారు. అండర్ గ్రౌండ్ కార్మికులకు ఇప్పటికే అమలులో ఉన్న భద్రతా నిబంధనలు, షిఫ్ట్ పరిమితులు, విశ్రాంతి సమయాలు, ప్రమాద భత్యాలు వంటి అంశాలపై కొత్త లేబర్ కోడ్స్ ప్రభావం ఎలా ఉండబోతుందన్న దానిపై స్పష్టత అవసరమని కార్మిక సంఘాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా ఓవర్ టైమ్, షిఫ్ట్ వ్యవస్థ, కాంట్రాక్ట్ కార్మికుల నియామకం, భద్రతా ప్రమాణాల అమలులో మార్పులు వచ్చే అవకాశం ఉందని కార్మిక వర్గాల్లో చర్చ సాగుతోంది. కార్మిక శాఖ ఉమ్మడి జాబితాలో ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తమ పరిధిలో రూల్స్ ఖరారు చేసి నోటిఫై చేసిన తర్వాతే పూర్తి స్థాయిలో అమల్లోకి రానున్నాయి. దీంతో పరిశ్రమల వారీగా ప్రత్యేక మార్గదర్శకాలు వెలువడే అవకాశముందని అధికారులు చెబుతున్నారు.

## వెల్మల్లో శ్రీ గోదా సమేత లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు






ఖానాపూర్ మే 10 (ప్రజా జ్యోతి) : కలియుగ ఆరాధ్య దైవం శ్రీ గోదా సమేత లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నిర్మల్ జిల్లా వెల్మల్ గ్రామంలో నేటి నుండి సోమవారం ఉదయం ప్రారంభం కాన్నాయని ఆలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది సోమ మంగళ బుధవారాల్లో బ్రహ్మోత్సవం కార్యక్రమాలు జరుగుతాయని ఈ కార్యక్రమాలు వేద పండితులు యజ్ఞచార్యులు చక్రపాణి నరసింహామూర్తి అర్చకులు మంత్రరాజ్యం వెంకట రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తూన్నారు 11వ తేదీ సోమవారం వైశాఖ బహుళ నవమి అభిషేకం స్వస్తి పుణ్యా వచనం రక్షాబంధన అగ్ని ప్రతిష్టాపన బలిహరణం గరుడ ముద్ర బహూకరణ తీర్థప్రసా దా వితరణతోపాటు సాయంత్రం స్వామివారి పల్లకి సేవ ఊరేగింపు మంగళవారం రోజున వైశాఖ బహుళ దశమి బలిహారణము సామూహిక కుంకుమార్చన బుధవారం 13 బహుళ శ్రీ గోదా సమేత లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ప్రత్యేక అలంకరణ నిత్యార్చన శేష హోమం తో పాటు పూర్ణాహుతి మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రకటనలు పేర్కొంది ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గోదా సమేత లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలకు పాత్రులు కావాలని గ్రామ అభివృద్ధి కమిటీ, సర్పంచ్ పాలకవర్గం ప్రకటనలో కోరింది.

## పకడ్బందీగా బాసర మాస్టర్ ప్లాన్ అమలు

– దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు



నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 10, (ప్రజాజ్యోతి) : బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయ మాస్టర్ ప్లాన్ అమలుపై అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఆదివారం రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా లు బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ మాస్టర్ ప్లాన్ అమలు గురించి పర్యటించారు. ముందుగా అధికారులు సరస్వతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆ తర్వాత ఆలయ ప్రాంగణం, మహాలక్ష్మి అమ్మవారి ఆలయం, వ్యాస గుహ తదితర ప్రాంతాలు తిరిగి చూశారు. మాస్టర్ ప్లాన్ అమలు గురించి కీలక అంశాలు చర్చించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ, బాసర మాస్టర్ ప్లాన్ అమలుతో ఆలయ రూపురేఖలు మారనున్నాయని చెప్పారు. బాసర క్షేత్రం ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. 225 కోట్ల రూపాయల వ్యయంతో బాసర ఆలయాన్ని ప్రఖ్యాత ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. ఆగమ శాస్త్రల నియమాల ప్రకారం, భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా, అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. అమ్మవారి దర్శనం కోసం దేశ నలుమూలల నుంచి వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, బాసర ఆలయ అభివృద్ధి కొరకు ఇటీవలి రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారని చెప్పారు. మాస్టర్ ప్లాన్ అమలు ద్వారా ఆలయం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. భక్తులకు సకల సౌకర్యాలతో ఆలయ నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఆలయ అభివృద్ధి పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని చెప్పారు. రానున్న గోదావరి పుష్కరాలకు తగిన ఏర్పాట్లు చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఎఎస్పీ సాయికిరణ్, ఆలయ ఈవో అంజనా దేవి తహసిల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను మూడు నెలల్లో అర్హులకు కేటాయిస్తాం

◆ లక్కీ డ్రా విధానంలో పారదర్శకంగా ఎంపిక
◆ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు




మంచిర్యాల, 10, మే (ప్రజా జ్యోతి) : మంచిర్యాల నియోజకవర్గం లోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 1వడివిజన్ రాజీవ్‌నగర్ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా హౌసింగ్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి కాలనీలోని పరిస్థితులను పరిశీలించి అవసరమైన మౌలిక వసతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు మాట్లాడుతూ, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల హైదరాబాద్‌లో హౌసింగ్ ఎండీ అధికారులతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లపై సమీక్ష సమావేశంను నిర్వహించారని తెలిపారు. అప్పటి ప్రభుత్వం మంచిర్యాల నియోజకవర్గం లో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించినప్పటికీ తాగునీరు, రహదారులు తదితర మౌలిక సదు పాయాలు కల్పించలేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. మంత్రి సానుకూలం గా స్పందించి అన్ని వసతులు కల్పించేందుకు హామీ ఇచ్చారని తెలిపారు. అందులో భాగంగానే అధికారులతో కలిసి ప్రస్తుత పరిస్థితులను పరిశీలించినట్లు పేర్కొన్నారు. మరో మూడు నెలల్లో లక్కీ డ్రా విధానంలో అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కేటాయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కేటాయింపు లో ఎవరైనా అర్హులైన లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించా రు. పారదర్శకంగా ఇండ్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్నీ మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య–మహేష్, కార్పొరేటర్లు, సంబంధిత శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనగణనలో ఓబీసీ కుల గణన చేపట్టాలంటూ నల్ల బ్యాడ్జీలతో బీసీ సంఘాల నిరసన



మంచిర్యాల, 10 మే (ప్రజాజ్యోతి) : దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న జనగణనలో ఓబీసీల సమగ్ర కుల గణన కూడా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ మంచిర్యాల జిల్లా కేంద్రంలో బీసీ సంఘాల నాయకులు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆదివారం ఐబీ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలు బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. హైదరాబాద్‌లో మాజీ ఎంపీ, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ బీసీ సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జనగణనలో ఓబీసీ కులాల వారీగా ప్రత్యేక గణన చేపట్టకపోవడం అన్యాయమని వారు విమర్శించారు. బీసీల లెక్కలు లేకుండా జరిగే జనగణన నిరర్థకమని, దేశ సంపద సృష్టిలో కీలక పాత్ర పోషిస్తున్న వెనుకబడిన తరగతులు ఇప్పటికీ ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో తగిన ప్రాధాన్యం పొందలేకపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది కేంద్ర కేబినెట్ సమావేశంలో సమగ్ర కుల గణన చేపడతామని ప్రకటించిన బీజేపీ ప్రభుత్వం, ప్రస్తుతం ఓబీసీ సమగ్ర కుల గణనను పక్కన పెట్టడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా చేపడుతున్న జనగణనలో ఓబీసీల కుల గణనను తప్పనిసరిగా చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో బీసీ సమాజం ఐక్యంగా ఉద్యమిస్తుందని, బీసీ వ్యతిరేక పార్టీలకు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

ఈ సందర్భంగా "బీసీల ఐక్యత వర్ధిల్లాలి", "బీసీలారా ఏకం కండి", "జనగణనలో ఓబీసీ కుల గణన చేపట్టాలి" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంఘాల నాయకుడు గజెల్లి వెంకటయ్య, జిల్లా నాయకులు జి. లక్ష్మణ్, గోడ శ్రీనివాస్, రాజేశం, నారాయణ, సమ్మయ్య, పర్వతాలు, గర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల మెయిన్ రోడ్‌లో అభివృద్ధి పనులు వేగవంతం

**13వ తేదీ వరకు ట్రాఫిక్ మళ్లింపు.. వాహనాల రాకపోకలకు ఆంక్షలు**




మంచిర్యాల, మే 10 (ప్రజా జ్యోతి) : మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గర్మిళ్ల రాంనగర్ ఓవర్ బ్రిడ్జి నుంచి బెల్లంపల్లి చౌరస్తా వరకు చేపట్టిన ఆరు లైన్ల సుందరీకరణ, రహదారి విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గత రెండు నెలలుగా ప్రారంభమైన ఈ పనులను మున్సిపల్ అధికారులు, కాంట్రాక్ట్ సంస్థలు చకచకా కొనసాగిస్తున్నప్పటికీ పూర్తి కావడానికి ఇంకా నాలుగు నెలల సమయం పట్టే అవకాశమున్నట్లు సమాచారం. ప్రస్తుతం మార్కెట్ ఏరియాలో డ్రైనేజీ నిర్మాణ పనుల కోసం షాపుల ముందుభాగంలో డీసీబీ యంత్రాలతో కాలువలు తవ్వి మట్టిని కుప్పలుగా పోశారు. దీంతో ప్రధాన రహదారిపై రాకపోకలు పూర్తిగా అంతరాయం కలిగాయి. సాధారణంగా ఈ ప్రాంతం మంచిర్యాల పట్టణంలో అత్యంత రద్దీగా ఉండే వ్యాపార కేంద్రం కాగా, రైల్వే స్టేషన్‌కు వెళ్లే ప్రధాన మార్గం కూడా ఇదే కావడంతో రోజంతా వాహనాలు, ప్రజల రద్దీ కొనసాగుతూ ఉంటుంది. అయితే ప్రస్తుతం రహదారి మొత్తం మట్టి కుప్పలు, నిర్మాణ సామగ్రి, పనులు నిర్వహిస్తున్న కార్మికులు, భారీ యంత్రాలు మాత్రమే కనిపిస్తున్నాయి. వ్యాపార కార్యకలాపాలపై కూడా ప్రభావం పడుతుండగా, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదిలా ఉండగా అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు మున్సిపల్ కార్పొరేషన్, ట్రాఫిక్ పోలీసులు ఈ నెల 13వ తేదీ వరకు ప్రధాన రహదారిపై ట్రాఫిక్ మళ్లింపు అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఫ్లైఓవర్ మెయిన్ రోడ్ నుంచి శ్రీనివాస థియేటర్ రోడ్, గజానానంద్ స్వీట్ హౌస్ రోడ్, మహేశ్వరి మెడికల్ చౌరస్తా వరకు ఉన్న మార్గంలో అన్ని రకాల వాహనాల రాకపోకలను నిలిపివేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని అధికారులు సూచించారు. అభివృద్ధి పనులకు ప్రజలు, వ్యాపారులు సహకరించాలని మున్సిపల్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

## సామరస్యంగా బక్రీద్ పండగ నిర్వహించుకోవాలి

సిఐ సిహెచ్ అజయ్ కుమార్



ఖానాపూర్ మే 10 (ప్రజా జ్యోతి) : మైనార్టీ ముస్లింల ముఖ్యమైన పండుగలో బక్రీద్ పండగ ఒకటి కాగా ఈ పండగను సామరస్యంగా శాంతియుతంగా నిర్వహించు కోవాలని ఖానాపూర్ సిఐ సిహెచ్ అజయ్ కుమార్ అన్నారు ఈ మేరకు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో మైనార్టీ, హిందూ వర్గాల పెద్దలతో వేరువేరుగా సమావేశం ఏర్పాటు చేశారు మత సామరస్యాన్ని కాపాడుతూ ఒకరి పండుగను ఒకరు గౌరవిస్తూ కలిమి మేలిమిగ మెలగాలని సిఐ కోరారు ముఖ్యంగా గోవధ చేయరాదని దీనిపై చట్టపరంగా చర్యలు తీసుకోక తప్పదని కాబట్టి మైనార్టీ సోదరులు గోవధను చేపట్టరాదని అన్నారు అనవసర విషయాలను రాద్ధాంతం చేసి శాంతి భద్రతలకు భంగం కలగకుండా హిందూ వర్గాలు కూడా మెలగాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై రాహుల్ గైక్వాడ్ తో పాటు బిజెపి అసెంబ్లీ ఇన్చార్జి అంకం మహేందర్,రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ ఆకుల శ్రీనివాస్, బజరంగ్ దళ్ నాయకులు ప్రణయ్ కుమార్, హిందూ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు అల్లాడి వెంకటేశ్వర్లు, మాజీ అధ్యక్షులు రాచమల్ల రాజశేఖర్, ఉత్సవ సమితి సభ్యులు తుమ్మనపల్లి లక్ష్మణ్' తోట హనుమంతు, కమ్మరి భీమన్న, తదితరులు పాల్గొన్నారు.

## అవ్వ జ్ఞాపకాల్లో మాతృ దినోత్సవ వేళ



నేరడిగొండ మే 10 (ప్రజా జ్యోతి) : నా ఆరేళ్ల వయసులో? అయ్య కాలం చేస్తే,? అవ్వ మమ్ముల కోడి పిల్లల జీవిత రెక్కల మాటున తల్లి కోడై ? మమ్ముల కష్టనష్టాలకోర్చి సాధింది.? మా అవ్వే నాకు అన్నీ తానై నన్ను మనిషిగా నిలిపింది.? పేదరికం ఆనవాళ్లను చూపింది,? పెద్దరికం పోకడలను విడమర్చి చెప్పింది.? సమాజంలో నన్ను ఒక మనిషిగా నిలిపేం దుకు.? చదివే ఒక ఆయుధమని చదువు నేరవకుంటే బడికి నేను పోకుంటే చదువు నేరవాలని, చదువు రాని మా అవ్వ నా వీపుకు బెత్తం దెబ్బల రుచి చూపింది..

చదువు కొమ్మని నన్ను ఎప్పుడు పురమాయించింది,..
చదువు విలువ ఎరు గు బిడ్డ అని సంగతులు చెప్పింది...
నాకేం తెల్వనప్పుడు,..
మనుషుల మర్మాల మంచి చెడుల మూటనొప్పి నా ముందు పెట్టేది..
అందుకే మనుషుల చదవడం నాకెప్పుడో అబ్బింది...
నీళ్లకు దగ్గర ఉండాలా...
చుట్టాలకు దూరంగా ఉండాలా...
అనే సత్య పాఠాన్ని బోధించింది...
బెల్లం చుట్టూ ఈగల్లా,? పైసలుంటేనే చుట్టాలని..
లేకుంటే అంత దెప్పిపొడుపుల దోమలవుతారని తన కథ నిప్పి చెప్పింది..
నీ వయసు చిన్నది ఏ మెరుగక
ఏం ఉరుకుతున్నావు బిడ్డ..
ఊరుకు చేసిన ఉపకారం లేదు పినుగుకు చేసిన సింగారం లేదని,? పెడితే పెండ్లి కోరుతారు లేకుంటే చావు కోరుతారు రా తెలుసుకో బిడ్డ అని మనసు విప్పి మాటలు చెప్పేది అవ్వ.? అవ్వ మాటలు నిజమేనని అనుభవ పూర్వకంగా తెలుస్తుంది ఇప్పుడు..
నా ఆశయానికి ఆకాంక్షకు అడ్డుపడకుండా నర్మ గర్భంగా నాకు భవిష్యవాణి బోధించేది..
బట్టే వై మాటలు చెప్పకు,..
బదనామయ్యే పనులు చేయకు..
చేతనైతే సాయం చెయ్..
లేకుంటే ఊరికే ఉండు..
మా అవ్వ నాతో ఇంటికాడ ఎప్పుడు ఇవే మాటలు చెప్పేది..
అవ్వ మాటలే నాకు ప్రేరణయ్యాయి..
నేను రాజకీయ పదవులు ఎన్ని ఎక్కిన..
అవనీతి ముట్టు తగలకుండా నీ కచ్చిగా నిర్భయంగా నన్ను నడిపాయి..
కష్టం నా ముందు కనిపించినప్పుడల్లా మా అవ్వే నాకు ఐకాన్ అయి నా ముందు నిలుస్తుంది.? నా మంచితనానికైనా నా తప్పు అడుగుల తడబాటుకైన నా అవ్వ ఆలోచనలే ఆదర్శం.? కని పెంచిన అవ్వ దూరమై పదేళ్లైన,.
కనిపించని లోటు ఏదో నన్ను వెంటాడుతూనే ఉంది..
మా అవ్వ లేని లోటు తీరనిది..
మా అవ్వ నన్ను నడిపిన తీరు మరువనిది..
మా అవ్వ ప్రతిరూపం నా మది నుండి ఎప్పుడు తొలగనిది...
మాతృ దినోత్సవ సందర్భంగా అవ్వ యాదిలో ఈ కవిత
**గడ్డం భీమ్ రెడ్డి మాజీ జెడ్పిటిసి తెలుగు కవి (కుమారి):**

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



నేరడిగొండ, మే 10 (ప్రజాజ్యోతి) : నేరడిగొండ మండలంలోని పెద్ద బుగ్గారం గ్రామంలో ఆదివారం జరిగిన వివాహ వేడుకలకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు రాథోడ్ సురేందర్ సోదరి వివాహంతో పాటు, జాదవ్ గంగాధర్ కుమార్తె వివాహం వారి స్వగ్రామంలో వైభవంగా జరిగాయి.

ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్, నూతన వధూవరులను పుష్పగుచ్ఛాలతో అభినందించి, అక్షింతలు వేసి నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, వాడూర్ సర్పంచ్ ఆడెపు శ్రీకాంత్, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం

- నాణ్యమైన వడ్లు తీసుకురావాలి – మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టొద్దు
- కొనుగోలు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, మే 10 (ప్రజాజ్యోతి):
రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. ఆదివారం



అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్‌తో కలిసి సివిల్ సప్లై, వ్యవసాయ, కోఆపరేటివ్ శాఖ అధికారులు, తహసీల్దార్లు, మిల్లర్లు, ఐకేపీ, సహకార సంఘాల కొనుగోలు కేంద్రాల సభ్యులతో వెబ్ కాన్ఫరెన్స్ నిర్వహించి రబీ వరి కొనుగోలు ప్రక్రియను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు తాలు, చెత్త లేకుండా నాణ్యమైన వడ్లను కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. నాణ్యమైన వడ్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెంటనే కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని తెలిపారు. రైస్ మిల్లుల్లో ధాన్యం లారీలు రోజుల తరబడి నిలిపివేయడం, కొనుగోలు కేంద్రాల్లో తూకాల్లో జాప్యం జరుగుతున్న విషయాలపై కలెక్టర్ ఆరా తీశారు. దీనిపై మిల్లర్లు స్పందిస్తూ వడ్లలో తాలు, చెత్త అధికంగా ఉండటంతో ఎఫ్‌సీఐకి నాణ్యమైన బియ్యం ఇవ్వడం కష్టమవుతోందని వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ రైతులు తూర్పారబట్టిన వడ్లను తీసుకురావాలని, మిల్లర్లు వచ్చిన లారీలను వెంటనే ఖాళీ చేసి పంపించాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన ట్యాబ్ ఎంట్రీల్లో జాప్యం లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. అకాల వర్షాల ప్రమాదం ఉన్నందున కొనుగోలు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రబీ ధాన్యం కొనుగోళ్లను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, సివిల్ సప్లై అధికారి కాశి విశ్వనాథ్, డీసీఓ రాణి, తహసీల్దార్లు, మిల్లర్లు, ఐకేపీ, సహకార సంఘాల కొనుగోలు కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామదేవతల పండుగలు ఐక్యతకు ప్రతీక

- పూజల్లో పాల్గొన్న మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, మే 10 (ప్రజాజ్యోతి):
గ్రామదేవతల పండుగలు గ్రామస్తుల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





పేర్కొన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా గ్రంథాలయాల సంస్థ అధ్యక్షుడు గోవర్ధన్ సాగర్ ఆహ్వానం మేరకు పాన్ గల్ మండలం మందాపురం గ్రామంలో నిర్వహించిన నాభి శిల పునఃప్రతిష్ఠ కార్యక్రమానికి వారు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండలాగుడు పోటీలకు ప్రత్యేక గుర్తింపు ఉందని, పోటీల్లో పాల్గొనే వృషభరాజాలను రైతులు ఎంతో శ్రద్ధగా పెంచుతారని తెలిపారు. వృషభరాజాలపై మక్కువ ఉన్న రైతులే ఇలాంటి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గద్వాల స్టేషన్ లో రైల్వే ట్రాక్‌పై గుర్తుతెలియని వ్యక్తి మృతి

గద్వాల (ప్రజా జ్యోతి) మే 10:
గద్వాల రైల్వే స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం



ఆదివారం ఉదయం 8 గంటల సమయంలో గుర్తుతెలియని మగ మనిషి శవం రైల్వే ట్రాక్ పై పడడంతో గుర్తించినట్లు తెలిపారు.చనిపోయిన వ్యక్తి వయస్సు అందాజ 75–80 సంవత్సరాలు గల వ్యక్తి గుర్తు తెలియని రైలులో ప్రయాణం చేస్తూ ప్రమాదవశాతు గద్వాల రైల్వే స్టేషన్లో రైలు నుండి జారి పడడంతో చనిపోయాడు నడుము వరకు తెగిపోయి రెండు భాగాలుగా అయింది. ఇతని వద్ద షాద్ నగర్ నుండి తిరుపతి వరకు 08.05.2026 తేది1936 గంటలకు ఒక ట్రైన్ టికెట్ మరియు తేది 09.05.2026 రోజున 1130 గంటలకు గద్వాల నుండి కర్నూలుకు తీసుకున్న ట్రైన్ టికెట్ కలవు సంఘటన స్థలంలో అతని చేతి కర్ర మరియు చెప్పులు కలవు ఇంటిపైన ముదురు గ్రే కలర్ కోటు లేత నీలి రంగులో పైజమా,వైట్ కాలర్ లుంగి మరియు లేత నీలి రంగు మరియు నలుపు రంగుల షార్ట్ ధరించి ఉన్నాడు మృతదేహం గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరచడం జరిగింది.గుర్తుపట్టినవారు సమాచారం ఇవ్వాలని హెడ్ కానిస్టేబుల్ అశోక్ తెలిపారు.ఈ నెంబర్ కి ఫోను చేయగలరు 8341252529.

# జనగణనలో బీసీలకు ప్రత్యేక కాలమ్ కల్పించాలి

## పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలి : మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్, మే 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : దేశవ్యాప్తంగా చేపట్టబోయే జనగణనలో బీసీ కులగణనను మొదటి విడతలోనే చేపట్టాలని మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రానున్న నేపథ్యంలో





హైదరాబాద్ గన్‌పార్క్ వద్ద శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదన చారి, బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం, కోదండరాం, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, గుజ్జ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో విద్య, ఉద్యోగాలు, రాజకీయాలు, ఆర్థిక రంగాలలో జనాభా ప్రాతిపదికన అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలంటే బీసీల ఖచ్చితమైన జనాభా లెక్కలు అవసరమని అన్నారు. ప్రస్తుతం జనగణనలో ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక కాలమ్‌లు ఉన్నట్లే, 34వ కాలమ్‌ను ఏర్పాటు చేసి బీసీ కుటుంబాలను కూడా లెక్కించాలని డిమాండ్ చేశారు. దేశంలో 80 కోట్లకు పైగా ఉన్న బీసీ జనాభా వల్లే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడు సార్లు అధికారంలోకి వచ్చారని, ఇప్పుడు మరోసారి బీసీలకు హామీలు ఇస్తూ మభ్యపెడుతున్నారని విమర్శించారు. బీసీల ఖచ్చితమైన లెక్కలు లేకపోవడంతో అనేక రాష్ట్రాల్లో రిజర్వేషన్లు కోర్టుల్లో నిలబడలేదని గుర్తు చేశారు. బీసీలు దేశంలోనే అత్యధికంగా నష్టపోతున్న వర్గమని, వారి సంఖ్య, ఆర్థిక స్థితి, జీవన ప్రమాణాలు తెలుసుకుంటేనే సమస్యల పరిష్కారానికి సరైన విధానాలు అమలు చేయగలమన్నారు. ప్రధానమంత్రి సభా వేదికపై నుంచే బీసీలకు ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేస్తామని ప్రకటించాలని డిమాండ్ చేశారు.
అదేవిధంగా గతంలో మహబూబ్‌నగర్ సభలో ఇచ్చిన హామీ ప్రకారం పాలమూరు–రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కు జాతీయ హోదా కల్పించాలని కోరారు. జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు విషయంలో వివక్ష చూపకుండా, స్థల సమస్యలను పరిష్కరించి మహబూబ్‌నగర్ జిల్లాలోనే ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అంశంపై ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆరోపిస్తూ, తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని వి. శ్రీనివాస్ గౌడ్ కోరారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ఇండియా–పాకిస్తాన్ విభజనతో పోల్చిన తేజస్వి సూర్య వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు కుల్కచర్ల శ్రీనివాస్, విక్రమ్ గౌడ్, మణిమంజరి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి

మహమ్మదాబాద్, మే 10 ( ప్రజా జ్యోతి ) : మహమ్మదాబాద్ మండలం నంచర్ల గేట్‌లోని పల్లవి ఆడిటోరియంలో మహమ్మదాబాద్, గండీడ్ మండలాల అంగన్వాడీ టీచర్లకు పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ ఫోన్ల ద్వారా అంగన్వాడీ సిబ్బంది ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించవచ్చని తెలిపారు. చిన్నారుల సంక్షేమం, గర్భిణీ స్త్రీల ఆరోగ్య సేవలు, పోషకాహార సమాచారాన్ని సమర్థవంతంగా అందించడంలో ఇవి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అంగన్వాడీ టీచర్లు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే వారధిలా పనిచేస్తున్నారని ఆయన ప్రశంసించారు. ప్రభుత్వం అందించిన ఈ స్మార్ట్ ఫోన్లతో సేవలు మరింత సులభతరం అవుతాయని అంగన్వాడీ టీచర్లు తెలిపారు. స్మార్ట్ ఫోన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మదాబాద్ మండల



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే.ఎం. నారాయణ, మాజీ ఎంపీపీ శాంతి రంగ్య, గండీడ్ మండల అధ్యక్షుడు ఏ. జితేందర్ రెడ్డి, పీసీసీ సభ్యుడు పి. నరసింహారావు, సీడీపీఓ రాధిక, మహమ్మదాబాద్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు జే. రాంలాల్, గండీడ్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు భగవంత్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జి. లక్ష్మి నారాయణ, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# టిడబ్ల్యూ జేఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం. గోపాల్ మహారాజ్ జన్మదిన వేడుకలు

మహబూబ్‌నగర్, మే 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : ఎం. గోపాల్ మహారాజ్ జన్మదిన సందర్భంగా ఆదివారం సాయంత్రం ఆర్ & బి గెస్ట్ హౌస్‌లో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై గోపాల్ మహారాజ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ స్టేట్ కో–కన్వీనర్ డాక్టర్ బండి విజయ్ కుమార్ పాల్గొని అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాల ఐక్యత, పాత్రికేయుల సంక్షేమం కోసం అందరూ కలిసి పనిచేయాలని నాయకులు పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో రఫీ, ఏముల నర్సిములు, మొయిజ్, పసుపుల శ్రీను, శ్యామ్యూల్ సుందర్ చారి, లింగగాళ్ల నర్సిములు, రవీంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

# 40 ఏళ్లుగా నెరవేరని హామీ..శ్రీశైలం నిర్వాసితుల “ఆర్తనాదం–ఆత్మఘోష”

•దామోదర్ రెడ్డికి శాలువాతో ఘన సన్మానం
•చావు అంచుల నుంచి కోలుకొని నిర్వాసితుల మధ్యకు వచ్చిన దామోదర్ రెడ్డి

చిన్నంబావి, మే 10 (ప్రజాజ్యోతి)
“గ్రామాలు మునిగిపోయాయి... మా జీవితాలు కూడా మునిగిపోయాయి..!
ఉద్యోగం వస్తుందనే ఆశతో యవ్వనం గడిచిపోయింది... ఇప్పుడు వయస్సు కూడా దాటిపోతోంది..!”
శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితుల గుండెల్లో నాలుగు దశాబ్దాలుగా మగ్గుతున్న ఆవేదన ఆదివారం పెబ్బేరు వేదికగా ఆర్తనాదంగా మారింది. పెబ్బేరు పట్టణంలోని జాగృతి స్కూల్ ఆవరణలో జరిగిన అత్యవసర సమావేశంలో 67 ముంపు గ్రామాల నిర్వాసితులు ఒక్కటై తమ జీవిత గాధను “ఆర్తనాదం – ఆత్మఘోష”గా వినిపించారు. కొల్లాపూర్, అల్లంపూర్, వనపర్తి తాలూకాలకు చెందిన నిర్వాసితులు భారీ సంఖ్యలో తరలివచ్చి ప్రభుత్వాల నిర్లక్ష్యంపై మండిపడ్డారు. “ప్రాజెక్టు కోసం మా ఊర్లు నీటిలో కలిసిపోయాయి... కానీ మా బతుకులకు ఇప్పటికీ వెలుగు రాలేదు” అంటూ పలువురు భావోద్వేగానికి గురయ్యారు. ఉమ్మడి జిల్లాల మాజీ అధ్యక్షులు దామోదర్ రెడ్డికి ఘన సన్మానం సమావేశంలో పాల్గొన్న ఉమ్మడి జిల్లాల మాజీ అధ్యక్షులు కేసిరెడ్డి దామోదర్ రెడ్డిని నిర్వాసితులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఇటీవల తీవ్ర అనారోగ్యంతో చావు అంచుల దాకా వెళ్లి తిరిగి కోలుకొని మళ్లీ నిర్వాసితుల మధ్యకు రావడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని వారు భావోద్వేగంగా తెలిపారు.గత 21 సంవత్సరాలుగా నిర్వాసితుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ అండగా నిలుస్తున్న దామోదర్ రెడ్డికి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని నిర్వాసితులు ఆకాంక్షించారు.
“ప్రాజెక్టు వచ్చింది... కానీ మా జీవితాలు చీకటిలోనే” సమావేశంలో మాట్లాడిన కేసిరెడ్డి దామోదర్ రెడ్డి, డాగోజీ రావు, కమలాకర్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ... 1981లో శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంతో 67 గ్రామాలు పూర్తిగా ముంపునకు గురయ్యాయని గుర్తు చేశారు. ప్రభుత్వ హామీలను నమ్మి ఇళ్లను,భూములను వదిలేసిన కుటుంబాలు నేటికీ పునరావాసం లేక అల్లాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కూడవెల్లి, శాగటూరు,ఉప్పలపాడు వంటి గ్రామాల ప్రజలు నేటికీ చెట్టుకొకరు, గుట్టకొకరు



తలదాచుకుంటూ జీవనం సాగిస్తున్నారని చెప్పారు. “ప్రాజెక్టు కట్టారు... విద్యుత్ వచ్చింది... సాగునీరు వచ్చింది... కానీ త్యాగం చేసిన నిర్వాసితుల బతుకుల్లో మాత్రం వెలుగు రాలేదు” అని మండిపడ్డారు.
40 ఏళ్లుగా అమలు కాని జీవో 98–1986లో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ప్రభుత్వం విడుదల చేసిన జీవో 98 ప్రకారం భూములు కోల్పోయిన ప్రతి కుటుంబానికి ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చిందని, కానీ 40 ఏళ్లు గడిచినా ఆ హామీ అమలు కాలేదని విమర్శించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి నిర్వాసితులకు న్యాయం చేయాలని, మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, మేఘారెడ్డి కలిసి ముఖ్యమంత్రిని కలసి సమస్య తీవ్రతను వివరించాలని సమావేశం తీర్మానించింది. త్వరలోనే వారిని కలిసి నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని నాయకులు వెల్లడించారు.
“మా పిల్లల భవిష్యత్తు ఏమవుతుంది..?” ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న సుమారు రెండు వేల మంది నిరుద్యోగుల్లో కనీసం అర్హులైన వారికి అయినా వెంటనే ఉద్యోగాలు కల్పించాలని నిర్వాసితులు డిమాండ్ చేశారు. “మా జీవితాలే ప్రాజెక్టుకు బలయ్యాయి... ఇప్పుడు ఉద్యోగం కూడా దక్కకపోతే మా పిల్లల భవిష్యత్తు ఏమవుతుంది?” అంటూ పలువురు మహిళలు, వృద్ధులు సభలో కన్నీరు పెట్టుకున్నారు. ఉద్యోగాల కోసం ఎదురు చూస్తూనే చాలామంది నిర్వాసితులు ప్రాణాలు కోల్పోయారని, మరికొన్ని కుటుంబాలు ఆర్థికంగా రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తమైంది. జీవో 68ను సవరించి గ్రూప్–4 స్థాయి సూపర్ న్యూమరీ పోస్టుల ద్వారా ఉద్యోగాలు కల్పించే అవకాశం ప్రభుత్వానికి ఉందని, పాలకులు చిత్తశుద్ధితో ముందుకొస్తే వేలాది కుటుంబాల్లో ఆశ వెలుగులు నింపవచ్చని నాయకులు పేర్కొన్నారు.సభ చివర్లో నిర్వాసితుల నినాదాలతో జాగృతి స్కూల్ ప్రాంగణం మార్మోగింది.“ఇకనైనా ప్రభుత్వం స్పందించాలి... లేకపోతే నిర్వాసితుల ఆర్తనాదం ఉద్యమ జ్వాలగా మారుతుంది..!” అంటూ సభలో ఒక్కసారిగా గళాలు ఎగిసిపడ్డాయి.ఈ కార్యక్రమంలో మూడు జిల్లాలకు చెందిన నిర్వాసితులు, ప్రజా సంఘాల నాయకులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మోడీ సభకు బయల్దేరిన చిన్నంబావి మండల బీజేపీ నాయకులు

చిన్నంబావి, మే 10 (ప్రజాజ్యోతి)
ప్రధాని నరేంద్ర మోడీ సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించనున్న బహిరంగ సభకు చిన్నంబావి మండల కేంద్రం నుంచి బిజెపి కార్యకర్తలు నాయకులు భారీగా బయలుదేరారు. మూడు ప్రత్యేక బస్సులలో ఉత్సాహంగా తరలివెళ్లిన పార్టీ శ్రేణులు బీజేపీ జెండాలతో నినాదాలు చేస్తూ సభ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా బీజేపీ నాయకులు జగ్గారి శ్రీధర్ రెడ్డి, చిన్నంబావి మండల బీజేపీ అధ్యక్షులు బొగ్గు కురుమయ్య, మండల ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్‌తో పాటు గణేష్ రెడ్డి, వెంకటస్వామి, భాస్కర్ శెట్టి, భగవాన్, శేఖర్, శివుడు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి పార్టీ పట్ల తమ నిబద్ధతను చాటిచెప్పారు.ప్రధాన మంత్రి మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని నాయకులు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లేందుకు ఈ సభ దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వారం రోజుల విద్యా వారోత్సవాలు

మల్దకల్ మే 10(ప్రజా జ్యోతి):
ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్లులో రేపటి నుండి ఏడు రోజులపాటు విద్యా



వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీలత రెడ్డి తెలిపారు.ఇంటర్మీడియట్ విద్యా డైరెక్టర్,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వం అందించిన ఐ ఎఫ్ పి ఎస్,ఐడిపిఎస్ తదితర డిజిటల్ బోర్డులను జిల్లా అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధుల చేత ప్రారంభించనున్నట్లు తెలిపారు.అలాగే ఫెయిల్ అయిన,వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్లు చెప్పారు.అదేవిధంగా మెగా పేరెంట్స్–టీచర్స్ మీటింగ్,హెల్త్ అవేర్‌నెస్ కార్యక్రమాలు,ఇన్నోవేషన్ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు,చివరి రోజు “విద్య విజయోత్సవం”కార్యక్రమంలో ఇంటర్మీడియట్ విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించనున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమాలను విద్యార్థులు,అధ్యాపకులు,స్థానిక ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారుల సహకారంతో విజయవంతం చేయాలని ప్రిన్సిపల్ కోరారు.

# పి.యం.శ్రీ జెడ్పీహెచ్ఎస్ మల్దకల్‌లో 15 రోజుల ఉచిత వేసవి శిబిరం

మల్దకల్ మే 10 (ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల సందర్భంగా పి.యం.శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల–మల్దకల్‌లో తేది 11/05/2026 నుండి 25/05/2026 వరకు 15 రోజుల పాటు ఉచిత వేసవి శిబిరం నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయులు జి. సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి రోజు ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఈ శిబిరం నిర్వహించబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గణితం,ఆంగ్లం,క్రీడలు,యోగ తదితర అంశాలలో ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు.మల్దకల్ గ్రామానికి చెందిన 6వ,తరగతి నుండి 9వ,తరగతి వరకు విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని,వారి తల్లిదండ్రులు పిల్లలను నమోదు చేయించాలని కోరారు.రిజిస్ట్రేషన్ చేసుకున్న మొదటి 100 మంది విద్యార్థులకు మాత్రమే ప్రవేశం కల్పించబడుతుందని తెలిపారు.అదేవిధంగా శిబిరంలో పాల్గొనే విద్యార్థులకు 15 రోజులపాటు అల్పాహారం కూడా ఉచితంగా అందించబడుతుందని ప్రధానోపాధ్యాయులు వెల్లడించారు.

# పుడూర్ గ్రామంలో తొలి డాక్టర్‌గా నిలిచిన ప్రత్యూషకు ఘన సన్మానం

గద్వాల (ప్రజా జ్యోతి) మే 10:
జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం పూడూర్ గ్రామానికి చెందిన బి. అయ్యన అక్కమ ల కుమార్తె బి.ప్రత్యూష.ఈ నెల పాస్ట్ తేదీన ఎం.బీ.బీ.ఎస్.విద్యను విజయవంతంగా పూర్తి చేసి పట్టా అందుకోవడంతో గ్రామంలోఆనందోత్సాహాలు నెలకొన్నాయి.గ్రామ చరిత్రలోనే తొలి డాక్టర్‌గా నిలిచిన





ప్రత్యూషను గ్రామస్తులు ఆదివారం చర్చిలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు,యువత, ప్రజాప్రతినిధులు కలిసి ప్రత్యూషకు శాలువా కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.పూడూర్ గ్రామం నుంచి కష్టపడి చదివి వైద్యురాలిగా ఎదగడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు.ప్రత్యూష విజయంతో గ్రామ యువతలో విద్యాపట్ల మరింత ఆసక్తి పెరుగుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువులమార్గదర్శకత్వంతోనే ఈ విజయాన్ని సాధించానని ప్రత్యూష తెలిపారు.భవిష్యత్తులో ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని ఆమె తెలిపింది.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,కుటుంబ సభ్యులు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో మే 11 నుంచి విద్యా వారోత్సవాలు

మహబూబ్‌నగర్, మే 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :
స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ అటానమస్ కళాశాల లో మే 11 నుంచి 17 వరకు విద్యా వారోత్సవాలు నిర్వహించనున్నట్లు కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ అమీన ముంతాజ్ జహాన్ తెలిపారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా వారం రోజుల పాటు వివిధ విద్యా, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆమె



వెల్లడించారు. విద్యా వారోత్సవాల్లో భాగంగా మే 11న కళాశాల స్థాయి మౌలిక సదుపాయాల శంకుస్థాపన, మే 12న జిల్లా స్థాయి విద్యార్థుల విద్యా సహాయం, శ్రేయస్సు కార్యక్రమాలు, మే 13న నియోజకవర్గ స్థాయి విద్యా సహాయ సదస్సు నిర్వహించనున్నారు. అలాగే మే 14న కళాశాల స్థాయి మెగా పేరెంట్–టీచర్ మీటింగ్, మే 15న “మన గ్రంథాలయ జ్ఞానోత్సవం”, మే 16న జిల్లా స్థాయి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై అవగాహన, ఆవిష్కరణ కార్యక్రమాలు, మే 17న జిల్లా స్థాయి ఇన్‌స్టిట్యూషనల్ ఎక్సలెన్స్, రికగ్నిషన్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థినులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కార్యక్రమాల్లో పాల్గొనాలని కళాశాల యాజమాన్యం కోరింది.

# మోదీ సభకు భారీగా బీజేపీ శ్రేణులు

- జిల్లా నుండి పరేడ్ గ్రౌండ్‌కు వేలాదిగా తరలిన కార్యకర్తలు
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్



**వరంగల్ సిటీ, మే 10(ప్రజాజ్యోతి) :** “దేశం కోసం మోదీ.. మోదీ కోసం మనం” అనే నినాదంతో భారతీయ జనతా పార్టీ శ్రేణులు హైదరాబాద్‌లోని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న ప్రధాని నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభకు వరంగల్ జిల్లా నుంచి భారీ ఎత్తున తరలివెళ్లారు. మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తెలంగాణ రాష్ట్ర పర్యటనకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. వివిధ ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు పూర్తి చేసిన అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ శ్రేణులు సభను విజయవంతం చేసేందుకు విస్తృత ఏర్పాట్లు చేపట్టాయి. ఈ క్రమంలో వరంగల్ జిల్లా వర్ధన్నపేట, నర్సంపేట నియోజకవర్గాల నుంచి సుమారు 30 బస్సుల్లో 1,500 మంది కార్యకర్తలు బయలుదేరగా, వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి వరంగల్ రైల్వే స్టేషన్ ద్వారా ప్రత్యేకంగా ట్రైన్‌లో సుమారు 600 మంది కార్యకర్తలు హైదరాబాద్‌కు పయనమయ్యారు. బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆధ్వర్యంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున హైదరాబాద్‌కు తరలివెళ్లారు. పార్టీ జెండాలు, నినాదాలతో కార్యకర్తలు ఉత్సాహంగా బయలుదేరడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, తెలంగాణలో కూడా బీజేపీ బలోపేతానికి ఈ సభ దోహదపడుతుందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. సభకు వెళ్తున్న కార్యకర్తలకు మార్గమధ్యంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పార్టీ నాయకులు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# వృద్ధురాలికి అండగా సనాతన హిందూ సేవా సమితి

- 185వ సేవా కార్యక్రమంలో నిత్యావసరాల పంపిణీ



**వరంగల్ సిటీ, మే 10(ప్రజాజ్యోతి) :** సమాజ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సనాతన హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో 185వ సేవా కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. వరంగల్ నగరంలోని కరీమాబాద్‌కు చెందిన వృద్ధురాలు దామరకొండ రమాదేవి ఆరోగ్య సమస్యలతో పాటు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సమితి సభ్యులు ఆమెకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా రెండు నెలలకు సరిపడా బియ్యం, నిత్యావసర సరుకులను సమితి సభ్యులు అందజేశారు. ఎలాంటి ఆధారం లేక ఇబ్బందులు పడుతున్న వృద్ధురాలికి సహాయం చేయడం తమ బాధ్యతగా భావించామని నిర్వాహకులు తెలిపారు. అవసరంలో ఉన్న వారికి చేయూత అందించడం ద్వారా మానవత్వాన్ని చాటాలని సమితి సభ్యులు పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమంలో గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, సలహాదారు అంచూరి వేణు గోపాల్‌తో పాటు సభ్యులు గంగిడి ధర్మారెడ్డి, మేరుగు కరుణాకర్, పేర్ల భరత్, బండారి సంపత్, బైరిశెట్టి కార్తీక్, దమరకొండ పూర్ణ, ఓదెల తిరుపతి పాల్గొన్నారు.

# దేదావత్‌ని పరామర్శించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి



**రాయపర్తి మే 10 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం దుబ్బా తండ గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేదావత్ అనిల్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటూడగా వారిని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ దేదావత్ వెంకన్న,పార్టీ ముఖ్య నాయకులు జగన్, అనిల్, హారి, మేగ్య, విజయ్, సాయిరాం, సుమన్, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధువరులను ఆశీర్వదించి కానుకలను అందించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మే 10 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం దుబ్బాతండ గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వార్డ్ నెంబర్ దేదావత్ రాములు కుమారుడు అయిన దేదావత్ జీవన్ కుమార్ - శ్రీ విశాల మరియు చేరిపల్లి నరేష్ - సంధ్యల వివాహ వేడుకలలో ఆదివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన వస్త్రాలను అందించి, ఇటీవల దేదావత్ సిద్దు నాయక్ కుమారుడు పుట్టినరోజు జరుపుకున్న రిషికనందన్ ను శుభాకాంక్షలు తెలిపి గిఫ్ట్ ప్యాక్ ను అందించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ దేదావత్ వెంకన్న, పార్టీ ముఖ్య నాయకులు జగన్, అనిల్, హరి, మేగ్య, విజయ్, సాయిరాం, సుమన్, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలి

- విద్యార్థుల నమోదు పెరగాలి
- జిల్లా కలెక్టర్, విద్యా శాఖాధికారి సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, మే 10 (ప్రజాజ్యోతి) :** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేడు 11వ తేది సోమవారం నుండి 17 వ తేది వరకు జరగబోయే విద్యా వారోత్సవాల సన్నాహక ఏర్పాట్ల పైన ఆదివారం కలెక్టరెట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్, విద్యా శాఖధికారి సందీప్ కుమార్ ఝా రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, విద్యా శాఖధికారి సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో విద్యా శాఖ భాగస్వామ్యం కీలకమని, ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలకి అనుగుణంగా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ వారోత్సవాలలో భాగంగా 31 స్కూల్‌లో చేపట్టిన కొత్త టాయిలెట్ నిర్మాణాలకు లకు శంకుస్థాపన చేయాలన్నారు. 13 పిఎం శ్రీ పాఠశాలలలో 15 రోజుల పాటు ఆర్ట్స్, కల్చరల్, డాన్స్ మ్యూజిక్ తదితర రంగాలలో పిల్లలకు సమ్మర్ కోచింగ్ ఇవ్వాలన్నారు. ఈ నెల 13 వ తేదీన ప్రతీ నియోజకవర్గ స్థాయిలో సర్పంచ్ లకు వర్క్ షాప్ నిర్వహించి ప్రభుత్వ విద్యా శాఖ ద్వారా నిర్వహిస్తూన్న కార్యక్రమాలను తెలియపరిచి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెరిగేల వారి సహకారాన్ని తీసుకోవాలన్నారు. 16 వ తేదీన జిల్లా స్థాయిలో జరిగే ఆర్ట్, కల్చరల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. ఎస్ఎస్సి ఫలితాల్లో ఫెయిల్ అయిన ప్రభుత్వ, ప్రయివేట్ విద్యార్థులకు కోసం జడ్పిహెచ్ఎస్ ధర్మకంచ, కామారెడ్డి గూడెం, దేవరుప్పులలో ఏర్పాటు చేసిన ప్రత్యేక తరగతుల శిబిరంలో ప్రతీ రోజూ అన్నీ సబ్జెక్ట్ ల పైన అడ్వాన్స్ డ్ సప్లమెంటరీ పరీక్షలు అయ్యేంత వరకు పిల్లలకు సులభమైన పద్ధతుల ద్వారా భోధన జరగాలన్నారు. జున్ 2 వ తేదీన జరిగే బడిబాట కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలో సర్పంచ్ ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసి ఆ గ్రామాలలో విద్యార్థుల నమోదు గణనీయంగా పెంచే విధంగా చర్యలు తీసుకో వాలన్నారు. జిల్లాలోని ఏదైనా పాఠశాలలో కావలిసిన మౌలిక వసతులు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలన్నారు. ఈ నెల 17వ తేదీన జరిగే విద్యా వారోత్సవాల ముగింపు సమావేశంలో ఎస్ఎస్సి ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన టాప్ 3 అలాగే ఇంటర్మిడియట్ లో టాప్ 3 మార్క్స్ సాధించిన విద్యార్థులకు, జిల్లా స్థాయిలో క్రీడల్లో ప్రతిభ చూపిన ముగ్గురు విద్యార్థులకు 10 వేల రూపాయల నగదు పురస్కారంతో పాటు సన్మానం కూడా చేయాలనీ కలెక్టర్ తెలిపారు. వారం రోజుల కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించేం దుకు ఇప్పటికే విధి విధానాలు వచ్చినందున దాని ప్రకారం ముందుకెళ్లాల న్నారు. జిల్లా కేంద్రం నుంచి కావలిసిన సంపూర్ణ సహకారం అన్నీ కార్యక్రమాలకి ఉంటుందని, క్షేత్ర స్థాయిలో ఏ అవసరం ఉన్న, ఏ సమస్య ఉన్న తమ దృష్టికి సరియైన శాఖ ద్వారా తెలియపరిస్తే 100 శాతం వెంటనే పరిష్కరిస్తామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ బెన్ శాలోమ్, ఏసిపి ఘనపూర్ భీమా శర్మ , ఏబివి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ శ్రీనివాస్, డిఐఈఓ జితేంద్ర కుమార్, విద్యాశాఖ కార్యాలయ ఇంచార్జి ఏడీ శ్రీనివాస్, జిసిడిఓ గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం అన్‌లోడింగ్‌లో జాప్యం, అదనపు బరువు డిమాండ్లు, రైతులకు ఇబ్బందులపై కలెక్టర్ సుమోటో చర్యలు



**జనగామ జిల్లా ప్రతినిధి మే 10 (ప్రజాజ్యోతి) :** జనగామ జిల్లాలో యాసంగి మార్కెటింగ్ సీజన్ 2025-26లో వరి కొనుగోలు ప్రక్రియ సందర్భంగా రైతులు, రవాణాదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ సందీప్ కుమార్ ఝా సుమోటోగా స్పందించి జిల్లాలోని సిఎంఆర్ కేటాయింపు పొందిన రైస్ మిల్లర్లకు ప్రాథమిక, షరతులతో కూడిన ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీ మిత్ర ఆగ్రో ఇండస్ట్రీస్, చిన్నరాంచర్ల, బచ్చన్నపేట మండలం, సోమేశ్వర ఇండస్ట్రీస్, చిటకోడూరు, జనగామ మండలం, ఈ రెండు మిల్లులపై చర్యలు చేపట్టడం జరిగింది. జిల్లాలో మొత్తం 234 వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా, 2.97 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యానికి గాను ఇప్పటివరకు 53,629 మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులకు సుమారు రూ.42 కోట్ల చెల్లింపులు చేసినట్లు పేర్కొన్నారు. అయితే కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై 20 రోజులు గడిచినా, కొన్ని రైస్ మిల్లుల వద్ద వరి అన్‌లోడింగ్ ప్రక్రియ మందగించడంతో కొనుగోలు కేంద్రాల్లో వరి నిల్వలు పెరిగి, అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసిపోవడం, నష్టపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని కలెక్టర్ తెలిపారు. కొన్ని రైస్ మిల్లర్లు ప్రభుత్వం నిర్దేశించిన 41 కిలోల బస్తాకు బదులుగా 42 కిలోల బరువు డిమాండ్ చేయడం లేదా అదనపు తరుగు విధించడం, క్వాలిటీ కంట్రోల్ అధికారులు లేరనే కారణంతో లారీలను ఒకటి నుంచి రెండు రోజుల పాటు నిలిపివేయడం, మిల్లర్ అక్నాలెడ్జ్‌మెంట్ జారీ చేయకుండా రైతుల చెల్లింపులను ఆలస్యం చేయడం, హమాలీలను ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహించడం వంటి అంశాలు గుర్తించినట్లు తెలిపారు. దీంతో సిఎంఆర్ కింద కేటా యించిన లారీలు రైస్ మిల్లుల వద్దనే నిలిచిపోవడం, కొనుగోలు కేంద్రాలకు తిరిగి లారీలు అందుబాటులో లేకపోవడం, కేంద్రాల్లో వరి పేరుకుపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ చర్యలు భారతీయ నాగరిక సురక్షా సంహిత (బిఎన్ఎస్ఎస్)-2023 సెక్షన్ 152, ఎసెన్షియల్ కమోడిటీస్ చట్టం-1955, సిఎంఆర్ ఒప్పంద నిబంధనల ఉల్లంఘన కింద పరిగణించబడతాయని, ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని సిఎంఆర్ కేటాయింపు పొందిన రైస్ మిల్లర్లు 24 గంటలలోపు ప్రస్తుతం మిల్లుల వద్ద నిల్వ ఉన్న వరి లారీల అన్‌లోడింగ్ పూర్తి చేసి, తూకం, నాణ్యత పరీక్షలు నిర్వహించి అదే రోజు మిల్లర్ అక్నాలెడ్జ్‌మెంట్ జారీ చేసి ఓపిఎంఎస్ / టీఎస్ సీ ఎస్ సి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన 41 కిలోల ప్రమాణ బరువుకు మించి ఎటువంటి అదనపు బరువు లేదా తరుగు విధించరాదని స్పష్టం చేశారు. ఎఫ్ఏక్యూ ప్రమాణాలకు అనుగుణమైన వరిని స్వీకరించాలని, హమాలీలను మిల్లర్ స్వంత ఖర్చుతో ఏర్పాటు చేసి అన్‌లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. లారీ మిల్లుకు చేరినప్పటి నుండి విడుదల చేసే వరకు గరిష్టంగా 12 గంటలలోపు మొత్తం ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి రోజు సాయంత్రం 6 గంటలలోపు సంబంధిత పురోగతి నివేదికను జిల్లా పౌర సరఫరాల అధికారికి సమర్పించాలని తెలిపారు. ఈ ఆదేశాలను పాటించని రైస్ మిల్లర్లపై సిఎంఆర్ కేటాయింపుల రద్దు, బ్లాక్‌లిస్టింగ్, సెక్యూరిటీ డిపాజిట్ స్వాధీనం, క్రిమినల్ కేసులు నమోదు, అవసరమైతే రైస్ మిల్లుల స్వాధీనం వంటి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని రైస్ మిల్లులకు ఉత్తర్వుల ప్రతులు అందజేయాలని, ప్రతి రైస్ మిల్ గేటు వద్ద ప్రదర్శించాలే చూడాలని జిల్లా పౌర సరఫరాల అధికారులకు కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు సంబంధిత అధికారులతో సంయుక్త తనిఖీలు నిర్వహించి 48 గంటల్లో నివేదిక సమర్పించాలని సూచించారు. అవసరమైన పోలీసు సహకారం అందించాలని కలెక్టర్ తెలిపారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరితగతిని మిల్లులకు తరలించాలి

- ధాన్యాన్ని విల్లులకు తలించేందకు ప్రత్యేక చర్యలు - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, మే 10 (ప్రజాజ్యోతి) :** కొనుగోలు అయిన ధాన్యాన్ని సత్వరమే మిల్లులకు తరలించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబందిత అధికారులను ఆదేశించారు. ఆదివారం జనగామ మండలంలోని వడ్లకొండ ఎక్స్ రోడ్, నర్మెట్ట మండలంలోని హనుమంతపూర్, అనంతరం తరిగొప్పుల, చిల్పూర్ మండలంలోని శ్రీపతిపల్లి, లింగంపల్లి, వెంకటాద్రిపేట, మల్కాపూర్,చిల్పూర్ గుట్టలలో పర్యటించి అక్కడ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను కలెక్టర్ తెలుసుకొని, నిల్వలు లేకుండా వెను వెంటనే మిల్లులకు తలించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. వేగవంతంగా రవాణా చేయుటకు దిశనిర్దేశం చేశారు. కొనుగోలు అయిన ధాన్యాన్ని సత్వరమే మిల్లులకు తరలించుటకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, లారీల పైనే ఆధార పడకుండా అవసరమైతే ఇతరాత్ర వాహనాల ద్వారా మిల్లులకు చేరవేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే రోజువారిగా కొనుగోలు కేంద్రాలలో గల నిల్వలు, మిల్లులకు తరలించిన వివరాల నివేదికలను సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యాన్ని మిల్లులకు తరలించుటలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని నిర్వహకులకు కలెక్టర్ స్పష్టం చేశారు. గన్ని సంచులు, టార్పాలిన్లు సరిపడా అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని, కేంద్రాలలో ఉండే ప్రతి ధాన్యం గింజను మిల్లులకు తరలించే వరకు శ్రమించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను నమోదు చేస్తున్న రిజిష్టర్లను పరిశీలించారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన వివరాలు, మిల్లులకు రవాణా చేస్తున్న ధాన్యం వివరాలను సంబంధిత రిజిష్టర్లలో పకడ్బందీగా నమోదు చేయాలని ఆదేశించారు.

# ఏకశిల పరపతి సంఘంలో నిధుల భద్రతపై సభ్యుల ఆందోళన

- సంఘం కార్యవర్గ సభ్యుల అత్యవసర సమావేశం.. కీలక తీర్మానాలు
- పాత, కొత్త కమిటీల రద్దు..
- 13 మంది సభ్యులతో అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు



**వరంగల్ సిటీ, మే 10(ప్రజాజ్యోతి) :** నగరంలోని ఏకశిల నగర్‌లో గల ఏకశిల పరపతి సంఘం కార్యవర్గ సభ్యుల అత్యవసర సమావేశం ఆదివారం జరిగింది. సంఘంలో నిధుల భద్రతపై వచ్చిన పుకార్ల నేపథ్యంలో ఆదివారం పెద్ద సంఖ్యలో సభ్యులు సంఘం వద్ద సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలో పరపతి సంఘ ఎన్నికలు, సభ్యుల డిపాజిట్ల భద్రత, సంఘ లావాదేవీల పారదర్శకత వంటి అంశాలపై కమిటీ సభ్యులు చర్చించారు. సుమారు 120 మంది మహిళా, పురుష సభ్యులు హాజరై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా ఇప్పటి వరకు కొనసాగుతున్న పాత కమిటీతో పాటు ఇటీవల ఎన్నికైన కొత్త కమిటీని కూడా రద్దు చేయాలని తీర్మానించారు. సభ్యుల ప్రయోజనాలను కాపాడేందుకు 13 మంది సభ్యులతో కూడిన తాత్కాలిక అడ్‌హాక్ కమిటీతో పాటు సలహాదారుల బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ సంఘంలోని అన్ని ఆర్థిక లావాదేవీలు, ఖాతాల నిర్వహణ, సభ్యుల నిధుల భద్రతపై పర్యవేక్షణ చేపట్టనుంది. అదేవిధంగా సంఘ సభ్యులకు సోమవారం నుంచి వారి సీరియల్ నంబర్ల ఆధారంగా ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున చెల్లింపులు ప్రారంభించనున్నట్లు అడ్‌హాక్ కమిటీ ప్రకటించింది. చెల్లింపులు పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించబడతాయని కమిటీ సభ్యులు హామీ ఇచ్చారు. సంఘ ఖాతాలపై పూర్తి స్థాయి ఆడిట్ నిర్వహించేందుకు బాహ్య ఆడిటర్లను నియమించాలని సమావేశంలో నిర్ణయించారు. ఆదాయం, వ్యయాలు, సభ్యుల పొదుపు నిధులు, ఇతర ఆర్థిక లావాదేవీలపై సమగ్ర ఆడిట్ నివేదిక సిద్ధమైన అనంతరం పరపతి సంఘ ఎన్నికల తేదీ, సమయాన్ని అధికారికంగా ప్రకటించనున్నట్లు కమిటీ వెల్లడించింది. ఈ సందర్భంగా పలువురు కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ సంఘంలోని ఎక్కువ మంది సభ్యులు మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారే కాకుండా దినసరి కూలీ కార్మికులని పేర్కొన్నారు. వారు కష్టపడి సంపాదించిన పొదుపు మొత్తాలను రక్షించడం ప్రతి సభ్యుడి బాధ్యత అని అన్నారు. సభ్యుల డబ్బు భద్రత కోసం ప్రతి ఒక్కరూ అడ్‌హాక్ కమిటీకి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సభ్యుల ఐక్యతతో సంఘాన్ని పారదర్శకంగా, నమ్మకంగా ముందుకు తీసుకెళ్లాలని సమావేశంలో కోరారు.

# బట్టుపల్లికి మారిన సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల



**వరంగల్ సిటీ, మే 10 (ప్రజాజ్యోతి) :** వరంగల్ నగరం లోని నాయుడు పెట్రోల్ బంక్ ఆర్టీఏ జంక్షన్ సమీపంలో కొనసాగుతున్న సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ తూర్పు కళాశాలను బట్టుపల్లి వద్ద ఉన్న సిగ్మ జూనియర్ కళాశాల భవనానికి మార్చినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.వి రాధిక ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థినుల విద్యాభ్యాసానికి మరింత అనుకూల వాతావరణం కల్పిం చడం, సౌకర్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా ఈ మార్పు చేపట్టినట్లు పేర్కొన్నారు. కొత్త ప్రాంగణంలో తరగతులు నిర్వహించబడతాయని, విద్యార్థినులు ఇకపై కొత్త కళాశాల భవనానికి హాజరు కావాలని సూచించారు. అలాగే విద్యా ర్థినుల తల్లిదండ్రులు ఈ మార్పును గమనించి, తమ పిల్ల లను కొత్త ప్రాంగణానికి పంపించే విషయంలో సహకరిం చాలని ప్రిన్సిపల్ విజ్ఞప్తి చేశారు. ఈ విద్యా సంవత్సరంనకు అడ్మిషన్ పొందిన విద్యార్థులు దోస్త్ ప్రక్రియ పూర్తి చేసుకుని కళాశాల అడ్మిషన్ ఇంచార్జిను సంప్రదించాలని కోరారు.

# ఎర్రబెల్లి రేణుకకు ‘రుద్రమ’ పురస్కారం

అంతర్జాతీయ మాతృమూర్తి దినోత్సవ వేడుకల్లో ఘన సన్మానం



**వరంగల్ సిటీ, మే 10(ప్రజాజ్యోతి) :** అంతర్జాతీయ మాతృమూర్తి దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం జేబీ కల్చరల్ ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ సామాజిక సేవకురాలు ఎర్రబెల్లి రేణుక ప్రదీప్ రావుకు ‘రుద్రమ’ పురస్కారం ప్రదానం చేశారు. జడల శివ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న మాతృమూర్తు లను ఘనంగా సత్కరించారు. ఇందులో భాగంగా బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు సతీమణి ఎర్రబెల్లి రేణుక ప్రదీప్ రావుకు సమాజ సేవలో ఆమె చేస్తున్న కృషికి గుర్తింపుగా ‘రుద్రమ’ పురస్కారం అందజేశారు. ఈ సంద ర్భంగా నిర్వాహకులు ఆమెను శాలువాతో సన్మానించి జ్ఞాపి కను అందించారు. మహిళా సాధికారత, సేవా కార్యక్ర మాల్లో రేణుక ప్రదీప్ రావు చేస్తున్న సేవలు ఆదర్శప్రాయ మని పలువురు కొనియాడారు. పురస్కారం అందుకోవడం ఆనందంగా ఉందని, సమాజ సేవలో మరింతగా ముం దుకు సాగేందుకు ఇది ప్రేరణగా నిలుస్తుందని ఎర్రబెల్లి రేణుక పేర్కొన్నారు. కార్యక్రమంలో సాంస్కృతిక, సామాజిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# డా. అందే శ్రీలతకు రాష్ట్రస్థాయి ‘బెస్ట్ ఉమెన్ సైకాలజిస్ట్’ అవార్డు




**వరంగల్ సిటీ, మే 10(ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా సైకాలజిస్ట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ డాక్టర్ అందే శ్రీలతకు రాష్ట్రస్థాయి ‘బెస్ట్ ఉమెన్ సైకాలజిస్ట్’ అవార్డు లభించింది. తెలంగాణ రాష్ట్ర సైకాలజిస్ట్ అసోసియేషన్ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆమె సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని ప్రకటించారు. సైకాలజిస్ట్‌గా డాక్టర్ శ్రీలత అనేక పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు ఉచిత కౌన్సిలింగ్, శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లో పర్యటిస్తూ మహిళలకు ప్రత్యేక కౌన్సిలింగ్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి వారికి మానసిక ధైర్యాన్ని అందిస్తున్నారు. సమాజంలో మానసిక ఆరోగ్యంపై చైతన్యం తీసుకురావడంలో ఆమె చేస్తున్న కృషిని గుర్తించిన తెలంగాణ రాష్ట్ర సైకాలజిస్ట్ అసోసియేషన్ ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ సందర్భంగా నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా డాక్టర్ శ్రీలత అవార్డును అందుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సైకాలజిస్టుల సంఘం అధ్యక్షుడు మోత్కూరి రామచందర్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. డాక్టర్ శ్రీలత సాధించిన ఈ గుర్తింపు వరంగల్ జిల్లాకు గర్వకారణమని పలువురు అభినందించారు.

# గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్లాలి

- కాంగ్రెస్ సర్పంచుల పోరం మండల అధ్యక్షుడు కొండగొర్ల బాపు



**మహాముత్తారం, మే 10 ప్రజాజ్యోతి :** మండల కేంద్రంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కొండగొర్ల బాపు ఆధ్వర్యంలో ఆదివారం రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలనలో భాగంగా ప్రతి ఒక్క సర్పంచ్ తమ గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్లాలని అన్నారు. అదేవిధంగా ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబులు ఈ ప్రాంతానికి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందేల చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల ఉపాధ్యక్షుడు గోస్కుల సత్యం సర్పంచులు గంట్ల ఉమా దేవేందర్ రెడ్డి, అట్టెం రమేష్,ఎన్నం సునీత నరేష్, పులిసే సుమలత రాజు, కోట రజిత రామ్ నారాయణ, భూఖ్యా తిరుపతమ్మ, బంధం బసవయ్య, జాటోతు రాజు నాయక్, చీపురు రాజక్క, మల్లయ్య, ఉప సర్పంచ్ శ్రీరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ముక్తాపూర్ మార్కెట్‌లో రైతుల ఆందోళన జ్వాలలు..!

- హమాలీల కొరతతో రైతుల ఆగమాగం..!
- బి గ్రేడ్ కోతలు.. 41.800 గ్రాముల తూకం.. రైతులపై మోపుతున్న భారం..!
- ధాన్యం రాశుల మధ్య రైతుల రోదనలు





**భూదాన్ పోచంపల్లి, మే 10 (ప్రజాజ్యోతి) :** మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతుల ఇబ్బందులు రోజురోజుకు తీవ్రరూపం దాలుస్తున్నాయి. రైతులు తమ కష్టార్జిత పంటను మార్కెట్ యార్డుకు తీసుకొచ్చి నెల రోజులకుపైగా గడుస్తున్నా ఇప్పటికీ ధాన్యం తూకాలు ప్రారంభ దశలో ఉండటంతో ఆందోళన చెందుతున్నారు. హమాలీల కొరత కారణంగా ధాన్యం బస్తాల ఎత్తిపోతలు, తూకాలు సకాలంలో జరగక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొనుగోలు కేంద్రంలో వందలాది ధాన్యం రాశులు పేరుకుపోయి ఉండటంతో రైతులు రాత్రింబవళ్లు అక్కడే కాపలా కాస్తున్నారు. ఎండలు మండిపోతుండగా కొన్నిసార్లు అకాల వర్షాలు పడే పరిస్థితి ఉండటంతో ధాన్యం తడిసిపోతుందేమోనని రైతులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా భూదాన్ పోచంపల్లి మండలంలోనే ధాన్యానికి "బి గ్రేడ్" పేరుతో కోతలు విధిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే లారీల కొరత కారణంగా అదనపు భారం కూడా రైతులపై పడుతోందని వారు వాపోతున్నారు. ఒక్కో బస్తాకు అదనంగా రూ.1 వరకు చెల్లించాల్సి వస్తోందని, దీంతో రవాణా ఖర్చులు మరింత పెరిగిపోయాయని చెబుతున్నారు. ఇప్పటికే పెట్టుబడులు, కూలీల ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు ఈ అదనపు భారం మరింత నష్టాన్ని మిగులుస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ధాన్యం తూకాల్లో కూడా అవకతవకలు జరుగుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన తూకాలకంటే తక్కువగా తీసుకుంటూ రైతులను నష్టపరుస్తున్నారని పలువురు రైతులు చెబుతున్నారు. ఒక బస్తాకు 41.800 గ్రాముల తూకం వేస్తూ రైతులపైనే భారం మోపుతున్నారని వారు వాపోతున్నారు. దీంతో రైతులకు ఆర్థికంగా తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రంలో సరిపడా హమాలీలను ఏర్పాటు చేసి ధాన్యం తూకాలు వేగవంతం చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని, అధికారులను కోరుతున్నారు. అలాగే ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న అవకతవకలపై ఉన్నతాధికారులు వెంటనే విచారణ చేపట్టి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు యాది మల్లారెడ్డి, మునుకుంట్ల బాలరత్నం, నక్కలి రాజిరెడ్డి, జక్కలి అయిలయ్య యాదవ్, బండారు జంగారెడ్డి, కొండల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, బాల్ రెడ్డి, రాజు రెడ్డి, కొండమడుగు కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బహిరంగ సభకు తరలిన నాయకులు



**మోత్కూరు, మే 10 (ప్రజా జ్యోతి) :** సికింద్రాబాద్‌లోని పెరేడ్ గ్రౌండ్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాల్గొననున్న భారీ బహిరంగ సభకు బిజెపి మోత్కూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు ఆదివారం మోత్కూరు మండలం నుండి భారీగా బయలు దేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మోత్కూరు మున్సిపల్ శాఖ అధ్యక్షులు చాడ మంజుల, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, ఏనుగు జితేందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పోచం సోమయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శిలు జినుకల దశరథ, అన్నెపు సత్యనారాయణ, పట్టణ నాయకులు, సజ్జనం మనోహర్, ఉపాధ్యక్షులు కందుకూరి ప్రకాష్, తీగల శ్రీధర్ గౌడ్, ఎడ్ల రాము, గొడుగు చంద్రమౌళి, కవిత, మహిళా మోర్చా అధ్యక్షులు ఏశబోయిన రమణ, యువ మోర్చా నాయకులు బద్దం మహేందర్ రెడ్డి, వంగూరు శ్రీను, దొంతర బోయిన సత్యనారాయణ, బీసు మధు, నల్ల మాసిరెడి, పురుగుల కృష్ణ, బాలనరసయ్య, కొనతం వెంకట రెడ్డి, పయాదయ్య, బిజెపి కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున సభకు తరలి వెళ్లారు.



# సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

### పీఎం శ్రీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల వేణుగోపాల్

**ఆలేరు మే 10 ప్రజా జ్యోతి :** వేసవి సెలవుల్లో విద్యార్థులు శిక్షణ తీసుకుంటూ బంగారు భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల వేణుగోపాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 6 నుంచి 9 వ తరగతి చదివే విద్యార్థుల కోసం ఆలేరు మండలంలోని కొలనుపాక జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో ప్రత్యేక సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 11 నుంచి 25 వరకు ప్రతిరోజు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిక్షణ ఇవ్వనున్నారు. గేమ్స్ అండ్ స్పోర్ట్స్, డ్రాయింగ్ , మ్యూజిక్, డాన్స్, యోగ శిక్షణతో పాటు ఇతర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# శారాజీపేటలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- 20 ఏళ్ల తర్వాత ఒకే వేదికపైకి చేరిన స్నేహితులు




**ఆలేరు మే 10 ప్రజా జ్యోతి :** గత కాలపు తీపి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, చదువుకున్న బడిని, నేర్పిన గురువులను గౌరవించుకుంటూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ZPHS) ఆవరణలో 2005-2006 నాటి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. "మళ్ళీ బడికి పోదాం - 2026" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యాకుసుమాల కలయికతో సందడిగా మారింది. గురుపూజోత్సవం ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా అప్పటి ఉపాధ్యాయులు పోరెడ్డి రంగయ్య, ఉమాదేవి, ప్రభాకర్ రెడ్డి, కిష్టయ్య, నాగేందర్, జంగయ్య, మరియు సంధ్య రాణి గారు విచ్చేశారు. విద్యార్థులు తమ గురువులను ఘనంగా సన్మానించి, వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. 20 ఏళ్ల తర్వాత కూడా విద్యార్థులందరూ ఐక్యంగా ఒకే చోట చేరడం, పాఠశాల పట్ల గౌరవం కలిగి ఉండటం గర్వకారణమని ఆనందం వ్యక్తం చేశారు.?జ్ఞాపకాల పందిరి సుమారు రెండు దశాబ్దాల క్రితం పాఠశాల విద్య పూర్తి చేసుకున్న విద్యార్థులు, నేడు వివిధ రంగాల్లో స్థిరపడి, మళ్ళీ చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడంతో పాఠశాల ప్రాంగణంలో భావోద్వేగ వాతావరణం నెలకొంది. పాత జ్ఞాపకాలను పంచుకుంటూ, ఒకరి యోగక్షేమాలను మరొకరు అడిగి తెలుసుకున్నారు.?ఈ కార్యక్రమంలో 2005-2006 బ్యాచ్‌కు చెందిన అధిక సంఖ్యలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పదవి మీద ఉన్న ధ్యాస ఎమ్మెల్యేకు మునుగోడు రైతులపై లేదు ?

- గడ్డలు మీసాలు పెంచితే మంత్రి పదవులు రావు?
- ధాన్యం కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- జిల్లా మంత్రులు, ఎంపీ ఎమ్మెల్యే రైతులకు సమాధానం చెప్పాలి
- అకాల వర్షాలు కురిస్తే బాధ్యత వహించాలి
- మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి





**మర్రిగూడ,మే 10(ప్రజాజ్యోతి) :** మర్రిగూడ మండలంలోని ఖుదాబక్షిపల్లి, శివన్న గూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదివారం రోజు పరిశీలించారు. గడ్డలు, మీసాలు పెంచితే మంత్రి పదవులు రావని ఆయన అన్నారు.రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందని ఆరోపించారు.వందల కొద్దీ వడ్ల రాశులను చూస్తే కన్నీళ్లు వస్తున్నాయి. అని ఆవేదన వ్యక్తం చేశారు.నెల రోజులు గడిచిన ధాన్యం కొనుగోలు జరగడంలేదని రైతులు ఆవేదన చెందుతున్నారు.వర్షాల వల్ల దాన్యం తడిస్తే ఎవరు బాధ్యత వహిస్తారని, ప్రభుత్వం, మిల్లర్లు కుమ్మక్కై తరుగు పేరుతో రైతులను దోచుకుంటున్నారని, వ్యవసాయాన్ని పండగ చేసిన ఘనత కేసిఆర్ నాయకత్వంలోని టిఆర్ఎస్ ప్రభుత్వానిదే అని అన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కల్లాల చుట్టూ తిరిగి రైతుల బాధలను చూడాలన్నారు. మంత్రి పదవి కోసం రాజగోపాల్ పడుతున్న తిప్పలను ప్రజలు గమనిస్తున్నారని, నియోజకవర్గంలోని సమస్యలను వదిలి మంత్రి పదవి కోసం ఢిల్లీ చుట్టూ చెక్కర్లు కొడుతున్నారన్నారు.మునుగోడు రైతులను ప్రభుత్వం, ఎమ్మెల్యే పట్టించుకోక పోతే మునుగోడు నియోజకవర్గం స్థాయిలో పెద్ద ఎత్తున మహా ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, రైతుబంధు సమితి మండల మాజీ కన్వీనర్ బచ్చు రామకృష్ణ, సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్, మాజీ సర్పంచులు ఐలి లక్ష్మీనరసింహ, దేశిడి సురేందర్ రెడ్డి, ఎడ్ల శ్రీరాములు, మాజీ ఎంపీటీసీలు ఊరిపక్క సరితా నరేష్, మారగోని వెంకటయ్య యాదవ్, ఉప సర్పంచ్ జంగిలి శాంతమ్మ మల్లయ్య, నాయకులు చెరుకు శ్రీరామ గౌడ్, రంగినేని యాదగిరిరావు, ఆకారపు శ్రీను, సంక బుద్ది నరసింహ, మాధగోని రాజు, శిశుపాల్ రెడ్డి, లోడే యాదయ్య,దీప శ్రీనివాసరెడ్డి, బండి యాదయ్య, వనమాల మహేష్, లపంగి బిక్షం, ఆంగోత్ హరిప్రసాద్ నాయక్, నున్న గోపుల గిరి, లెంకలపల్లి పాపాచారి, మాధగోని హరికృష్ణ, నల్ల శేఖర్, కొండాపురం నరేష్, మల్లం అంజయ్య, బోయపల్లి శ్రీకాంత్, మాద సత్తయ్య, చిలువేరు చిన్న రాములు తదితరులు పాల్గొన్నారు.

హెటిరో, ఇన్ఫోసిస్ టెక్ మహీంద్రా, మెడ్ ప్లస్ లాంటి ప్రముఖ కంపెనీలలో

# వందలాది యువతకు ఉద్యోగాలు కల్పించిన కుంభం కీర్తి రెడ్డి

- కుంభం కీర్తి రెడ్డికి శతకోటి వందనాలు నిరుద్యోగులు
- ఇంత పెద్ద మొత్తంలో భారీ ప్యాకెజ్‌లో ఉద్యోగాలు కల్పించడం - తెలంగాణలో మొదటిసారి ఎంపి చామల
- నిరుద్యోగుల పాలిట వరం లాంటిది కుంభం కీర్తి రెడ్డి
- ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రశంస
- ఉద్యోగాలు పొందిన యువత కంటి నుండి కారిన ఆనంద భాష్పాలు
- అధైర్యపడకండి నిరుద్యోగులకు అండగా ఉంటా కుంభం కీర్తి రెడ్డి








**భువనగిరి, మే 10 (ప్రజాజ్యోతి) :** యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో, కుంభం ఫౌండేషన్ మరియు (1ఎం)(1బి) సంయుక్త, ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని న్యూ డైమెన్షన్ స్కూల్ ప్రాంగణంలో నిర్వహి స్తున్న మెగా జాబ్ మేళా విజయవంతంగా ముగిసింది గత రెండు రోజులుగా నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్షలు,మరియు టోకెన్ల కేటాయింపు కార్య క్రమం విజయవంతంగా పూర్తికాగా,ఆదివారం ఇంటర్వ్యూ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది.ఈ ఇంటర్వ్యూ కార్యక్రమాన్ని భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే,కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుంభం ఫౌండేషన్ చైర్మన్ కుంభం కీర్తి రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఆలేరు ఎమ్మెల్యే ఉప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారుగత రెండు రోజులుగా అభ్యర్థులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి టోకెన్ల కేటాయింపు ప్రక్రియను క్రమబద్ధంగా పూర్తి చేసినట్లు తెలిపారు.వివిధ ప్రముఖ కంపెనీల ప్రతినిధులు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా,అర్హత సాధించిన వారికి నియామక పత్రాలు అందజేసినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా భువనగిరి,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యువత ధైర్యంగా ఇంటర్వ్యూలను ఎదుర్కోవాలని సూచించారు. ఉద్యోగం చిన్నదైనా సరే అనుభవాన్ని సంపాదించడం ఎంతో ముఖ్యమని,ప్రతి యువకుడు తన నైపు ణ్యాలను నిరంతరం పెంపొం దించుకోవాలని తెలిపారు. నైపుణ్యం,మరియు అనుభవమే భవిష్యత్తులో మరింత ఉన్నత అవకాశాలకు దారి తీస్తాయని పేర్కొన్నారు.

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కుంభం ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.జాబ్ మేళా నిర్వహణలో విశేషంగా కృషి చేసిన కుంభం ఫౌండేషన్ ఛైర్పర్సన్ కుంభం కీర్తి రెడ్డిని, వాలంటీర్లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. యువత కోసం కుంభం ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మాట్లాడుతూ టెక్ మహీంద్రా,హెటిరో,మెడ్ ప్లస్ ఇన్ఫోసిస్, లాంటి ప్రముఖ కంపెనీలలో భారీ ప్యాకెజ్ లతో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కుంభం ఫౌండేషన్ నిర్వహి స్తున్న మెగా జాబ్ మేళా అభినందనీయమని తెలిపారు. గ్రామీణ మరియు పట్టణ, ప్రాంతాల యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి రావడం ఎంతో సంతోషక రమని పేర్కొన్నారు. యువతలో నైపుణ్యాభివృద్ధి పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహద పడతాయని,ఈ జాబ్ మేళా అనేక కుటుంబాలకు ఉపాధి భరోసా కల్పిస్తోందని కొనియాడారు.అలాగే భువనగిరిలో యువతకు ఆధునిక,సాంకేతిక పరిజ్ఞానం మరియు ఉద్యోగావకాశాలకు అవసరమైన శిక్షణ అందించే విధంగా స్కిల్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఐబీఎమ్ ప్రతినిధులను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోరగా వారు సానుకూలంగా స్పందించడం జరిగింది.స్థానిక యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని నైపుణ్యాభివృద్ధి కార్యక్ర మాలను మరింత విస్తరిం చాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అసోసియేట్ డైరెక్టర్ ప్రసన్న నోరి,డైరెక్టర్ అభిరామ్, దీపిక వెంకటేష్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, అధికారులు వాలంటీర్లు, ఉద్యోగార్థులు మరియు భారీ సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# మర్రిగూడ మండలాన్ని రంగారెడ్డి జిల్లాలో కలపాలి



**మర్రిగూడ, మే 10(ప్రజాజ్యోతి) :** మర్రిగూడ మండల కేంద్రంలో చౌరస్తా వద్ద మర్రిగూడ మండలాన్ని రంగారెడ్డి జిల్లాలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ బిచ్చు నాయక్, మారగొని సుధీర్ కుమార్ వట్టిపల్లి గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ రామావత్ ధర్మానాయక్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు.వివిధ గ్రామాల ప్రజలు, గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు, యువకులు, వివిధ రాజకీయ సామాజిక సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని తమ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం మర్రిగూడ మండలం నల్గొండ జిల్లాలో ఉన్నప్పటికీ జిల్లా కేంద్రానికి ప్రజలు వెళ్లాలంటే చాలా దూరం ప్రయాణించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం, రెవెన్యూ కార్యాలయాలు, ప్రభుత్వ శాఖల కార్యాలయాలు ఇతర పరిపాలనా అవసరాల కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రంగారెడ్డి జిల్లా మాత్రం మర్రిగూడ మండలానికి భౌగోళికంగా చాలా దగ్గరగా ఉందని, ప్రజల రాకపోకలకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు.రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం సహా అనేక ప్రభుత్వ కార్యాలయాలు మర్రిగూడ ప్రజలకు సౌకర్య వంతంగా ఉంటుందని అన్నారు.దీంతో ప్రజలకు పరిపాలనా సేవలు త్వరగా అందే అవకాశం ఉంటుందని, ప్రభుత్వ పనులు వేగంగా పూర్తవుతాయని పేర్కొన్నారు.అదేవిధంగా మర్రిగూడ మండలాన్ని రంగారెడ్డి జిల్లాలో విలీనం చేస్తే అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న రంగారెడ్డి జిల్లా ప్రస్తుతం వేగంగా అభివృద్ధి చెందుతున్న జిల్లాలలో ఒకటిగా నిలిచిందని, అక్కడికి పెద్ద ఎత్తున పారిశ్రామిక సంస్థలు, ఫ్యాక్టరీలు, ఐటీ కంపెనీలు, రియల్ ఎస్టేట్ పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. మర్రిగూడ మండలం కూడా రంగారెడ్డి జిల్లాలో కలిస్తే ఇక్కడి భూముల ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందని, రైతులు భూమి యజమానులకు ఆర్థికంగా లాభం కలుగుతుందని పేర్కొన్నారు. ఇక పరిశ్రమలు కంపెనీలు స్థాపించబడితే స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని నాయకులు తెలిపారు. ప్రస్తుతం ఉద్యోగాల కోసం హైదరాబాద్ ఇతర నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని, కానీ రంగారెడ్డి జిల్లాలో విలీనం జరిగితే స్థానికంగానే పరిశ్రమలు ఏర్పడి వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని అన్నారు. పరిశ్రమలతో పాటు చిన్న వ్యాపారాలు, ట్రాన్స్‌పోర్ట్, హోటల్ రంగం, నిర్మాణ రంగం కూడా అభివృద్ధి చెంది ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. అదనంగా రోడ్లు, విద్యుత్, తాగునీరు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు మరియు ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి కూడా వేగవంతం అవుతుందని తెలిపారు. మర్రిగూడ మండల ప్రజల భవిష్యత్ అభివృద్ధి దృష్ట్యా రంగారెడ్డి జిల్లాలో విలీనం చేయడం అత్యవసరమని నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. అలాగే మర్రిగూడ మండలాన్ని రంగారెడ్డి జిల్లాలో విలీనం చేసే అంశంపై త్వరలోనే ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక సంఘాల ప్రతినిధులు, మేధావులు, యువ నాయకులతో కలిసి భారీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు నాయకులు ప్రకటించారు. ఈ సమావేశంలో మర్రిగూడ మండల భవిష్యత్ అభివృద్ధి, ప్రజల సమస్యలు ప్రభుత్వంపై తీసుకోవాల్సిన కార్యాచరణపై చర్చించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు "మర్రిగూడను రంగారెడ్డిలో కలపాలి", "మా మండలానికి అభివృద్ధి కావాలి", "యువతకు ఉద్యోగాలు ఇవ్వాలి" అంటూ నినాదాలు చేస్తూ ప్రభుత్వానికి తమ డిమాండ్‌ను బలంగా వినిపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మర్రిగూడ మండలాన్ని రంగారెడ్డి జిల్లాలో విలీనం చేసే దిశగా తగిన చర్యలు తీసుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాజపేట తండా మాజీ సర్పంచ్ సక్కుబాయి బిచ్చు నాయక్, ధర్మానాయక్,సరిత నరేష్,మారగొని సుధీర్,లక్ష్మణ్ నాయక్,విజయ్ కాంత్ పాల్గొన్నారు.

# అర్థాంతరంగా నిలిచిపోయిన ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ భవనం

- దుర్వినియోగం అవుతున్న ప్రజాధనం
- పశువులకు, గడ్డివాములకు నిలయంగా మారిన వైనం





**మోత్కూరు, మే 10 (ప్రజా జ్యోతి) :** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంగడి బజార్లో బిఆర్ఎస్ హయాంలో ప్రారంభించిన ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ భవనం నిధుల లేమితో, అధికారుల అలస త్వంతో, పాలకుల నిర్లక్ష్యంతో అర్థాంతరంగా నిలిచి పోయింది. దీంతో లక్షలాది రూపాయల ప్రజా ధనం దుర్వినియోగం అవుతుంది. మున్సిపల్ కేంద్రంలో వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ ఒకే దగ్గర ఉంటే ప్రజలకు సౌక ర్యవంతంగా ఉంటుందన్న ఆలోచనతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం మార్కెట్ భవన నిర్మాణాల సముదాయానికి శ్రీకారం చుట్టింది. అప్పటి తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ భవన నిర్మాణం కోసం రూ.2 కోట్ల నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించారు. మే 5, 2022 సంవత్సరంలో భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేసి నేటికీ నాలుగు సంవత్సరాలు పూర్తి కావస్తున్న నిర్మాణం పూర్తి కాలేదు. ఇప్పటి వరకు కోటి రూపాయలు నిధులు వెచ్చించారు. మరొక కోటి రూపాయలు నిధులు మంజూరు అయితే భవనాల నిర్మాణం పూర్తవుతుంది. అయితే రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన ఈ భవనాల నిర్మాణాల బిల్లులను సదరు కాంట్రాక్టర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించడం లేదు. మోత్కూరులో భవన నిర్మాణాల కాం ట్రాక్టర్‌కు సుమారు కోటి రూపాయల వరకు ప్రభుత్వం నుండి బకాయి నిధులు రావాల్సి ఉంది. వీటిని ముందుగా ప్రభుత్వం చెల్లిస్తే పనులు పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయి. లేదంటే ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా పరిస్థితులు నెలకొన్నాయి. మోత్కూరు మున్సిపాలిటీ నిబంధనల ప్రకారం మటన్, చికెన్ కూరగాయల షాపులు ఒకే దగ్గర ఉంటే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్న ఆలోచనతో ఈ భవన నిర్మాణ సముదాయాలను ప్రారంభించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ పనులు ముందుకు సాగడం లేదు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ చొరవ తీసుకొని ఈ భవన నిర్మాణానికి కావాల్సిన నిధులు మంజూరు చేయించి మార్కెట్ సముదాయాన్ని అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు. మార్కెట్ నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి : గౌరు శ్రీనివాస్ బిజెపి యాదాద్రి జిల్లా మాజీ అధికార ప్రతినిధి, లిమోత్కూరు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంగడి బజార్లో ప్రారంభించిన ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ భవన నిర్మాణాల సముదాయాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయాలి. ప్రజలకు మార్కెట్ అందుబాటులోకి తెస్తే మోత్కూర్ మున్సిపల్ కేంద్రం మరింత అభివృద్ధి చెందుతుంది. ఈ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. భవన నిర్మాణాలు అర్థాంతరంగా నిలిచి పోవడంతో ఇప్పటి వరకు వాటికి అయిన నిధులు దుర్వినియోగం అవుతున్నాయి. ప్రజాధనం దుర్వినియోగం కావడం సమంజసం కాదు. వెంటనే పనులు మొదలు పెట్టాలి.

**అర్థాంతరంగా నిలిచిన భవన నిర్మాణాల పూర్తికి నిధులు మంజూరు చేయాలి :** ఎడ్ల నరేష్ విద్యార్థుల రాజకీయ పార్టీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు రాష్ట్ర వ్యాప్తంగా అర్థాంతరంగా నిలిచిపోయిన ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ భవన నిర్మాణాల ను పూర్తి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం తగిన నిధులు మంజూరు చేయాలి. ఈ భవన నిర్మాణాల కోసం కాంట్రాక్టర్లు ఇప్పటి వరకు ఖర్చుపెట్టిన బిల్లులను తక్షణమే వారికి చెల్లించాలి. భవన నిర్మాణాలు అర్థాంతరంగా నిలిచి పోవడంతో కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ల నిర్మాణాలతో మున్సిపాలిటీలు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది. తక్షణమే మార్కెట్ నిర్మాణాలను పూర్తి చేయాలి.

## నేరాల నియంత్రణకు సీసీటీవీలే రక్షణ కవచం

– కమ్మర్‌పల్లి ఎస్సై అనిల్ రెడ్డి



**కమ్మర్‌పల్లి ( ప్రజాజ్యోతి ) మే - 10 :** నేర రహిత సమాజం మరియు మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా ఇనాయత్ నగర్ గ్రామంలో శనివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై శ్రీ జి. అనిల్ రెడ్డి గారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, ప్రజలకు కీలక సూచనలు చేశారు. సీసీటీవీ కెమెరాలు పోలీసులకు మూడవ కన్నులా పనిచేస్తాయని, నేరస్తులను పట్టుకోవడంలో ఇవి అత్యంత కీలమని ఎస్సై పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లు, దుకాణాల వద్ద కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. గంజాయి వంటి వ్యసనాల వల్ల జీవితాలు చిన్నాభిన్నం అవుతాయని హెచ్చరించారు. గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలు జరిగినా, డ్రగ్స్ విక్రయాలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, స్థానిక యువత మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొని, పోలీసు యంత్రాంగానికి పూర్తి సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## ఘనంగా అలివేలు మంగమ్మ 13వ వార్షికోత్సవం









**ప్రజా జ్యోతి బోధన్ మే.10..** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఆచనపల్లి ఒకటో వార్డులో అలివేలు మంగమ్మ కళ్యాణం మహోత్సవం భాజా భజంత్రీలతో అంగరంగ వైభవంగా కళ్యాణం తెరిపించారు ఇట్టి కళ్యాణానికి ఆలయ కమిటీ ముఖ్య దాతలు సాంబిరెడ్డి వార్డు కౌన్సిలర్ లక్ష్మీ రామ్మూర్తి రామకృష్ణ చింటు శ్రీకాంత్ రెడ్డి సుబ్బిరెడ్డి ఆచన్పల్లి గ్రామ కమిటీ సభ్యులందరూ కలిసి అలివేలు మంగమ్మ 13వ వార్షికోత్సవం చాలా అంగరంగ వైభవంగా జరిపించారు అమ్మవారి కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది ఇట్టి అన్నదాన కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి అన్న ప్రసాద్ స్వీకరించడం జరిగింది

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నవీపేట్: (ప్రజా జ్యోతి)** బినోల సొసైటీ పరిధిలోని శాఖాపూర్ గ్రామంలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని బినోల సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మండ్లు ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మండ్లు మాట్లాడుతూ రైతులు తాము పండించిన మక్కలను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ద్వారా క్వింటాల్ కు 2400/ రూపాయలను, పొందగలరు,అలాగే రైతులు తమ మక్కల యొక్క తేమశాతం14% మించకూడదని అలాగే ఎకరాకు 26 కింటల్లా50 కిలోలు మాత్రమే ప్రభుత్వం కోనుగోలు చేస్తుందన్నారు,రైతులు ఇది గమనించాలని అన్నారు. బినోల సొసైటీ పరిధిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేయించిన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి సొసైటీ తరఫున మరియు రైతుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో చైర్మన్ మగ్గరి హన్మండ్లు, లింగాపూర్ సర్పంచ్ దూడల శ్యామల బాల్ రాజ్ గౌడ్, మరియు లింగాపూర్ డైరెక్టర్ బాలుచందర్ గౌడ్,ఉప సర్పంచ్ ఒడ్డేన్న, మరియ సీఈఓ రమేష్, మేహన్, మోగులయ్య, పోతన్న, దేవన్న, రాజేశ్వర్, దర్మన్న, సాయిలు రైతులు పాల్గొనడం జరిగింది.

## నేటి నుండి వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

– మే11 నుండి 25 వరకు వేసవి శిక్షణ శిబిరం మోడల్ పాఠశాలలో ప్రారంభం

– ప్రతిరోజు ఉదయం 08 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు

– కళాశాల ప్రిన్సిపల్ రాజారెడ్డి వెల్లడి



**సదాశివనగర్, మే 10 (ప్రజాజ్యోతి)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ ఆదర్శ పాఠశాల సదాశివనగర్ లో వేసవి శిక్షణ శిబిరం సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ రాజారెడ్డి. ఒక ప్రకటనలో తెలిపారు. ప్రిన్సిపల్ రాజారెడ్డి. మాట్లాడుతూ సమ్మర్ శిక్షణ శిబిరం మే 11 నుండి 25 మే 2026 వరకు ఉదయం 8:00 నుంచి 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది కావున సదాశివనగర్ మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ సమ్మర్ క్యాంపులో పాల్గొనాల్సిందిగ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రాజారెడ్డి. ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో 100 మంది విద్యార్థులకు మాత్రమే అవకాశం కలదు పాల్గొనదల్చుకున్న విద్యార్థులు తమ వెంబడి ఒక ప్లేటు, వాటర్ బాటిల్ నోట్బుక్ మరియు పెన్ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ వెంట తీసుకొని రావాలి అన్నారు. సమ్మర్ క్యాంపులో పాల్గొనే విద్యార్థులకు అల్పాహారం అందించడం జరుగుతుంది రవాణా సౌకర్యం మాత్రం తల్లిదండ్రులు దగ్గరుండి పాఠశాల వద్దకు పంపి క్యాంపు పూర్తి అయిన వెంటనే తీసుకెళ్లాలని అన్నారు.

### తెలంగాణ రాష్ట్రంలో నూతన జాతీయ

## విద్యా విధానన్నీ అమలు చేయడం సరికాదు

– ఇంటర్మీడియట్ వ్యవస్థను రద్దు చేసే యోచనను విరమించుకోవాలి – ఎస్ఎఫ్ఐ డిమాండ్



**నిజామాబాద్ అర్బన్ ప్రజాజ్యోతి మే 10** రాష్ట్రంలో దశాబ్దాలుగా విద్యా వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న ఇంటర్మీడియట్ వ్యవస్థను రద్దు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేయడాన్ని నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిజామాబాద్ జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ నిర్ణయం విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడమేనని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విఘ్నేష్ ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విఘ్నేష్ మాట్లాడుతూ.. విద్యా రంగంలో సంస్కరణల పేరుతో ఇంటర్మీడియట్ బోర్డును నిర్వీర్యం చేయడం సరికాదని అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు, పేద విద్యార్థులకు ఉన్నత విద్యా ప్రవేశానికి ఇంటర్మీడియట్ దశ ఎంతో కీలకం. సరైన ప్రత్యామ్నాయం చూపకుండా, విద్యావేత్తలతో చర్చించకుండా ఏకపక్షంగా ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం విద్యా వ్యవస్థను గందరగోళానికి గురిచేస్తుందని ఆయన హెచ్చరించారు. అశాస్త్రీయ నిర్ణయాలు ఆపాలివిద్యార్థులకు నష్టం కలిగించేలా ఇంటర్ వ్యవస్థ రద్దు ఆలోచనను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలి. ప్రభుత్వ కాలేజీల బలోపేతం ఉన్న వ్యవస్థను రద్దు చేయడం కంటే, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలి. విద్యార్థి వ్యతిరేక విధానాలు విడనాడాలి కార్పొరేట్ శక్తులకు మేలు చేసేలా కాకుండా, సామాన్య విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలి. ఇంటర్ వ్యవస్థను రద్దు చేసే ప్రయత్నాలను ప్రభుత్వం మానుకోకపోతే, విద్యార్థి లోకాన్ని ఏకం చేసి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

### బోధన్ గవర్నమెంట్ హైస్కూల్లో ఆరో తరగతి నుండి

## పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు సమ్మర్ క్యాంప్

**ప్రజా జ్యోతి బోధన్. మే 10..** నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాల లో చదువుతున్నటువంటి ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ గవర్నమెంట్ హైస్కూల్ జేసీ బోధన్ నందు నిర్వహించబడుతుందని శ్రీ పి బాల చంద్రం +ఎవీ +ఋ జీజ దీూణనాూచీ గారు తెలియజేయడం జరిగినది ఇందులో మ్యూజిక్ డ్యాన్స్ డ్రాయింగ్ యోగా లేదా కరాటే నేర్పించడం జరుగుతుందని అలాగే ప్రతి ఈవెంట్ ఒక గంట సేపు ఉంటుందని ఇది ఈనెల 11వ తారీకు నుండి 25 తారీకు వరకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందని తెలియజేశారు. అలాగే విద్యార్థులకు స్నాక్స్ అందజేస్తారని తెలియజేశారు. ఇట్టి అవకాశాన్ని బోధన్ మండలంలోని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఇట్టి సమ్మర్ క్యాంప్ లో పాల్గొనే విద్యార్థులు రేపటినుండి గవర్నమెంట్ హై స్కూల్ జీజ దీశీఎష్టుఅ లో తమ వివరాలను ఉదయం 8 గంటల నుండి నమోదు చేసుకోవాలని, ప్రధానోపాధ్యాయులు హై స్కూల్ జేసీ బోధన్ గారు మరియు మండల విద్యాధికారి నాగయ్య గారు తెలియజేశారు.

### పలు గ్రామాల్లో మక్కల

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

– అడ్లూర్ ఎల్లారెడ్డి సొసైటీలో కొనుగోలు కేంద్రలు ప్రారంభించిన చైర్మన్ మర్రి సదాశివరెడ్డి





**సదాశివనగర్, మే 10 (ప్రజాజ్యోతి)** అడ్లూర్ ఎల్లారెడ్డి సొసైటీ ఆధ్వర్యంలో మర్కల్,కుప్రియాల్ గ్రామాలలో సొసైటీ చైర్మన్ మర్రి సదాశివరెడ్డి. మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగింది. సదాశివరెడ్డి మాట్లాడుతూ దళారుల చేత మోసపోకుండా ప్రభుత్వము ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే అమ్మకాలు చేపట్టాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మర్కల్ సర్పంచ్ ప్రియాంక–సుభాష్ రెడ్డి. కుప్రియాల్ సర్పంచ్ రాజమణి–సాయిలు సిడిసి చైర్మన్ ఈర్షదొద్దిన్. ఏం సి చైర్మన్ సంగయ్య నాయక్. ఉప సర్పంచులు, సొసైటీ పాలకవర్గం సభ్యులు బత్తుల రాములు. లక్ష్మా గౌడ్. భాస్కర్. కృష్ణారెడ్డి. గంగామణి. మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిరెడ్డి, సీనియర్ నాయకులు లింగా గౌడ్, రైతులు వార్డు మెంబర్లు, సొసైటీ కార్యదర్శి లింగం, సొసైటీ సిబ్బంది బైరేష్. పాల్గొన్నారు.

## మోదీ సభకు తరలిన బీజేపీ శ్రేణులు

– జెండా ఊపి ప్రారంభించిన జిల్లా అధ్యక్షుడు



**నాగిరెడ్డిపేట్, మే10(ప్రజాజ్యోతి):** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఆదివారం జరిగిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభకు నాగిరెడ్డిపేట మండలం నుండి బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీసంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మండల కేంద్రంలో పార్టీ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నరాజులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి సుమారు 8వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి అలాగే బిజెపి కార్యకర్తలలో ఉత్సాహాన్ని నింపడానికి నరేంద్ర మోడీ గారు హైదరాబాదుకు వచ్చారాని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి నరేంద్ర మోధీ సహకారం ద్వారానే జరుగుతుందని గ్రామపంచాయతీలకు వస్తున్నటువంటి నిధులలో 90 శాతం వాట కేంద్ర ప్రభుత్వానిదేననీ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కాలం చెల్లిందని, అన్ని అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసారని ఏద్దేవా చేసారు. ప్రధాని మోదీ పాలనపై ప్రజలకు ఉన్న అచంచలమైన నమ్మకం నేడు కార్యకర్తల ఉత్సాహంలో కనిపిస్తోందని అన్నారు. పశ్చిమ బెంగాల్ లో జరిగినట్టే తెలంగాణలో కూడా రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు,నాగిరెడ్డిపేట్ బీజేపీ పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్,హన్మాండ్లు, సీనియర్ నాయకులు బోయిని బాలయ్య,రాజిరెడ్డి, వెంకట్ రెడ్డి, భాస్కర్ గణేష్, విష్ణువర్ధన్, సాయిలు, రాజా, గంగాధర్, సత్యనారాయణ, గోపాల్, అనిల్ రెడ్డి, మల్లేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామంలో సీసీ కెమెరాలు

## తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి

– ఎస్సై సాయన్న



**రుద్రూర్, మే 10 (ప్రజా జ్యోతి) :** "మన ఊరు -- మన భద్రత, మన బాధ్యత" కార్యక్రమంలో భాగంగా రుద్రూర్ మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన సమావేశం నిర్వహించారు. గ్రామ భద్రతలో సీసీ కెమెరాల ప్రాధాన్యాన్ని రుద్రూర్ ఎస్సై సాయన్న వివరించారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ద్వారా నేరాల నియంత్రణతో పాటు ప్రజల్లో భద్రతాభావం పెరుగుతుందన్నారు. అదేవిధంగా రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యా వారోత్సవాల్లో భాగంగా

## విద్యార్థులకు సమ్మర్ క్యాంప్




**( ప్రజా జ్యోతి,నందిపేట్ )** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో భాగంగా సోమవారం నుంచి సమ్మర్ క్యాంప్ ప్రారంభం కానుందని నందిపేట్ ఎంఈవో అవధూత్ గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ్రామీూఎ=× మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నందిపేట్‌లో మే 11 నుంచి 25 వరకు ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు క్యాంప్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల 6వ నుంచి 9వ తరగతి విద్యార్థుల కోసం నిర్వహించే ఈ శిక్షణ శిబిరంలో విద్యార్థుల ప్రతిభాభివృద్ధికి ఉపయోగపడే పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

### మండల యువజన

## అధ్యక్షుడిగా మల్లుగారీ మహేష్

**బీబీపేట్ ప్రజాజ్యోతి మే 10** బీబీపేట మండల నూతన మండల యువజన అధ్యక్షుడు గా మల్లుగారి మహేష్ ను ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదివారం రోజున ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువత గల్లాన్ని వినిపించ డానికి నియమించినట్లు ఆయన తెలిపారు. ఎన్నికైన మల్లు గారి మహేష్ మాట్లాడుతూ మండలం లోని యువత కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షించేలా తను సేవలను చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియ చేశారు. తను పార్టీకి చేసిన సేవలను గుర్తించి తనపై నమ్మకం ఉంచి ఇట్టి పదవిని మళ్లీ నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులకు ధన్యవాదాలు తెలియజేశారు.



## గర్గుల్ గ్రామంలో మన ఊరు ఫౌండేషన్ సేవా కార్యక్రమం ఆదర్శనీయం

– బాధిత కుటుంబానికి రూ.6 వేల నగదు, 50 కేజీల బియ్యం అందజేత – "సేవ మా లక్ష్యం సాయం మా ధర్మం" నినాదంతో ముందుకు సాగుతున్న యువత



**కామారెడ్డి రూరల్, మే 10 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలంలోని గర్గుల్ గ్రామంలో మన ఊరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమం గ్రామ ప్రజల ప్రశంసలు అందుకుంది. గ్రామానికి చెందిన కమ్మరి సత్తమ్మ ఇటీవల మృతిచెందడంతో వారి కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని తెలుసుకున్న మన ఊరు ఫౌండేషన్ సభ్యులు వెంటనే స్పందించి మానవత్వాన్ని చాటుకున్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పడంతో పాటు నగదు సహాయం, బియ్యం అందజేసి తమ సేవాభావాన్ని మరోసారి నిరూపించారు. "సేవ మా లక్ష్యం -- సాయం మా ధర్మం" అనే నినాదంతో ముందుకు సాగుతున్న మన ఊరు ఫౌండేషన్ గ్రామాల్లో అవసరమైన చోట సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. గ్రామంలో ఎవరికైనా కష్టాలు వచ్చినప్పుడు ముందుండి స్పందించడం ఫౌండేషన్ ప్రత్యేకతగా నిలుస్తోందని గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ తమకు చేతనైనంత మేర సహాయం చేస్తే ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు అండగా నిలవవచ్చని తెలిపారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పడం, వారికి తోడుగా నిలవడం నిజమైన మానవత్వమని పేర్కొన్నారు. కమ్మరి సత్తమ్మ కుటుంబ పరిస్థితిని తెలుసుకుని వెంటనే స్పందించి సహాయం అందించామని, తాము అందిస్తున్న ఈ చిన్న సహాయం కుటుంబానికి కొంత భరోసా కలిగిస్తుందని ఆశిస్తున్నామని చెప్పారు. మన ఊరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొత్తం రూ.6,000 నగదు సహాయం మరియు 50 కేజీల బియ్యాన్ని గ్రామ పెద్దల సమక్షంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురవుతూ ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి క్లిష్ట సమయంలో తమకు అండగా నిలవడం ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమంలో చింత మారాజు వీరాచారి, డి. ప్రభాకర్, చింతల రవితేజ గౌడ్, కొలిమి భీమ్ రెడ్డి, శ్యామ్ ప్రకాశ్, కలిగోట శ్రీకాంత్, లింగ రెడ్డి, కమ్మరి సిద్ధిరాములు తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు "మన ఊరు -- మన ఫౌండేషన్", "సహాయం చేయండి -- సమాజాన్ని నిలబెట్టండి", "సేవా భావం మన ఊరు -- మన బాధ్యత" అనే సందేశాలను గ్రామ ప్రజలకు అందించారు. గ్రామాల్లో సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ యువత సేవా కార్యక్రమాల్లో ముందుండి పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధితో పాటు మానవతా విలువలను కాపాడే విధంగా మన ఊరు ఫౌండేషన్ పనిచేస్తోందని కొనియాడారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. మరోవైపు గ్రామంలో ఈ సేవా కార్యక్రమం చర్చనీయాంశంగా మారింది. బాధలో ఉన్న కుటుంబానికి యువకులు కలిసి సహాయం చేయడం గ్రామ ప్రజల్లో సేవా స్ఫూర్తిని పెంచిందని పలువురు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని గ్రామస్థులు ఆకాంక్షించారు.

# బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలి

– అయన కుమారుని అరెస్ట్ చేయాలి – మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి డిమాండ్




**మెదక్ (ప్రజాజ్యోతి ) మే 10 :** బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైన నేపథ్యంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను వెంటనే కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ. మదర్స్ డే రోజున హైదరాబాద్‌కు వస్తున్న ప్రధాని మోదీ, మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై సమాధానం చెప్పాలని అన్నారు. మోడీ ప్రసంగం ప్రారంభించక ముందే బండి సంజయ్‌ను పదవి నుంచి తొలగించాలని, లేనిపక్షంలో ప్రజలు ప్రధాని మాటలను పట్టించుకోరని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, రేవంత్ రెడ్డి హోంమంత్రిగా పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ఒక మైనర్ బాలిక ఎఫ్ఐఆర్ నమోదు కోసం గంటల తరబడి పోలీస్ స్టేషన్‌లో వేచి ఉండాల్సి రావడం పోలీసుల వైఫల్యానికి నిదర్శనమన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుపై పార్లమెంట్‌లో గొప్పలు చెప్పుకున్న ప్రధాని మోదీ, మహిళలపై జరుగుతున్న నేరాల విషయంలో మాత్రం మౌనం వహిస్తున్నారని విమర్శించారు. బండి సంజయ్ కుమారుడిపై ఆరోపణలు ఉన్నప్పటికీ చర్యలు తీసుకోకపోవడం వల్ల కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలు బయటపడ్డాయని అన్నారు. బాధిత బాలికకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపు తప్పాయని విమర్శించారు. బండి సంజయ్ కుమారుడిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు ఉపయోగపడే ఒక్క మాట కూడా బండి సంజయ్ మాట్లాడలేదని, రేవంత్ రెడ్డి ఆయనను కాపాడుతున్నారని ఆరోపించారు. తెలంగాణపై ప్రధాని మోదీకి ప్రేమ లేదని, విభజన హామీలు ఇంకా అమలు కాలేదని విమర్శించారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ

– గ్రామ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు



**కొల్చారం, మే 10,(ప్రజాజ్యోతి ):** కొల్చారం మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో సర్ధన మల్లమ్మ యాదగిరిలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో ఆదివారం గ్రామ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు గ్రామస్థులతో కలిసి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గుపోసి, భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబాజీ రావ్, దత్తు రావ్,టేక్మాల్ మల్లప్ప, టేక్మాల్ సిద్దప్ప, రామయ్య, సత్యయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

– బొల్లారం డివిజన్'కు 18 కోట్ల నిధులు కేటాయించడంపై నాయకుల హర్షం



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** బొల్లారం డివిజన్ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం 18 కోట్లు నిధులు కేటాయించిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు వి.చంద్రారెడ్డి, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక జ్యోతి థియేటర్ వద్ద పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి'కి, జిల్లా మంత్రులకు, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ కు, డివిజన్ ప్రజల తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. జై కాంగ్రెస్, జై జై కాంగ్రెస్ నినాదాలతో బొల్లారం దద్దరిల్లిపోయింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు గోపాలమ్మ, నర్సింహారాజు, స్థానిక నాయకులు సంపత్ రెడ్డి, రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు, రాజ్ గోపాల్, యువజన నాయకులు బషీర్, పటాన్ చెరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమ్రాన్, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్, చక్రపాణి, శేఖర్, లక్కన్ సింగ్, దిగంబర్, నవీన్, సిద్ధి వినాయక కమిటీ సభ్యులు, ఆటో యూనియన్ నాయకులు, కార్మికులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశ ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు

– మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విట్టల్




**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ పై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మోడీని ఉగ్రవాది అనే పేరుతో అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విట్టల్ అన్నారు. బుధవారం పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. భారతదేశాన్ని ప్రపంచంలోనే అత్యున్నత స్థానానికి తీసుకు వెళ్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పై ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మంచిది కాదని అన్నారు. మల్లికార్జున ఖర్గే కు వయసు పెరుగుతున్నప్పటికీ ఇలాంటి మాటలు మాట్లాడడం మంచిది కాదు అన్నారు. వెంటనే ప్రధానమంత్రి పై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించు కోవాలనీ డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషన్ వెంటనే ఇలాంటి వ్యాఖ్యలు చేసిన మల్లికార్జున ఖర్గే పై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు శ్రావణ్ కుమార్. బి జె వై ఎమ్ అధ్యక్షుడు బు గడాల కృష్ణ. నాయకులు వెంకయ్య. అంజయ్య తదితరులు పాల్గొన్నారు..

# మోడీ సభకు తరలిన పేట బిజెపి నాయకులు



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** హైదరాబాదులోని పెరేడ్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభకు పెద్ద శంకరంపేట నుండి బిజెపి నాయకులు ఆదివారం ప్రత్యేక వాహనంలో తరలి వెళ్లారు. మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విట్టల్. మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్. బి జె వై ఎం అధ్యక్షుడు బుగుడాల కృష్ణ.. నాయకులు ధ్రువ. వెంకయ్య అంజయ్య మంగలి కృష్ణ సుకుమార్ శంకర్ రావు . ఆయా గ్రామాలనుండి బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# సేవకు ప్రతిరూపం నర్సులు

**సిద్దిపేట రూరల్,మే 10, (ప్రజాజ్యోతి):** నర్సింగ్ అనేది కేవలం వృత్తి మాత్రమే కాదని, అది మానవత్వంతో కూడిన సేవ అని శుశ్రుత ఆసుపత్రి వ్యవస్థాపకులు డా. మురళీకృష్ణ అన్నారు. అంతర్జాతీయ నర్సింగ్ డే సందర్భంగా శుశ్రుత ఆసుపత్రిలో నర్సింగ్ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోగుల ఆరోగ్య పరిరక్షణలో నర్సుల సేవలు అమూల్యమన్నారు. నర్సింగ్ అనేది కేవలం వృత్తి మాత్రమే కాదని, అది మానవత్వంతో కూడిన సేవ అన్నారు. రోగులకు మందులు అందించడమే కాకుండా, వారికి ధైర్యం చెప్పి మానసికంగా బలాన్నిచ్చే బాధ్యతను కూడా నర్సులు సమర్థంగా నిర్వర్తిస్తున్నారని కొనియాడారు. ఆసుపత్రిలో నర్సింగ్ సిబ్బంది అంకితభావంతో పనిచేస్తూ రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారని అభినందించారు. ప్రతి రోగిని కుటుంబ సభ్యుడిలా భావిస్తూ సేవలందించే నర్సులకు సమాజం ఎప్పటికీ రుణపడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ఆసుపత్రుల ప్రతినిధులతో పాటు డా. శ్రీకాంత్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్యాగ బాబు, నర్సింగ్ సూపరింటెండెంట్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పాలన అంతమే భాజపా లక్ష్యం

– రాబోయేది మోడీ రాజ్యమే – మండల అధ్యక్షులు హరీష్ – మోడీ సభకు కదిలిన కమలం శ్రేణులు








**కొల్చారం (ప్రజాజ్యోతి) మే 10 :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ నిర్వహిస్తున్న చలో పరేడ్ గ్రౌండ్ బహిరంగ సభకు ఆదివారం ముఖ్య అతిథిగా నరేంద్ర మోడీ విచ్చేస్తున్నారు ఈ కార్యక్రమానికి కొల్చారం మండలం నుంచి పెద్ద ఎత్తున సభకు వివిధ గ్రామాల నుంచి స్వచ్ఛందంగా మండల అధ్యక్షులు హరీష్ ఆధ్వర్యంలో బయలుదేరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు హరీష్ మాట్లాడుతూ ఈ సభ తెలంగాణలో బిజెపి శకం ఆరంభించడానికి ఉపయోగపడుతుందని అలాగే నరేంద్ర మోడీ 9 వేల కోట్లతో తెలంగాణని అభివృద్ధి చేయటానికి తెలంగాణకు వచ్చారని అలాగే గ్రామపంచాయ తీలకు 15 ఆర్థిక సంఘం నుంచి నిధులను విడుదల చేసి సర్పంచులకు మరియు గ్రామాలకు తోడ్పాటు అందించి తెలంగాణలో ఉన్న గ్రామ అభివృద్ధికి నరేంద్ర మోడీ సహకారం చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో ప్రతి మారుమూల పల్లెలో కూడా కేవలం కేంద్ర ప్రభుత్వ నిధులతో మాత్రమే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ అవినీతిమయమైన కాంగ్రెస్ పాలన బిజెపి పార్టీ అంతమొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ బూత్ అధ్యక్షులు కృష్ణ, కిష్టాపూర్ బూత్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, చిన్నఘనపూర్ బూత్ అధ్యక్షులు మంద మహేశ్, మాందాపూర్ బూత్ అధ్యక్షులు శేఖర్ , రంగంపేట బూత్ అధ్యక్షులు పోచేందర్, గంగ రాజు, సాయి యెనిగండ్ల బూత్ అధ్యక్షులు శ్రీశైలం, కొల్చారం బూత్ అధ్యక్షులు సంతోష్ , మండల ప్రధాన కార్యదర్శులు గిరి , రవికాంత్ మండల సీనియర్ నాయకులు కల్లు వెంకన్న, హర్షవర్ధన్ రెడ్డి, దుర్గా ప్రసాద్ గౌడ, శివలాల్, నర్సింగ్ , రావు యువనాయకులు శశివర్ధన్, సాయి కృష్ణ నరేష్ ,కిరణ్ ,కిషన్ పెంటయ్య ,సాయి, మల్లేష్ లాల్ సింగ్, శివ లాల్ సంతోష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం రైతన్నలకు శాపం

– వడ్లు తరలించడంలో అధికారుల అలసత్వం – రైతన్నల ఆగ్రహం

**ములుగు, మే10 (ప్రజా జ్యోతి)** ఆరుగాలం కష్టపడి పెట్టుబడులు పెట్టి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే తీసుకోవడానికి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అధికారుల నిర్లక్ష్యానికి రైతన్నలు లబోదిబోమంటున్నారు. ఆకాశంలో మబ్బులు,ఈదురు గాలుల తో కూడిన వర్షాలు రైతన్నల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి, మండల పరిధిలోని తునికి బొల్లారం సమీపంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో వరి కోతలు కోసి వడ్లు తీసుకువచ్చి ఆరబెట్టి 20 రోజులు అవుతున్న ఇప్పటివరకు ఒక్క లోడు వడ్లను తీసుకెళ్తున్నారని,మిగతా వడ్లను కూడా తొందరగా తీసుకువెళ్లాలని అధికారులను అడిగిన స్పందన కరువైందని కనీసం కనికరించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు,వెంటనే లేబర్ లను తీసుకువచ్చి తొందరగా కాంటావేసి ఇక్కడి నుండి తరలించాలని అప్పుడే తృప్తిగా ఉంటుందంటున్నారు. వడ్లు నింపడానికి లేబరు లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో అధికారులు నిర్లక్ష్యం చేసిన నాయకులు అధికారులను ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇచ్చి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గన్ని బ్యాగులు, లేబరు, వాహనాలను సమకూర్చి ఎప్పటికప్పుడు తీసుకువెళ్లే వారని, ఇప్పుడు ఆ పరిస్థితి కనపడకపోవడం బాధ కలిగిస్తుందని అంటున్నారు. కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ధాన్యాన్ని వెంట వెంటనే తీసుకు వెళ్లే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# పెళ్లైన నెలకే విషాదం

– భార్య ఆత్మహత్య తట్టుకోలేక భర్త కూడా బలవన్మరణం

– కొమురవెల్లి మండలంలో హృదయ విదారక ఘటన





**కొమురవెల్లి, మే 01 (ప్రజా జ్యోతి):–** కొమురవెల్లి మండల కేంద్రంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ప్రేమించి పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్న యువ దంపతులు నెల రోజులు గడవకముందే ఆత్మహత్యలకు పాల్పడడం స్థానికంగా కలకలం రేపింది. మండల కేంద్రానికి చెందిన దేశెట్టి వినయ్ మరియు కొండపాక మండల కేంద్రానికి చెందిన అంజలి ని కొంతకాలంగా ప్రేమించుకొని ఇటీవల కుటుంబ సభ్యులను ఒప్పించి వివాహం చేసుకున్నారు. అయితే పెళ్లై నెల రోజులు కూడా గడవకముందే ఈ దారుణం చోటుచేసుకోవడం అందరినీ విషాదంలో ముంచెత్తింది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, అంజలి తన అమ్మగారి ఇంటికి వెళ్లి వస్తానని చెప్పి ఇంట్లోనే ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఆత్మహత్య చేసుకునే ముందు భర్త వినయ్‌కు ఫోన్ చేసి "నేను చనిపోతున్నాను" అని చెప్పినట్లు సమాచారం. ఆ సమయంలో హైదరాబాద్‌లో ఉన్న వినయ్ వెంటనే ఆమెను ఆపేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. భార్య మృతిని తట్టుకోలేకపోయిన వినయ్ హైదరాబాద్ నుంచి స్వగ్రామానికి వస్తున్న క్రమంలో రమ్మంగూడ గ్రామ శివారులో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనతో ఇరు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలాలకు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యువ దంపతుల మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఘనంగా పోచమ్మ తల్లి ఆలయ పదవ వార్షికోత్సవం




**మిరుదొడ్డి, మే 10, (ప్రజా జ్యోతి ) :** మండల కేంద్రంలోని శ్రీ పోచమ్మ తల్లి ఆలయంలో ఆదివారం పదవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాదిగ చైతన్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. విఠల చంద్రశేఖర శర్మ వైదిక నిర్వహణలో అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, బిల్వపత్ర అర్చన, పుష్పార్చన, నారికేళార్చన తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం అమ్మవారిని వివిధ రకాల పూలతో అందంగా అలంకరించి మహామంగళహారతి ఇచ్చారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు పూజల్లో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో భక్తిమయ వాతావరణం నెలకొంది.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



**చిన్నకోడూరు, మే10,(ప్రజాజ్యోతి);–** ఇటీవల మండల కేంద్రంలో ఆయా కారణాల తో మృతి చెందిన మృతుల కుటుంబాలకు వంగ రాజేశ్వర్ రెడ్డి ఆర్థిక సాయం అందించారు. కుండె తిరుపతి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించి బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. కష్టం వచ్చినప్పుడు తన బాధ్యత అని, బాధిత కుటుంబాలకు ఎప్పుడు అండగా ఉంటామన్నారు. బట్టు వంశీ కృష్ణ,మహేష్, శ్రీను తదితరులున్నారు.

# నిరుపేదల స్వప్నం ఇందిరమ్మ ఇండ్లు

దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**తొగుట, మే 10(ప్రజాజ్యోతి):** గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా వేల సంఖ్యలో ఇండ్లు మంజూరు చేసి నిరుపేదల స్వప్నాన్ని సాకారం చేస్తున్నామని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఆదివారం తొగుట మండలం బండారుపల్లి గ్రామానికి చెందిన జంకని అమరేందర్ ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశం చేసుకొన్న లబ్ధిదారు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల స్వప్నాలను సాకారం చేయడంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కీలక పాత్ర పోషిస్తోందని, ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలన్న లక్ష్యంతో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పేదల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరుస్తాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం సృష్టించి ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టిందని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఓవైపు గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. గ్రామంలోని లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఇల్లు కల సాకారం చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి, చెరుకు శ్రీనివాస్ రెడ్డికి, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, నాయకులు కొండల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, భరత్ తేజ, కుంభం బాల్ రెడ్డి, గంటా రవి, నర్సింహా రెడ్డి, వెంకట్ రెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాలు




**కొడంగల్ మే 10 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం ఆదేశించిన "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా, ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల ప్రవేశాల్ని మెరుగు పరచడం, సంస్థాగత అభివృద్ధి, విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ సన్నద్ధత, సామాజిక భాగస్వామ్యం వంటి సమున్నత లక్ష్యాలతో ఈ నెల 11 నుండి 17వ తేదీ వరకు విద్యా వారోత్సవాలు నిర్వహించనున్నామని ప్రిన్సిపాల్ డా. బి.శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు కార్యక్రమ ప్రారంభం మరియు అవగాహన కార్యక్రమాలు, రెండవ రోజు సంస్థాగత అభివృద్ధి కార్యక్రమాలు, మూడవ రోజు సృజనాత్మక మరియు నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు, నాలుగవ రోజు సిబ్బంది వృత్తి పర అభివృద్ధి కార్యక్రమాలు, 5వ రోజు విద్యార్థి భాగస్వామ్యం, 6వ రోజు పారిశ్రామిక అనుసంధాన కార్యక్రమాలు, చివరి రోజు విజేతలను అభినందించే కార్యక్రమాలు కార్యక్రమ పునః శ్చరణ, నివేదిక సమర్పణ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమ స్ఫూర్తిని ఇనుమడింపజేయాలని కోరారు.

## యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్ అరెస్ట్





**ఉప్పల్, మే 10, ప్రజాజ్యోతి :** మోదీ తెలంగాణ పర్యటన అంటేనే బీజేపీకి భయం పట్టుకుంది! ఆయన రాకను నిరసిస్తారనే వణుకుతో, ప్రజా గొంతుక ఆకారపు అరుణ్ పటేల్ ను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారు.

ప్రశ్నిస్తే అరెస్టులా? : ప్రజల పక్షాన నిలబడి, వారి సమస్యల కోసం పోరాడుతున్న నాయకులను అరెస్ట్ చేస్తారా? ఇది ప్రజాస్వామ్యమా లేక నియంతృత్వమా? మరోవైపు, మైనర్ అమ్మాయిలను వేధించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి సంజయ్ కుమారుడు లాంటి వారికి మాత్రం భారీ బందోబస్తుతో రక్షణ కల్పిస్తారా?

ఇదా మీ నీతి? : తప్పు చేసిన వారికి రక్షణ.. ప్రజల కోసం పోరాడే వారికి సంకెళ్లా? తెలంగాణ సమాజం అంతా గమనిస్తోంది. మీ బీజేపీ అణచివేత ధోరణికి ప్రజలే బుద్ధి చెబుతారు!

## సౌజన్య కాలనీ పార్క్‌లో ఓపెన్ జిమ్ ప్రారంభం

**కాలనీల అభివృద్ధికి నిధుల కొరత లేదన్న ఎమ్మెల్యే శ్రీగణేష్**





**బోయిన్ పల్లి, మే 10.(ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ రాష్ట్ర ప్రభుత్వ నిధులతో బోయిన్‌పల్లిలోని సౌజన్య కాలనీ పార్క్‌లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ఆదివారం స్థానిక కాలనీవాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం, ఫిట్‌నెస్ కోసం ఇలాంటి సదుపాయాలను మరింత అందుబాటులోకి తీసుకురావడమే తన లక్ష్యమని తెలిపారు. కాలనీలు, బస్తీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, అభివృద్ధి పనులకు నిధుల కొరత లేదని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సౌజన్య కాలనీ ప్రెసిడెంట్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, సెక్రటరీ లక్ష్మీ నర్సింహ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

**– నియోజకవర్గం పలు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి నిధులు మంజూరు**
**– రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు**
**– ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్,మే 10, ప్రజా జ్యోతి :** మెడ్చల్ –మల్కాజిగిరి జిల్లాలోని ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పలు ప్రభుత్వ పాఠశాల ల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఉప్పల్‌లోని జెడ్‌పిహెచ్‌ఎస్ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పల్), కుషాయిగూడ, కాప్రా ప్రాంతాల్లోని జెడ్‌పిహెచ్‌ఎస్ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుషాయిగూడ) పాఠశాలల అప్‌గ్రేడేషన్ కోసం 37 కోట్ల రూపాయల నిధులు కేటాయించబడినాయి. ఈ నిధులతో పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, అవసరమైన మౌలిక వసతులు, ఉన్నత తరగతుల (PP, VI, VII, XI, XII) ఏర్పాటు చేయబడనున్నాయి. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ఈ చర్యలు ఎంతో ఉపయోగపడనున్నాయి. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యా రంగ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# జనగణనపై అవగాహన ర్యాలీ నిర్వహణ



**వికారాబాద్ ప్రతినిధి, మే 10 (ప్రజాజ్యోతి) :** జిల్లా కేంద్రంలో ఆదివారం జనగణనపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. బ్లాక్ గ్రౌండ్ నుంచి ఎన్నెపల్లి చౌరస్తా వరకు జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సత్తార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జరగనున్న జనగణనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కోవిడ్ కారణంగా వాయిదా పడిన జనగణన ఈసారి డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వీయగణన విధానం ద్వారా ప్రజలు తమ కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. సోమవారం నుంచి ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారని, వారికి సహకరించాలని సూచించారు. అలాగే, అధికారిక ఐడీ కార్డులు ఉన్న సిబ్బందినే విశ్వసించాలని, అనుమానాస్పద వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు. జనగణన ప్రక్రియలో ప్రతి పౌరుడూ పాల్గొనడం బాధ్యతగా తీసుకోవాలని అధికారులు కోరారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, సిబ్బంది, యువత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ కాలువను పూడ్చేస్తున్నారు

- 150 మీటర్ల పొడవాటి కెనాల్‌కు అడ్డుకట్ట
- పట్టించుకోని ఇరిగేషన్ శాఖ అధికారులు
- కాల్వ పూడ్చడంతో ఇతర రైతులకు ఆటంకం
- 167 రోడ్డులో తవ్విన మట్టి అక్రమంగా తరలించి పూడ్చే యత్నం





**తాండూరు మే 10 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం అల్లాపూర్ గ్రామ శివారులో గల సర్వే నంబర్ 208 ప్రభుత్వ భూమిలోనుంచి ఉన్న భారీ కెనాల్ కాలువను గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పూడ్చేసే యత్నం చేస్తున్నాడు. ఎన్నో దశాబ్దాలుగా వరదనీటి ఉధృతిని తట్టుకునే విధంగా ఉన్న ఆ కాలువను పూర్తిగా పూడ్చివేసి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాడని సమీప రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో వచ్చే వరద నీటి ఉధృతి ప్రవాహం ఇదే కాలువ నుండి అల్లాపూర్ ప్రాజెక్టు అలుగు భాగంలో నుండి వచ్చే వృధా నీరు ప్రవహించే వాగులోకి లింకు కాలువగా ఉందన్నారు. ఇట్టి కాలువను అడ్డుకోవడంతో ప్రధాన రోడ్డు తో పాటు పై భాగంలో ఉన్న పంట పొలాలన్ని పూర్తిగా దెబ్బతింటాయని రైతులు చెప్తున్నారు. ఇట్టి విషయంపై తాండూరు ఇరిగేషన్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు స్పందించి అట్టి కాలువ పూడ్చివేతను అడ్డుకోవాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వ భూమిలో ఉన్న ఆ కాలువ పూడ్చి వేయడంతో రోడ్డుపైకి వచ్చే వరద నీరుతో రాకపోకలు సైతం సాగడం కష్టంగా ఉంటుంది అన్నారు.

### వీహెచ్ ఆమరణ నిరాహారదీక్ష దీక్షకు

# మద్దతుగా నిలిచిన బీసీ బలగం







**– బషీరాబాద్ మండలం బిసి నాయకులు**
**– మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు**
**– కలాల్ నరసింహులు గౌడ్**

**బషీరాబాద్ మే 10 ప్రజా జ్యోతి :** వి,హెచ్, ఆమరణ నిరాహారదీక్ష కు మద్దతుగా జాతీయ ఓబీసీ మేధావుల ఫోరమ్,తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ర్యాలీ, తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు, మాజీ మంత్రి, మాజీ పీసీసీ అధ్యక్షులు,మాజీ రాజ్యసభ సభ్యులు, వి.హనుమంతారావు దేశ వ్యాప్తంగా జరిగే జనాభా లెక్కల్లో కులగణన చేస్తామని బీజేపీ కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చి ఎస్సీ ఎస్టీ,కలామ్ పెట్టి, ఓబీసీ కలామ్ పెట్టకపోవడాన్ని బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఓబీసీలపట్ల వ్యవరించే తీరు బాధాకరమని ఆయన ఆమరణ నిరాహారదీక్ష కు దిగారు,నరేంద్రమోదీ ప్రధానమంత్రి అయిన తరువాత దేశంలో బీసీ పరిస్థితి అధ్వాన్నంగా తయారయింది అని పేర్కొన్నారు, జాతీయ బీసీ మేధావుల ఫోరమ్ చైర్మన్ ఆళ్ల రామ కృష్ణ పూలే మాట్లాడుతు నరేంద్ర మోదీ ప్రభుత్వం బీసీల వ్యతిరేకంగా ప్రవర్తిస్తుంది అని విమర్శించారు, తమిళనాడు తరహాలో బీసీలు తెలుగు రాష్ట్రాల లో రాజకీయాలు చెయ్యాలని, రాజ్యాధికారంలోకి రావాలి అని పిలుపు నిచ్చారు,

తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ వీహెచ్ దీక్షకు మద్దతు తెలుపుతూ బీజేపీ పార్టీ, బీజేపీ ప్రభుత్వ బీసీ వ్యతిరేక విధానాలను తూర్పురాబట్టారు, స్వాతంత్ర్య భారత దేశంలో 79 సం: బీసీలు అన్యాయానికి గురైయ్యారని వాపోయ్యారు, ఇట్టి కార్యక్రమం లో బషీరాబాద్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ లక్ష్మణరావు.కలాల్ నర్సింలు గౌడ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు,

# కిషన్ ప్రసాద్ జ్ఞాపకార్థం బిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్

**– విన్నర్ కు రూ 45000 రన్నర్ కు రూ 25000 – క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్**
**– బిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ మొదటి విజేత – వివిఎస్ చాంపియన్ టీం కెప్టెన్ జంగం వీరయ్య**





**బషీరాబాద్ మే 10 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలో గోసైసేన్ గ్రౌండ్లో ఆదివారం కీ.శే. పి.కిషన్ ప్రసాద్ జ్ఞాపకార్థం బిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ను సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ మా తండ్రి పి కిషన్ ప్రసాద్ జ్ఞాపకార్థం సందర్భంగా క్రికెట్ బిపిఎల్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఈటోర్నమెంట్లో సుమారు మొత్తం 10 జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. విజేత జట్టుకు విన్నర్ ప్రైస్ 45 వేల రూపాయలు, రన్నర్ ప్రైస్ 25 వేలు నగదు బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు క్రీడలు యువతలో క్రమశిక్షణ ఐక్యత పెంపొందిస్తాయని ఆయన అన్నారు. టోర్నమెంట్ మొదటి రోజు విజేత వివిఎస్ చాంపియన్ విన్నర్ టీం జంగం వీరయ్య అల్లపూర్ సర్పంచ్ బిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ మొదటిరోజు వివిఎస్ ఛాంపియన్ వర్సెస్ అర్జున్ వారియర్స్ రెండు జట్లు తలపడగా ఈ రెండు జట్లలో వివిఎస్ ఛాంపియన్ గెలుపొందడం జరిగింది, టీం కెప్టెన్ అల్లాపూర్ సర్పంచ్ జంగం వీరయ్య, టీం స్పాన్సర్ శ్రీను, శివ, రాములు, బస్వరాజ్ రాజ్. వివిఎస్ ఛాంపియన్ గెలుపొందడంతో టీం కెప్టెన్ ఆధ్వర్యంలో బిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ మేనేజ్మెంట్ వారు గెలుపొందిన టీంకు ట్రోఫీని అందజేసి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు జానకి, ఏఎంసి వైస్ డైరెక్టర్ అనుప్, ఆర్ఎంపీ డాక్టర్ నర్సింలు, శ్రీకాంత్ , రాము, నరేష, రియాజ్ షేక్ సైబన్, సంతోష్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్రికెట్ క్రీడాకారులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

### మాతృ దినోత్సవ వేడుకలలో

# పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్







**బోయిన్ పల్లి,మే 10 (ప్రజా జ్యోతి):** మాతృ దినోత్సవం సందర్భంగా వార్డు--3 బాలంరాయిలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని మాతృమూర్తులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన అందరికీ మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ త్యాగానికి, ప్రేమకు ప్రతిరూపమైన అమ్మలందరికీ మనస్ఫూర్తిగా నమస్కరిస్తున్నానని తెలిపారు. కుటుంబ వ్యవస్థను నిలబెట్టేది తల్లులేనని, సమాజ నిర్మాణంలో వారి పాత్ర అమూల్యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సోదరీమణులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పది ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

**మండల విద్యాధికారి ఇందుప్రియ**



**తాండూరు మే 10 ప్రజాజ్యోతి :** 2025 –26 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో పరీక్షలకు హాజరై ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తాండూరు మండల విద్యాధికారి ఇందుప్రియ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గంలోని తాండూర్, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్, మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలలో చదువుకొని ఫెయిల్ అయిన విద్యార్థులకు తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలలో ఈనెల 12 నుండి సప్లమెంటరీ పరీక్షలకు సిద్ధం కావడం కోసం శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇట్టి శిక్షణ తరగతులకు హాజరయ్యే విద్యార్థులు ముందుగానే పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

## ఉచిత మెగా హెల్త్ క్యాంప్

**ముఖ్య అతిథి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**





**ఉప్పల్, మే10, ప్రజాజ్యోతి :** శ్రీరామ నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం అత్యంత ప్రాధాన్యమైనదని, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కాలనీల్లో నివసించే ప్రజలు సులభంగా వైద్య సేవలు పొందేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని సూచించారు. ఈ హెల్త్ క్యాంప్‌లో రక్తపోటు (BP), ర్యాండమ్ బ్లడ్ షుగర్ (GRBS), ఎత్తు & బరువు, ఉష్ణోగ్రత పరీక్షలు, ECG, డెంటల్ చెకప్, కంటి పరీక్షలు మరియు జనరల్ ఫిజీషియన్ సేవలు అందించబడ్డాయి. వైద్య నిపుణులు ప్రజలకు ఆరోగ్య సూచనలు కూడా అందించారు. కార్యక్రమంలో కాలనీ నివాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉచిత వైద్య సేవలను పొందారు. నిర్వాహకులు వైద్య బృందానికి ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు కాలనీ నివాసులు పాల్గొన్నారు.

## మంచినీటి పైపులైటు సమస్యను పరిష్కరించండి

**– ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చిన హెచ్‌ఎంటి నగర్ డివిజన్ రాఘవేంద్ర కాలనీ సంక్షేమ సంఘం**



**ఉప్పల్, మే 10, ప్రజాజ్యోతి :** హెచ్‌ఎంటి నగర్ డివిజన్ శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీలో డ్రైనేజీ పనులు పూర్తయ్యాయి అలాగే సిమెంటు రోడ్ల కొరకు నిధులు మంజూరై పనులు ప్రారంభించడానికి అధికారులు కాంట్రాక్టర్ రెడీగా ఉన్నారు కానీ మంచి నీటి పైప్లైన్లు సుమారు 8 అడుగుల కింద ఉండటం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నాశీ అని తక్షణమే మంచినీటి పైప్లైన్లు కొత్తవి వేయించాలని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేసిన శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సమస్య విన్న వెంటనే ఎమ్మెల్యే జలమండలి జనరల్ మేనేజర్ సంతోష్ తో మాట్లాడి తక్షణమే ప్రతిపాదనలు తయారు చేసి ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలోమక్తల శేఖర్ గౌడ్ సంఘం యాదగిరి శ్రీనివాస్ రెడ్డి వెంకట్ రెడ్డి లింగం యాదవ్ ప్రవీణ్ సాయి జెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ పూరి కమ్యూనిటీ హాల్‌తో ఉచిత (కంటి పరీక్ష)ఐ క్యాంపు

**– నెర్ధం బాలయ్య భాగ్యలక్ష్మి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కళ్లద్దాల పంపిణీ**
**– ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్,మే10, ప్రజాజ్యోతి :** ఉప్పల్ నియోజకవర్గంలో కళ్యాణ పూరి కమిటీ హాల్ లోనేర్ధం బాలయ్య భాగ్యలక్ష్మి ట్రస్ట్ చైర్మన్ నేర్ధం భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో డాక్టర్ మనుష్ గౌడ్ బాలకృష్ణ గౌడ్ (హైదరాబాద్ యూత్ అసెంబ్లీ టీం) సహకారంతో ఉచిత కంటి పరీక్ష అద్దాలు హోమియో పరీక్ష చేసి ఉచిత మందుల 450 మందికి పంపిణీ చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కంటెస్టెడ్ ఎంపీ మల్కాజిగిరి రాగిడి లక్ష్మారెడ్డి కాలనీప్రెసిడెంట్ శివరాంరాజ్ సెక్రటరీ వికాస్ కమిటీ మెంబర్స్ నరేష్ లింగం గౌడ్ బజార్ జగన్ గౌడ్ బాల్రెడ్డి రూకమ్మ మధుసూదన్ రెడ్డి టీజీ గౌడ్ పాపి రెడ్డి శ్రీనివాస్ జల్లిమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కాగ్నిచాంప్ ఇండియా స్కాలర్‌షిప్‌లో పారమిత విద్యార్థిని ఘనత

### రూ.1 లక్ష నగదు బహుమతి కైవసం

కరీంనగర్ టౌన్,మే 10 (ప్రజాజ్యోతి )
కాగ్నిటివ్ స్కోర్ ఏ ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక 'కాగ్నిచాంప్ ఇండియా స్కాలర్‌షిప్ – తెలంగాణ 2026'లో కరీంనగర్‌కు చెందిన పారమిత హెరిటేజ్ స్కూల్ విద్యార్థిని ఎం. యువన రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించి విశేష ప్రతిభ కనబరిచింది.రాష్ట్ర వ్యాప్తంగా 31 జిల్లాల నుంచి మొత్తం 1,12,733 మంది విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. రెండు దశల్లో నిర్వహించిన ఈ పరీక్షలో తొలి



దశలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 100 మందిని తుది దశకు ఎంపిక చేశారు. ఇందులో మిడిల్ స్టేజ్ విభాగంలో ఎనిమిదో తరగతి చదువుతున్న ఎం. యువన మొదటి స్థానం దక్కించుకుంది. హైదరాబాద్‌లోని టి హబ్ వేదికగా నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జయప్రకాశ్ నారాయణ్ చేతుల మీదుగా యువనకు రూ.1 లక్ష నగదు బహుమతి, ప్రశంసా పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచనా సామర్థ్యాన్ని పెంపొందించే విధంగా అందిస్తున్న శిక్షణకు ఈ అవార్డు నిదర్శనమని తెలిపారు.కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, రాకేష్, అనుకర్ రావు, వినోద్ రావు, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంతరావు, ప్రిన్సిపల్ గోపికృష్ణ పరాంకుశం, కోఆర్డినేటర్లు నాగరాజు, రాము తదితరులు పాల్గొని యువనను అభినందించారు.

## మృతుని దహన సంస్కారాలకు ఆర్థిక సాయం

చొప్పదండి, మే 10 ( ప్రజాజ్యోతి):
చొప్పదండి మున్సిపాలిటీ పరిధి 6వ వార్డ్ పాత వెదురుగట్ట డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమీపంలో నివాసం ఉంటున్న కడమంచి రమేష్ (35)అనే యువకుడు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం కొరకు రామకృష్ణ సేవాసమితిని సంప్రదించగా సమితి సభ్యుడు తాటిపెల్లి అజిత్ చంద్ర స్పందించి



రూ.5,000 ఆర్థిక సాయం అందించారు. సమితి సత్సంగ్ వ్యవహారాల ఇంచార్జ్ ఉడుత శంకరయ్య చేతుల మీదుగా మృతుని కుటుంబ సభ్యులకు ఈ సాయం అందించారు. మృతుని కుటుంబానికి దాత ప్రగాఢ సానుభూతి తెలిపి వారికి మనోధైర్యాన్ని ఆ ఈశ్వరుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షులు కొక్కుల కనకయ్య, సభ్యులు పడకంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయం వద్ద 150 మంది భక్తులకుఅన్నదానంతో పాటు స్వీట్ల పంపిణీ.

వేములవాడ,మే,10:ప్రజాజ్యోతి.
వేములవాడ పట్టణంలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతోనిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున రాజన్న ఆలయం వద్ద 150మంది భక్తులకు అన్నార్తులకు అన్నదానంతో పాటు స్వీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా నేడు 100మంది పేదలకు పెళ్ళిరోజు సందర్భంగా అన్నదానానికి తిప్పాపూర్ వాస్తవ్యులు అక్కేపల్లి శ్రీనివాస్ దేవేంద్ర దంపతులు కుటుంబ సభ్యులు, పుట్టినరోజు సందర్భంగా ఈశ్వరగారి కాశినాథ శర్మ రాజమణి దంపతులు,



పెళ్ళిరోజు సందర్భంగా ఈశ్వరగారి ప్రణవ్ శర్మ మీన దంపతులు, కీ.శే.పాడి శ్రీదేవి వర్ధంతి సందర్భంగా వీరి భర్త పాడి ప్రకాష్ రెడ్డి కుటుంబ సభ్యులు కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్కపూట అన్నదానంచేశారు అన్నదానం చేయలనుకునే దాతలు ట్రస్ట్ నంబరు 92469 39388కు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్టుసభ్యులు మధు మహేష్ వొద్యాల వేణు నాగుల చంద్రశేఖర్ సగ్గు రాహుల్ పసుల శ్రీధర్ మఠం శివకుమార్ గొట్టం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ప్రధాని సభకు తరలి వెళ్లిన బిజెపి శ్రేణులు

చొప్పదండి, మే 10 (ప్రజాజ్యోతి):
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభకు ఆదివారం చొప్పదండి పట్టణం నుండి భారీ సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంగా తరలివెళ్లారు. దేశ అభివృద్ధి, జాతీయత, పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న మోదీ మద్దతుగా కార్యకర్తలు నినాదాలతో సభ ప్రాంగణాన్ని కిక్కిరిసేలా చేశారని స్థానిక బిజెపి నాయకులు పేర్కొన్నారు. చొప్పదండి పట్టణ బీజేపీ అధ్యక్షుడు చిల్ల శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని చెప్పారు. మోదీ నాయకత్వంలో దేశం ప్రపంచ స్థాయిలో ముందుకు సాగుతోందని అన్నారు.చొప్పదండి



పట్టణం నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొనడం పార్టీ బలోపేతానికి నిదర్శనమని అన్నారు.
కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ,జిల్లా కౌన్సిల్ సభ్యులు గుండేటి శివశంకర్ ,జిల్లా బీజేవైఎం నాయకులు మంచికట్ల మల్లేష్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి చల్లా అనూష్,ఓబీసీ మోర్చా అధ్యక్షులు అమరగొండ తిరుపతి, ఉపాధ్యక్షులు తాడూరి రామకృష్ణ,అనుకారిసాయి కృష్ణ,యువమోర్చా అధ్యక్షులు గంగు సంపత్, కార్యదర్శిలు కోటగిరి ప్రశాంత్,అర్ధవెల్లి శ్రీనివాస్,కోశాధికారి దండే మహేష్,మహిళా మోర్చా అధ్యక్షురాలు పెంచికల రమాదేవి, సంతోష్ గుప్తా, శివకృష్ణ ,ఎగుర్ల అంజయ్య పాల్గొన్నారు.

# బర "బార్" నిబంధనలు బేఖాతరు

- బొద్దింకలు పారిన... ఫుడ్ పాయిజన్ అయినా పట్టించుకోం...
- అనారోగ్యాలకు స్వాగతం పలుకుతున్న బార్, రెస్టారెంట్లు
- వ్యాపారం సన్నగిల్లితే ఎమ్మార్పీ... లేకుంటే అధిక ధరలు...
- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న బార్ షాపుల యజమానులు
- చోద్యం చూస్తున్న అధికారులు

హుజురాబాద్, మే 10, ప్రజా జ్యోతి : రెస్టారెంట్, దాబాల ఆహారం అంటే లొట్టలేసుకుంటూ తినేస్తుంటాం. కానీ ఆ వంటలు నిమిత్తం నిత్యం వస్తుంటారు. ఆకలి తీర్చుకోవడానికి కొందరు హోటళ్లను ఆశ్రయిస్తే, మరికొందరు ప్రత్యేకంగా రెస్టారెంట్ భోజనం కోసం వస్తుంటారు. ప్రజల ఈ అవసరాన్ని ఆసరాగా చేసుకున్న కొందరు నిర్వాహకులు అపరిశుభ్రమైన ఆహారం అందిస్తూ అనారోగ్యాలకు కారణమవుతున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.



– మసక వెలుతురులో... మాయ

బార్ అండ్ రెస్టారెంట్లలో ఎక్కువగా మసకబారిన లైటింగ్ ఏర్పాటు చేస్తుంటారు. అదే వెలుతురులో వినియోగదారులకు అందించే ఆహార









నాణ్యమైన ఆహార పదార్థాలతో తయారయ్యాయా..? లేక నాసిరకం వస్తువులతో చేశారా..? అనే విషయాన్ని చాలా మంది పట్టించుకోరు. వినియోగదారులకు పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారం అందించాల్సిన హోటల్ యజమానులు కొందరు మాత్రం డబ్బే ధ్యేయంగా నాసిరకం వంట నూనెలు, పుచ్చిపోయిన కూరగాయలతో ఆహారం తయారు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆహార నాణ్యత, హోటళ్ల పరిశుభ్రతపై తరచూ తనిఖీలు నిర్వహించాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండటంతో కొందరు నిర్వాహకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. హుజురాబాద్ పట్టణానికి మండలంలోని పలు గ్రామాలతో పాటు సైదాపూర్, శంకరపట్నం, భీమదేవరపల్లి, కమలాపూర్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాల ప్రజలు వివిధ పనుల

పదార్థాల నాణ్యత స్పష్టంగా కనిపించకుండా పోతుందని పలువురు ఆరోపిస్తున్నారు.



హుజురాబాద్ పట్టణంలో ఉన్న రెండు బార్ అండ్ రెస్టారెంట్లు, ఒక ఎలైట్ బార్‌లోనూ నిబంధనలు పూర్తిగా అమలు కావడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ భారీగా లాభాలు పొందుతున్న నిర్వాహకులు, నాణ్యమైన ఆహారం అందించడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

– బొద్దింకలు పారినా... పట్టించుకోం...

ఇటీవల కొంతమంది యువకులు పట్టణంలోని ఓ బార్‌కు వెళ్లి మద్యం తో పాటు ఆహార పదార్థాలు ఆర్డర్ చేశారు. తింటుండగా ఆహారంపై బొద్దింకలు సంచరిస్తున్నట్లు గుర్తించారు. దీంతో బార్ నిర్వాహకుడిని ప్రశ్నించగా, క్షమాపణ చెప్పాల్సిందిపోయి మద్యం మత్తులో ఉన్న యువకులతోనే వాగ్వాదానికి దిగినట్లు సమాచారం. "మా బార్... మా ఇష్టం... నచ్చితే రండి, లేకుంటే వెళ్లండి" అంటూ నిర్లక్ష్యంగా మాట్లాడినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. గత కొంతకాలంగా ఆ బార్లలో ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ అధికారులు గానీ, యజమానులు గానీ పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు.

– వ్యాపారం తగ్గితే ఎమ్మార్పీ... లేకుంటే అదనపు ధరలు...

బార్, రెస్టారెంట్ నిర్వాహకుల వ్యవహారశైలి కూడా విచిత్రంగానే ఉందని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. వ్యాపారం మందగిస్తే "ఎంఆర్పీకే మద్యం" అంటూ బోర్డులు పెట్టి కస్టమర్లను ఆకర్షిస్తున్నారని, రద్దీ పెరిగిన వెంటనే మళ్లీ అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారని విమర్శిస్తున్నారు.

– చోద్యం చూస్తున్న అధికారులు...

బార్, రెస్టారెంట్ యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పట్టణంలోని ఓ ఎలైట్ బార్, మరో బార్‌లో ఆహార పదార్థాలపై బొద్దింకలు సంచరిస్తున్నాయని పలుమార్లు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోయిందని స్థానికులు చెబుతున్నారు. అధిక ధరలకు మద్యం, ఆహార పదార్థాలు విక్రయిస్తున్న కొందరు నిర్వాహకులు పరిశుభ్రతపై కనీస శ్రద్ధ చూపడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న బార్లు, రెస్టారెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా "మా అనాధ వృద్ధాశ్రమం"లో మాతృ దినోత్సవ వేడుకలు

- ఇంతమంది అమ్మల ప్రేమ పొందడం ఈ జన్మకు దేవుడిచ్చిన గొప్ప వరం
- సర్పంచ్ మల్లు గారి పద్మ ఆశ్రమ నిర్వాహకులు నరసయ్య గౌడ్

గంభీరావుపేట మే 10 (ప్రజా జ్యోతి); గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధాశ్రమంలో ఆదివారం రోజున మాతృ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మా వృద్ధాశ్రమ తల్లులతో ప్రేమానురాగాల మధ్య మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సయ్య గౌడ్ లు వృద్ధాశ్రమంలోని తల్లులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పద్మా మాట్లాడుతూ. ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరూ తల్లిని గౌరవించాలని తల్లి ఉంటే సర్వస్వం ఉన్నట్లేనని ప్రతి తల్లికి అవసాన దశలో ఉన్నప్పుడు అందరూ సేవ చేస్తేనే తల్లి రుణం తీర్చుకున్న వారమవుతామని తల్లికి ఎంత సేవ చేసినా రుణం తీరదని అన్నారు. ఆశ్రమ నిర్వాహకులు నరసయ్య గౌడ్ మాట్లాడుతూ. ప్రేమానురాగాలకు ప్రతిరూపం అమ్మ అమ్మ అంటే ప్రతిరూపంగా సృష్టికి మూలంగా నిలుస్తున్న అమ్మ ఆఖరి శ్వాస వరకు అంటిపె





ట్టుకొని ఉండాలి కానీ కన్నందుకు పెంచి ప్రేమ బంధం పేగు బంధం ప్రోగు చేసి ఆఖరి మజిలీలో అమ్మను ఒంటరిగా మిగల్చవద్దని అన్నారు.
ఈ జన్మకు గొప్ప వరంగా భావిస్తున్నానని మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తల్లులందరికీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కుప్పల మీదనే రైతన్న ప్రాణాలు పోతున్న పట్టించుకున్న నాధుడే కరువు వైనారు..

- ఈ రాబందు కాంగ్రెస్ ప్రభుత్వం పోవాలె.
- రైతుబంధు కేసీఆర్ పాలన మల్ల రావాలె.

ఇల్లంతకుంట మే 10(ప్రజజ్యోతి)
ఆదివారం రోజు మానకొండూర్ మాజీ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రం ముస్కాన్ పేట, గాలి పెల్లి గ్రామాలలో వడ్ల కొనుగోళ్లు కేంద్రాలను నువ్వుల కేంద్రాలను పరిశీలించారు ఈ సందర్భంగా రసమయి బాలకిషన్ మాట్లాడుతూ ప్రభుత్వం సరైన సమయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చయకపోవడంతో పాటు రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్లు పోయేగ తూకం వేయకపోవడంతో పాటు లారీలు రాకపోగా రైతులు ధాన్యాన్ని ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించి నష్టపోతున్నారని అన్నారు.మార్చి చివరి వారంలో వరి కోతలు ప్రారంభమవుతాయని తెలిసినా అధికారులు ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తున్నారు అని అన్నారు._ పండించిన పంట



కొనుగోలు చేసే నాధుడు లేక ధాన్యం కుప్పల మీదనే రైతన్న ప్రాణాలు విడుస్తున్న _దుర్భర పరిస్థితులు మారాలి అని అన్నారు. ఆరుగాలం శ్రమించి, పండించిన పంట కల్లాల్లో, కొనుగోలు కేంద్రాల్లో, మార్కెట్ యార్డుల్లో పెట్టి రైతులు నానాకష్టాలు పడుతున్నారని అన్నారు.
కేసీఆర్ హయాంలో కరోనా ఆపత్కాలంలో కూడా సరిపడా పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతుల పండించిన ప్రతీ గింజను బీఆర్ఎస్ ప్రభుత్వం కొనుగోలు చేసిందని గుర్తుకు చేసారు. ధాన్యం దళారులపాలు కావాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని అన్నారు.కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎటువంటి ఆంక్షలు లేకుండా ప్రతీ గింజను ప్రభుత్వమే కొంటుండె..
ఇప్పుడు పంటలు కొనుగోలు చేయకుండా కాంగ్రెస్ తప్పించుకుంటుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పిట్టల్లా రాలుతున్నా.. ఈ కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టింపు లేదని రైతులు పండించిన ప్రతీ గింజను ఎటువంటి ఆంక్షలు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. వడ్లను రైస్ మిల్లులు తీసుకోవడం లేదు. కొనుగోలు కేంద్రాల్లో తరుగు పెడుతున్నారు. బీ–గ్రేడ్ పేరుతో ఎకరాకు రూ. 700 రైతులు నష్టపోతున్నారు. బస్తాకు కిలో తరుగు, అటు రైస్ మిల్లుల్లో కటింగ్స్.. ఇలా రెండు రకాలుగా రైతులను దోచుకుంటున్నారని అన్నారు సన్న వడ్లకు బోనస్ ఇస్తామని నమ్మించి, తీరా ఇప్పుడు యాసంగి పంటకు బోనస్ లేదని మొండి చేయి చూపారని అన్నారు.. ఒకవైపు బోనస్ ఎగ్గొట్టారు, మరోవైపు బీ–గ్రేడ్, తరుగు పేరుతో రైతులను నిలువునా దగా చేస్తున్నారని అన్నారు. ఈ ప్రభుత్వంలో ఒక రైతు పంట అమ్ముకోవాలంటే.. తేమ చూడ్డానికి వారం, సంచుల కోసం వారం, కాంటాకు వారం, లారీలకు వారం, మిల్లుల్లో దించుకోడానికి వారం అవుతుందన్నారు ..
కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే వ్యవసాయంపై ఉన్న నిర్లక్ష్యాన్ని విడనాడాలి. యూరియాపై ఉన్న బ్యాన్ ను ఎత్తివేసి రైతులకు అందుబాటులో ఉంచాలని అన్నారు.వడ్లతో పాటు సన్ ఫ్లవర్, జొన్నలు, మక్కలు, శనగలు తక్షణమే యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర అందించాలని అన్నారు.
లేకపోతే వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద బి ఆర్ ఎస్ పార్టీ తరఫున గ్రామ గ్రామాన ధర్నాలు చేపడతామని అన్నారు..
ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జెడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, సెస్ డైరెక్టర్ మల్లుగారు రవీందర్ రెడ్డి, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి,ఇల్లంతకుంట మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి, నాయకులు చెరుకుపల్లి రాజిరెడ్డి, ముడుతల వెంకటేశం, కవటం రాములు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బి ఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## అమ్మ ప్రేమే అనంతం... మాతృదినోత్సవ వేడుకలు ఘనంగా

ముస్తాబాద్, మే 10 ( ప్రజా జ్యోతి):
ప్రతి సంవత్సరం మే నెల రెండో ఆదివారం రోజున ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మాతృదినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటారు. సృష్టికి మూలమైన తల్లిని స్మరించుకుంటూ, ఆమె త్యాగం, ప్రేమ, సేవలకు గౌరవం తెలిపే ప్రత్యేక రోజు ఇది. నవమాసాలు మోసి, ప్రాణం పెట్టి పిల్లలను పెంచే అమ్మ ప్రేమకు ఈ ప్రపంచంలో సమానం లేదు. పిల్లల సంతోషమే తన ఆనందంగా భావిస్తూ జీవితాంతం కుటుంబం కోసం అహర్నిశలు శ్రమించే తల్లి సేవలను గుర్తు చేసుకునే రోజు మాతృదినోత్సవం.
ఈ సందర్భంగా చిన్నారుల నుంచి పెద్దల వరకు తమ తల్లులకు శుభాకాంక్షలు తెలుపుతూ, బహుమతులు అందించి ఆనందపరిచారు. "దేవుడు ప్రతి చోట ఉండలేక అమ్మను సృష్టించాడు" అనే మాట తల్లి గొప్పతనాన్ని తెలియజేస్తుంది. అమ్మ ప్రేమలో స్వార్థం ఉండదు. ఆమె చూపే ఆప్యాయత, కరుణ, సహనం, త్యాగం ప్రతి మనిషి జీవితానికి బలంగా నిలుస్తాయి. అమ్మ ఒడిలో దొరికే ఆత్మీయత, భద్రత మరెక్కడా లభించవు. జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినా, ఎంత దూరం వెళ్లినా చివరివరకు మన వెంట నిలిచేది తల్లి ప్రేమ మాత్రమే. అమ్మ ఆశీర్వాదం మన విజయాలకు బాటవేస్తుంది. ప్రపంచంలోని తల్లులందరికీ మాతృదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ పలువురు సామాజికవేత్తలు, ప్రజాప్రతినిధులు సందేశాలు ఇచ్చారు. తల్లిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.





## మాతృదినోత్సవం శుభాకాంక్షలు.

వేములవాడ,మే,10:ప్రజాజ్యోతి.
ప్రతి సంవత్సరం మే నెల రెండో ఆదివారం రోజున అంతర్జాతీయ మాతృదినోత్సవం జరుపుకుంటున్నాము సృష్టికి మూలమైన నిస్వార్థ సేవకు మారుపేరైన అమ్మల త్యాగానికి వారి సేవలకు స్మరించుకుంటూ వారికి గౌరవం అందించే రోజు ఇది ఈరోజున



అమ్మకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రత్యేక బహుమతులు ఇచ్చి సంతోష పరుస్తారు నవ మాసాలు మోసి కంటికి రెప్పలాగా కాపాడే అమ్మకు కృతజ్ఞతలు చెప్పే ప్రత్యేక రోజు అమ్మ ఆత్మీయతను ప్రేమను త్యాగాలను గుర్తించడం కుటుంబంలో అమ్మ పాత్రను గౌరవించడం దేవుడు అన్ని చోట్ల ఉండలేక అమ్మను సృష్టించాడు అమ్మ గొప్పతనాన్ని ఈరోజున స్మరించుకుంటున్నాం నీవు ఎంత వద్దనుకున్నా నీ జీవితాంతం తోడు వచ్చేది తల్లి ప్రేమ ఒక్కటే అమ్మ ప్రేమే జగత్తుకు వెలుగు ఆమె ఆశీర్వాదమే మన విజయానికి బలం ఆకాశాన్ని అమాంతం చేరదీరే హాయి అమ్మ ఒడి సముద్రంలో తనివి తీరా తటిచేతంతా ఆనందం అమ్మ ఒడి మనల్ని మోచే భూమిని సుత్తి వచ్చినంత సంబరం అమ్మ స్పర్శ అగ్నిని సునాయాసంగా సల్లార్చే అణుకువ అమ్మకోపం గుండెలనిండా నింపుకున్న గాలి కడదాకా ఉండే శ్వాస అమ్మ ప్రాణం మనం ఉన్నంత కాలం మనలో ఉండే ఊపిరి బా వోద్వేగపు పంచభూతాల ప్రతీక అమ్మ ప్రపంచంలోని అమ్మలకు గతించిన కాలంలో వర్తమాన కాలంలో భవిష్యత్ కాలంలో అమ్మలకు మాతృ దినోత్సవ శుభాకాంక్షలు

## సైబర్ నేరాలు, వ్యసనాలపై అప్రమత్తంగా ఉండాలి

### సైదాపూర్ కానిస్టేబుల్ బొజ్జరాజు

సైదాపూర్, మే 10 (ప్రజా జ్యోతి)
సైదాపూర్ మండలం ఎలాబోతారం గ్రామంలో ఆదివారం నాడు సైదాపూర్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ బొజ్జరాజు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు, యువతకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలు మరియు తల్లిదండ్రుల బాధ్యతలపై కీలక సూచనలు చేశారు.
ప్రస్తుతం టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా పెరుగు





తున్నాయని, గ్రామ ప్రజలు అపరిచిత వ్యక్తులకు తమ వ్యక్తిగత వివరాలు, ఓటీపీ (OTP)లు చెప్పకూడదని హెచ్చరించారు. ఆశ చూపే మెసేజ్‌లు, లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. యువత మత్తు పానీయాలకు, ఇతర చెడు వ్యసనాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. కష్టపడి చదువుకుని సమాజంలో గౌరవప్రదమైన స్థానంలో నిలవాలని కోరారు. పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు నిరంతరం గమనిస్తూ ఉండాలని సూచించారు. పిల్లల పట్ల అజాగ్రత్తగా ఉండటం వల్ల వారు తప్పుదారి పట్టే అవకాశం ఉందని, వారి స్నేహితులు మరియు అలవాట్లపై దృష్టి సారించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో హోంగార్డ్ జంపయ్య,గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా కానిస్టేబుల్ బొజ్జరాజు తెలిపారు.

## పరేడ్ గ్రౌండ్స్ కుబయలుదేరిన వేములవాడపట్టణ బీజేపీకార్యకర్తలు.

వేములవాడ,మే,10,ప్రజాజ్యోతి.
వేములవాడ పట్టణంలో బీజేపీ కార్యకర్తలు రాపెల్లి శ్రీధర్ ఆధ్వ ర్యంలో హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో జరిగే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సభకు బయలుదేరారు ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ భారత దేశ నరేంద్రుడు మన ప్రధాని నరేంద్రమోడీ తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా9377వేలకోట్ల అభివృద్ధి పనుల శంకుస్థాపనకు హైదరాబాద్ కు విచ్చేస్తున్న సందర్భంగా వేములవాడ నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు బయలుదేరడం జరిగింది అన్నారు మరి రాష్ట్రంలో కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త స్వచ్ఛందంగా ఈరోజు ఈ కార్యక్రమానికి రావడం ఆనందంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వంగల శ్రీనివాస్ మైలారం శ్రీనివాస్ నాయకులు పిన్నింటి హనుమండ్లు వాసము మల్లేశం బిల్ల కృష్ణాహరి రేగుల శ్రీకాంత్ మామిండ్ల లక్ష్మీరాజము మహంకాళి శ్రీనివాస్ మనోజ్ యశ్వంత్ మెరుగు లక్ష్మణ్ బాల శేఖర్ మల్లెపు లక్ష్మణ్ పట్టణ కమిటీ సభ్యులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగింది



### మల్లు భట్టివిక్రమార్క నందిని వివాహ

## వార్షికోత్సవ సందర్భంగ నేరడలో రక్త దాన శిబిరం



**చింతకాని మే10 ప్రజాజ్యోతి ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నందిని విక్రమార్క వివాహ వార్షికోత్సవ సందర్భంగానే నేరడ గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ పుట్టిన రోజును పురస్కరించుకొని నేరడ గ్రామ హైస్కూల్ లో తలసేమియా బాధితుల కోసం సికెల్ సెల్ సొసైటీ వారి సహకారం తో రక్త దాన శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసిన సర్పంచ్ నేతాజీ మాట్లాడుతూ తలసేమియా బాధితులలో బరోసా నింపాల్సిన బాధ్యత అందరి పైన ఉంది అన్నారు ప్రాణాంతక మహమ్మారి తలసేమియాతో పోరాడుతున్న చిన్నారులకు అండగా నిలిచి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు యువత ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు తలసేమియా ఉన్న వారు నెలకు రెండుసార్లు రక్త మార్పిడి చేయించుకోవాల్సి ఉంటుంది అని సామాన్య మధ్య తరగతి వారికి ఇది పెను భారంగా ఉంటుంది అని అన్నారు అందుకే ప్రతి ఒక్కరూ వారికి అండగా నిలబడి బరోసా కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గోపాలరావు,నేరడ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మంకెన నాగేశ్వరరావు ఉపసర్పంచ్ కోట బాలయేసు గ్రామ నాయకులు చెవుల తిరుపతి రావు ,లింగబాబు, గోనుగుంట్ల వెంకన్న .గోగుల ఆది, మట్టా రవి వనం పుల్లారావు,కోట ప్రసాద్ పెరిక ప్రవీణ్, బత్తుల రాధ ,గోగుల వెంకట్రావు వెంకన్న, పెరిక ప్రవీణ్, కోట బిచ్చాలు,చిర్రా వెంకట్ ఆమడల వెంకటేష్.షేక్ సుబానీ సొసైటీ డాక్టర్ మరియు స్టాఫ్ సుమారు 23 మంది కి పైగా రక్తదానం చేసిన యువకులు పాల్గొన్నారు

### నూతన బస్సు సర్వీస్‌ను

## ప్రజలు సద్వినియోగం చేసుకోగలరు

– చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి




**చింతకాని మే10 ప్రజాజ్యోతి** :తెలంగాణ ఉ పముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో.మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు చొరవతో.. చింతకాని మండల ముదిగొండ ప్రజలు బస్ సౌకర్యంతో లేక ఇబ్బందిలో పడుతున్న తరుణంలో అంబటి వెంకటేశ్వరరావు మల్లు భట్టి విక్రమార్క కు తెలియజేయడంతో వారు సానుకూలంగా స్పందించి రేపు అనగా 11-05-2026 అనగా సోమవారం నుంచి ఈ గ్రామాల మీదిగా బస్ సౌకర్యం కల్పించారు. ఖమ్మం నుంచి వయ నాగులవంచ మీదిగా రైల్వే కాలనీ,రాంపురం మీదుగా వయా బోనకల్ చేరుకోనున్నది.మరియు ఖమ్మం,వయా పందిళ్ళపల్లి, కొత్త రోడ్డు మీదుగా మత్కేపల్లి గంధసిరి,మీదిగా ఖమ్మం చేరుకోనున్నది.ఈ పరిసర ప్రాంతాలు ప్రజలుఈ సౌకర్యాలను వినియోగించుకోవాలి.

## విద్యా వారోత్సవాలను విజయవంతం చేయండి

– మండల విద్యాశాఖ అధికారి యన్ రాజేశ్వరరావు



**సత్తుపల్లి మే10(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన, అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి యన్. రాజేశ్వరరావు తెలిపారు. సోమవారం నుండి 17వ తేదీ వరకు విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యా వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. వారోత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుంబూరు నందు సమ్మర్ క్యాంపు ప్రారంభించుటతో మొదలుకొని 17 వరకు పాఠశాలల్లో పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు రెమిడీయల్ క్లాసుల ప్రారంభించుట, బడిబాట కార్యక్రమాలు నిర్వహించుట, పుస్తక ప్రదర్శనలు చేయుట, సర్పంచ్ లకు విద్యా కార్యక్రమాలపై వర్కషాప్, మొదలగు కార్యక్రమాలు నిర్వహించుట జరుగునని తెలిపారు.అన్ని పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచి అందంగా తీర్చిదిద్దాలని కోరారు.ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేటి నుండి 25వ తేదీ వరకు పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుంబూరు నందు మండలంలోని అన్ని పాఠశాలల ఆరో తరగతి నుండి తొమ్మిదవ తరగతి చదివే విద్యార్థులకు ఉదయం 08:00 గంటల నుండి 12:00 గంటల వరకు వేసవి శిబిరం ఏర్పాటు చేయనైనదని తెలిపారు.శిబిరంలో యోగా, ధ్యానం, డ్రాయింగ్, ఇండోర్ గేమ్స్,కంప్యూటర్ విద్య, స్పోకెన్ ఇంగ్లీష్ లాంటి అంశాలను నేర్పడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమానికి హాజరగు విద్యార్థులకు స్నాక్స్ అందజేయడం జరుగుతుందని,తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఈ క్యాంపుకు పంపించి, సద్వినియోగం చేసుకొని వారి మానసిక వికాసానికి దోహదపడగలరని ఎం.ఈ.ఓ తెలియజేశారు.

## ఎమ్మెల్యేకు మాతృదినోత్సవ శుభాకాంక్షలు

– కొత్తూరు పాలకవర్గం



**సత్తుపల్లి మే10(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కు మాతృ దినోత్సవ సందర్భంగా,కొత్తూరు గ్రామపంచాయతీ సర్పంచ్ అయినంపూడి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని తల్లిలా, ప్రేమతో, బాధ్యతలతో సంరక్షిస్తూ, అటు సమాజసేవలను ఇటు కుటుంబ బాధ్యత నిర్వహణలోను అంకిత భావంతో పనిచేస్తూ, అభివృద్ధి తో ముందుకు సాగుతూ, సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందే విధంగా పాలన అందిస్తున్న ఆమెకు భగవంతుడు ఇంకా ఓపిక కలుగజేసి మంచి పరిపాలన అందించాలని, మరెందరకో ఆదర్శంగా నిలవాలని, అభినందనలు తెలియజేశారు.

### ద పీపుల్స్ ఆఫ్ గాడ్ చారిటబుల్ ట్రస్ట్

## మంగళగూడెం వారి ద్వారా ఉచిత భోజనం పంపిణీ

**చింతకాని మే10 ప్రజాజ్యోతి** నిరుపేదలైన వారికి ఒక్క పూట ఆకలి తీర్చే ఉచిత ఆహార పంపిణీ కార్యక్రమం ఖమ్మం ప్రాంతంలో రైల్వే స్టేషన్ పరిసరాల లో జరిగినది. సుమారు 70 మందికి ప్రతి నెల ఈ ట్రస్ట్ ద్వారా నిరుపేదలైన వారికి ఒక్క పూట ఆకలి తీర్చడం జరుగుతుంది.దీనికి సహకరించిన వారు కర్నే జ్యోతి కుమార్ పద్మ తార వారి జ్ఞాపకార్థంగా వారి కుమార్తె ప్రతిభ మరియు వారి మనవడు నీల్ కర్నే అను వారి కుటుంబ సభ్యులు వారి ఆర్థికసహాయమును ఈట్రస్ట్ కు పంపించారు ఈ ఆహార పొట్లాల పంపిణీ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ సాదిన్ని వీరబాబు ఆనంద్ పాల్, ట్రస్ట్ ట్రెజరర్ మాధవి, పున్న రామారావు,పున్న వెంకటలక్ష్మి తోకల వెంకన్న, తోకల నాగరాజు,రుద్ర రేణుక,తోకల లక్ష్మి, సాదిన్ని పద్మమ్మ, లింగనబోయిన స్వాతి మరియు కొందరు స్త్రీలు పాల్గొన్నారు.



# ఎన్నాళ్లు.. నిరీక్షించాలో..?

- చర్ల నుండి ఆర్టీసీ దూరప్రాంత సేవలు కలలా మారాయా..?
- హైదరాబాద్, విజయవాడ, గుంటూరుకు అందుబాటులో లేని బస్సులు
- జిల్లా కేంద్రం కొత్తగూడెంకు నేరుగా బస్సులేని వైనం
- ఎన్నో వినతిపత్రాలు..అనేక హామీలు.. చర్యలు మాత్రం శూన్యం..!
- స్పందించని ఆర్టీసీ అధికారులు






**చర్ల, మే 10 (ప్రజా జ్యోతి):** చర్ల మండల ప్రజల దూర ప్రాంతాల రవాణా కష్టాలు రోజురోజుకూ మరింత తీవ్రమవుతున్నాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన నగరాలు విజయవాడ, గుంటూరు, అలాగే జిల్లా కేంద్రం కొత్తగూడెంకు నేరుగా ప్రభుత్వ ఆర్టీసీ బస్సు సర్వీసులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చాలా సంవత్సారాలుగా ఈ సమస్య కొనసాగుతున్నప్పటికీ ఇప్పటివరకు అధికారులు, ప్రజాప్రతినిధులు సరైన చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని వ్యక్తమవుతున్నది . మండల పరిధిలో అనేక గ్రామాలు ఉండగా వందలాది మంది ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు, కూలీలు, రైతులు ప్రతిరోజూ ఇతర ప్రాంతాలకు ప్రయాణించాల్సి వస్తోంది. కానీ ప్రభుత్వ ఆర్టీసీ రవాణా సౌకర్యాలు దూరప్రాంతాలకు లేక ప్రజలు ప్రైవేట్ ట్రావెల్స్, ఇతర వ్యక్తిగత వాహనాలపై ఆధారపడాల్సి వస్తోంది. దీంతో ప్రయాణ ఖర్చులు అమాంతం పెరిగిపోతుండగా పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక భారం మోయాల్సి వస్తోంది."గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి" అంటూ గొప్పలు చెప్పే ప్రభుత్వం దూరప్రాంతాలకు కనీస బస్సు సౌకర్యం కూడా కల్పించలేకపోవడం దారుణమని ప్రజలు మండిపడుతున్నారు. చర్ల మండలంలో అత్యవసర వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో ప్రజలు కొత్తగూడెం, ఖమ్మం, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. అయితే నేరుగా బస్సు సౌకర్యం లేకపోవడంతో రోగులు, గర్భిణీలు, వృద్ధులు, చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళల్లో అత్యవసర పరిస్థితులు వచ్చినప్పుడు సరైన రవాణా లేక ప్రాణాలు సైతం ప్రమాదంలో పడుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొన్ని సందర్భాల్లో అంబులెన్స్ అందుబాటులో లేకపోతే ప్రైవేట్ వాహనాలకు వేల రూపాయలు ఖర్చు పెట్టాల్సి వస్తోందని స్థానికులు చెబుతున్నారు.హైదరాబాద్, విజయవాడ, గుంటూరు ప్రాంతాల్లో చదువుకునే విద్యార్థులు చర్ల నుండి ప్రయాణించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని బస్సులు లేకపోవడంతో పలుమార్లు బస్సులు మారాల్సి వస్తోంది అని దీంతో సమయం, డబ్బు రెండూ వృథా అవుతున్నాయని విద్యార్థులు చెబుతున్నారు.ప్రభుత్వ బస్సులు లేకపోవడంతో ప్రతిరోజు చర్ల మండలం నుంచి ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు హైదరాబాద్ కు నడుస్తూ ఉండగా ఒక్క ఆర్టీసీ బస్సు సౌకర్యం కూడా లేదని ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులు అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పండుగలు, సెలవుల సమయంలో టికెట్ ధరలను రెట్టింపు చేస్తున్నారని అనుమతులకు మించిన ప్రయాణికులను ఎక్కించడం, అతి వేగంగా ప్రైవేటు వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల భయం వెంటాడుతోందని చెబుతున్నారు.

**ఎన్నో వినతిపత్రాలు.. స్పందన మాత్రం శూన్యం.!:** చర్ల మండల ప్రజలు ఎన్నోసార్లు ఆర్టీసీ అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఎలాంటి ఫలితం కనిపించడం లేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చర్ల--హైదరాబాద్, చర్ల--విజయవాడ, చర్ల--గుంటూరు, చర్ల--కొత్తగూడెం బస్సు సర్వీసులను ప్రారంభించాలని పదేపదే కోరినా ఇప్పటివరకు స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదని విమర్శిస్తున్నారు. ఎన్నికల సమయంలో మాత్రం హామీల వర్షం కురిపించే నాయకులు ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రజల సమస్యలను పూర్తిగా మరిచిపోతున్నారని మండల వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు."వినతిపత్రాలు తీసుకోవడానికేనా అధికారులు..? ప్రజల కష్టాలు పరిష్కరించడానికా..?" అంటూ మండల ప్రజలు నిలదీస్తున్నారు.చర్ల మండలం వాణిజ్య, వ్యవసాయ, అటవీ ప్రాంతాలకు కేంద్రబిందువుగా ఉన్నప్పటికీ సరైన ఆర్టీసీ సౌకర్యాలు లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు అంటున్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజా రవాణా విస్తరణ గురించి పెద్ద పెద్ద ప్రకటనలు చేస్తుంటే చర్ల వంటి దూర ప్రాంతాలు మాత్రం ఇంకా నిర్లక్ష్యానికి గురవుతున్నాయని మండలవాసులు వాపోతున్నారు.

**మండల ప్రజల ప్రధాన డిమాండ్లు :**చర్ల నుండి హైదరాబాద్‌కు నేరుగా సూపర్ లగ్జరీ / రాజధాని బస్సు ఏర్పాటు, చర్ల--విజయవాడ, గుంటూరు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ఏర్పాటు,
జిల్లా కేంద్రం కొత్తగూడెంకు నేరుగా బస్సు సౌకర్యం ఏర్పాటుచేయాలని కోరుతున్నారు. చర్ల ప్రజలు ఇంకా "ఎన్నాళ్లు నిరీక్షించాలో "..? అని ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం ఎప్పుడు ముగుస్తుంది..?" అంటూ మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు . ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసీ ఉన్నతాధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి చర్ల ప్రజల దూరప్రాంతాలకు రవాణా కష్టాలను అర్థం చేసుకోవాలని ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న దూరప్రాంతాలకు ఆర్టీసీ బస్సు సర్వీసులను త్వరగా ప్రారంభించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### విజయవంతంగా ఐదు వసంతాలు

## పూర్తి చేసుకున్న అకలి అందరి గ్రూప్

– ఎంతోమందికి భరోసాగా నిలిచిన అకలి అందరి గ్రూప్



**చింతకాని మే10 ప్రజాజ్యోతి** మన గ్రూప్ 5 వసంతాలు పూర్తి చేసుకుని 6 వ వసంతంలోకి ప్రవేశించిన శుభ సందర్భంగా చినమండవ గ్రామంలో ఈ రోజు గ్రూప్ తరపున సహాయం అందుకున్న బామ్మ జాలా.క్రిస్టియనమ్మ,ఉప సర్పంచ్ తంగిరాల.మాధవి,వార్డ్ మెంబర్ బేబీరాణి,కల్యాణి, భద్రమ్మ ల చేతుల మీదుగా కేక్ కట్ చేయించడం జరిగింది...ఈ సందర్భంగా "మదర్స్ డే" ను పురస్కరించుకొని మాతృమూర్తులందరికీ గ్రూప్ తరపున శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఎంతోమందికి అకలి అందరి గ్రూప్ తరుపున తనవామతుగా సహాయం చేయడంలో తనదైనా ముద్ర వేసుకున్న గ్రూప్ అకలి అందరి గ్రూప్.ఈ కార్యక్రమాలలో మండేపూడి. మదన్,ఆలేటి.గోపి, పడిశాల.గోపి, పడిశాల .ముత్తారావు, భహాటశీ.ఫణిరాజు, వనం రాంప్రకాశ్, పోట్ల తేజ, మోచర్ల. సూర్యప్రకాశ్, విజయ్, అనిల్, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు వేశారు..మట్టి పోయడం మరిచారు..





**టేకులపల్లి,మే10,ప్రజాజ్యోతి:** గ్రామీణ ప్రాంతాల్లో మట్టి రోడ్లతో ప్రజలు నరక యాతనపడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందు కు గాను ప్రభుత్వం గ్రామాల్లో సీసీ రోడ్లు వేసి వారి జీవన ప్రమాణాలు పెంపొందిం చేందుకు కృషి చేస్తోంది. ప్రతి సంవత్సరం ప్రభుత్వం ఎస్‌డీఎఫ్, పంచాయతీరాజ్‌శాఖ, ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి కోట్లాది రూపాయలను ప్రభుత్వం వెచ్చిస్తోంది.ఈ రోడ్డు నిర్మాణ పనుల్లో కాట్రాక్టర్లు సీసీ రోడ్లు వేస్తున్నారు కానీ ఆరోడ్లకు ఇరువైపులా(రోడ్డుసైడ్ బర్మలకు)మొరం పోయక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలం ఎర్రాయి గూడెం 25 లక్షలు,ఇప్పలతండా14లక్షలు రూపాయలతో రోడ్లు నిర్మాణ పనులను కాంట్రాక్టర్లు యుద్ధప్రాతిపదికన పూర్తి చేశారు.కానీ అప్పటి నుంచి నేటి వరకు రోడ్డు సైడ్ బర్మలకు మొరం పోయక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏదో ఏదో ఒక ప్రమాదం జరిగేదాకా చూస్తూ ఉండడం కంటే ముందుగా స్పందించి రోడ్ సైడ్లు మొరం పోసి ప్రమాదాలకు జరగకుండా చూడడం గ్రామస్తులకు ప్రయాణికులకు ఎంతో సురక్షితమని అన్నారు. రోడ్డు సైడ్లు ప్రమాదంలో ఉన్నాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తస్మాత్ జాగ్రత్తగా ఉండండి. వారిని దృష్టిలో పెట్టుకొని మొరంను పోయించగలరని అధికారులను మండల ప్రజలు కోరుకుంటున్నాను.

### చిరు వ్యాపారులకు

## అండగా "మీకోసం మేమున్నాం టీం "




**చర్ల,మే 10:(ప్రజా జ్యోతి ):** ప్రతి ఆదివారం చర్లలో నిర్వహించే సంతలో చిరు వ్యాపారులు, వీధి వ్యాపారస్తులు మండే ఎండలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ కనీసం నిలువ నీడ కూడా లేక విలవిలాడుతున్న పరిస్థితిని గుర్తించిన "మీకోసం మేమున్నాం టీం" సభ్యులు వారికి అండగా నిలిచారు.ఈ సమస్య తమ దృష్టికి వచ్చిన వెంటనే, ముఖ్యంగా 50 నుంచి 60 సంవత్సరాల వయస్సు గల మహిళా వ్యాపారులకు ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో 7 అడుగుల వెడల్పు గల నీడ గొడుగులను ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం ఒక్కో గొడుగుకు రూ.700 చొప్పున విరాళాలు సేకరిస్తూ ఫండ్ రైజింగ్ కార్యక్రమం చేపట్టారు. ఈ క్రమంలో ఇప్పటికే మూడు విడతలుగా మొత్తం 24 గొడుగులను పంపిణీ చేసిన టీం సభ్యులు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ ఆదివారం ఉదయం 11.30 గంటలకు మరో 8 గొడుగులను చిరు వ్యాపారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మీకోసం మేమున్నాం టీం ఛైర్మన్ లయన్ నీలి ప్రకాష్‌తో పాటు జవ్వాది సతీష్, జవ్వాది హర్షిత్, దొడ్డి సూరిబాబు, రెడ్డి శ్రీనివాస్, పున్నం రామకృష్ణ, దొడ్డి తాతారావు, కవ్వాల రాము, కాకి అనిల్, చింతలపాటి అశోక్, ఆలం ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే కర్నాటి ప్రమాణ స్వీకారం



**బోనకల్, మే 10 (ప్రజా జ్యోతి):** నేడే బోనకల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా నియమింపబడ్డ మండల పరిధిలోని రాయన్నపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామకోటేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. సోమవారం సాయంత్రం 5 గంటలకు బోనకల్ మండల కేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనున్నది. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొననున్నారు. కావున ఈ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాల్సిందిగా బోనకల్ కాంగ్రెస్ మండల కమిటీ కోరారు.

### బండి సంజయ్‌ను

## మంత్రి పదవి నుంచి తొలగించాలి

కేసును సిట్‌కు అప్పగించాలని జేబీపీ డిమాండ్



**కొత్తగూడెం, మే 10 ( ప్రజాజ్యోతి )** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడిపై నమోదైన లైంగిక వేధింపుల కేసును నిష్పాక్షికంగా విచారించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయాలని బండి సంజయ్‌ను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. ఆదివారం కొత్తగూడెంలో ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబ సభ్యులను బెదిరించారనే ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. మహిళల భద్రత, గౌరవం, న్యాయం వంటి అంశాలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న సమయంలో కేంద్ర మంత్రికి సంబంధించిన కుటుంబ సభ్యుడిపై ఇలాంటి ఆరోపణలు రావడం విచారకరమన్నారు. రాజకీయ హోదాలు, అధికార ప్రభావం కారణంగా దర్యాప్తు ప్రభావితమయ్యే అవకాశాలు ఉన్నందున రాష్ట్ర స్థాయిలో సిట్ ఏర్పాటు చేసి పారదర్శకంగా విచారణ జరపాలని కోరారు. బాధిత కుటుంబానికి పూర్తి రక్షణ కల్పించడంతో పాటు కేసులో దోషులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చట్టం ముందు అందరూ సమానులనే రాజ్యాంగ సూత్రాన్ని ప్రభుత్వం కాపాడాలని అధికారంలో ఉన్నవారికి ఒక న్యాయం సామాన్య ప్రజలకు మరో న్యాయం అనే పరిస్థితి ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని వ్యాఖ్యానించారు. మహిళలపై నేరాల విషయంలో రాజకీయ ప్రభావాలకు తావులేకుండా ప్రభుత్వం వ్యవహరించాలని సూచించారు. దేశ ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన పదవుల్లో ఉన్నవారు తమపై లేదా కుటుంబ సభ్యులపై వచ్చిన ఆరోపణల విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ఈ కేసులో పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి నిజాలు వెలుగులోకి తేవాలని, బాధితులకు న్యాయం జరిగే వరకు జేబీపీ తరఫున పోరాటం కొనసాగిస్తామని యెర్రా కామేష్ స్పష్టం చేశారు.

# దైవ చింతన తోనే మానసిక ప్రశాంతత

## రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవనంద సరస్వతి స్వామి కొల్చారంలో పాదుక పూజ

కొల్చారం (ప్రజాజ్యోతి ) మే 10: దైవ చింతన తోనే మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని రంగంపేట్ ఆశ్రమ పిఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవ నంద సరస్వతి స్వామి భక్తులకు సూచించారు. సోమవారం నాడు మండల కేంద్రమైన కొల్చారంలో స్వామి శిష్యుడు సిరిమామిడి పాండు రంగాచారి పద్మ, చింతామణి మంజుల నాగరాజు చారి ,గోపోజు సుచిత్ర రాజు చారి ,



విఠలాచారి దంపతులు భక్తి భావంతో శివాలయంలో గ్రామ పురోహితులు కొలాచల శ్రీనివాస్ శర్మ.హర్ష వర్ధన్ శర్మ వేదమంత్రముల మధ్య . శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారికి పాదపూజ, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. తదనంతరం పాదపూజ కార్యక్రమంలో భాగంగా శ్రీ శ్రీ శ్రీమాధవానంద సరస్వతి స్వామి వారు భక్తులనుద్దేషించి మాట్లాడుతూ కృతజ్ఞత యొక్క ప్రత్యేక వ్యక్తీకరణ పాద పూజ. గౌరవనీయమైన ఆధ్యాత్మిక మార్గదర్శికి కృతజ్ఞతలు తెలిపేటప్పుడు ఈ అభ్యాసం చేయడం ఆచారం. సంస్కృతంలో, పద పదం పాదం లేదా పాదాలను సూచిస్తుంది. మనం గౌరవించే వ్యక్తిని పాద పూజ అంటారు. సదాశివుడు శ్రీ గురుగీతగా పిలవబడే ఆగమంలో మంత్ర మాల గురోర్వ్య ముక్తింల గురో కృపా" అని వెల్లడిస్తుంది. ఆరాధన యొక్క ప్రారంభమూలం గురుపాదం, గురువు యొక్క పాదాలు మరియు మంత్రానికి మూలం గురు వాక్యం, గురువాక్యం. గురు మూర్తి, గురువు యొక్క మూర్తీభవించిన రూపం, ధ్యానం (ధ్యానం) యొక్క మూలం మరియు సారాంశం. గురుకృపా, గురువు యొక్క దయ మరియు కరుణ స్వాతంత్ర్యానికి ప్రారంభ కారణం కృతజ్ఞత యొక్క ప్రత్యేక వ్యక్తీకరణ పాద పూజ. గౌరవనీయమైన ఆధ్యాత్మిక మార్గదర్శికి కృతజ్ఞతలు తెలిపేటప్పుడు వదం పాదం లేదా పాదాలను సూచిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జూలకంటి సంగమేశ్వర్, రామకృష్ణ గౌడ్, అశోక్, బొజ్జ వెంకటరమణ, దశరథ, రాములు అశోక్,రితిన్, తమ్మలి నవీన్ , విఠల్ సంతోష్,నవీన్, బొజ్జ వీరేశం, నర్సిములు, సంతోష్, రామానుజం, మల్లయ్య, పోచయ్య, నారాయణ, సిద్దిరాములు, బూదయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయంగా ఎదుర్కోలేక ఏదో కుట్రలు

మొదటిపేజీ తరువాయి..

కొందరు ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తాను ఫాం హౌస్‌లో ఎలుకని కాదని, అయ్య పేరు, తాత పేరు చెప్పి రాజకీయాల్లోకి రాలేదని.. కాషాయ జెండాను భుజంపై మోసిన వ్యక్తినన్నారు. యువ మోర్చా కార్యకర్తగా, ఏబీవీపీ కార్యకర్త, బీజేపీ కార్యకర్తగా, మోదీ శిష్యుడిగా ఎప్పుడూ తలవంచే ప్రసక్తే లేదన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో బీజేపీ నిర్వహించిన భారీ బహిరంగసభలో బండి సంజయ్ మాట్లాడుతూ.. 'ప్రధాని నరేంద్ర మోదీ ఈ నినాదంతోనే 9,400 కోట్ల రూపాయలు తెలంగాణకు ఇచ్చారు. జై శ్రీరామ్ నినాదంతోనే రాష్ట్రానికి నిధులు ఇస్తున్నారు. మోదీ లేకపోతే తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం నడవదు. మేం కేంద్రం నుంచి తెలంగాణకు నిధులు ఇస్తుంటే.. ఇక్కడి కాంగ్రెస్ పాలకులు ఢిల్లీకి మూటలు మోస్తున్నారు.తెలంగాణ ఎన్నికల సమయంలో రాష్ట్రానికి వచ్చిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సోనియా గాంధీ ఆరు గ్యారంటీల హామీలు ఇచ్చారు. వాటిని



అమలు చేయలేక కాంగ్రెస్ పెద్దలు తెలంగాణకు రావడం మానేశారు. రాష్ట్రానికి రావడానికి ముఖం చాటేస్తున్నారు. బెంగాల్‌లో అంత ఈజీగా బీజేపీ గెలవలేదు. అనేక మంది కార్యకర్తలు బలిదానంతో అధికారం సాధ్యమైంది. మహిళా మోర్చా కార్యకర్తల్ని హత్యాచారం చేశారు. ఇంట్లో కట్టేసి ఎంతో మందిని నిప్పు పెట్టి సజీవ దహనం చేశారు. కార్యకర్తలు కష్టపడి పనిచేయడంతో అమిత్ షా, నరేంద్ర మోదీలు బెంగాల్‌లో బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చారు. కేరళలో ఓ ఏబీవీపీ ర్యాలీకి వెళ్లాను. ఓ నేత అద్భుతంగా స్పీచ్ ఇచ్చారు. ఆయన స్పీచ్ ఇస్తుంటే మధ్యలో కన్ను బయటకు వచ్చింది. అంతా ఆశ్చర్యపోయాం. పీఎఫ్ఐ మైనారిటీ గూండాలు నా చేతులు కట్టేసి నా కళ్లు పీకేశాయి. అయినా తాను పారిపోయే వ్యక్తిని కాదని దేశం కోసం ధైర్యం కోసం పోరాటం చేస్తున్నారు. రాజ్యసభలో సుందరం మాస్టర్ రెండు కాళ్లు నరికేస్తే పెట్టుడు కాళ్లతో పనిచేస్తున్నారు. ఆయనకు ప్రధాని మోదీ రాజ్యసభ ఛాన్స్ ఇచ్చారు. అక్కడక్కడా చిన్న చిన్న విభేదాలు ఉంటాయి. వాటన్నింటిని పక్కనపెట్టి తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకువద్దాం. కార్యకర్తలు, అమరవీరుల బలిదానాలకు అప్పుడే విలువు ఉంటుంది. తెలంగాణ రాష్ట్రానికి నిధులిచ్చేది మనం. అభివృద్ధి చేసేది మనం. కానీ తెలంగాణ ప్రభుత్వం ధాన్యం కొంటలేదు. రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. ఇంతవరకూ కొనుగోలు చేయడకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారు. ఉద్యోగులకు డీఏ, పీఆర్సీ లేదు. విద్యార్థులకు, నిరుద్యోగులకు భరోసా లేదు. రైతు భరోసా లేదు, రైతు బోనస్ లేదు. కేవలం ఢిల్లీకి పైసలు పంపడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజనకు, రైల్వేకు నిధులు, కొనుగోలు కేంద్రాలకు, శ్మశాన వాటికలకు నిధులు కేంద్రం ఇస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం బద్నాం చేసే ప్రయత్నం చేస్తోంది. రాష్ట్ర అభివృద్ధి కోసం మనం పనిచేద్దాం. ఏ వర్గానికి కొమ్ముకాయం. సనాతన ధర్మాన్ని కించపరిచేస్తే బీజేపీ కార్యకర్త చూస్తూ ఊరుకోదని గుర్తుంచుకోవాలని' అన్నారు.

# ఇది సరికొత్త ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. మిత్రులైనా శత్రువులైనా అందరికీ ఒకే చట్టమని స్పష్టం చేశారు. తాను విజయ్ మామ అని, అన్నీ మంచి పనులు చేస్తాడని చెప్పారు.డైరెక్టర్ కుమారుడు నేడు సీఎం అయ్యాడని, తాను అందరివాడినని విజయ్ తెలిపారు. ఎన్నో కష్టాలను అధిగమించి ఈ స్థాయికి వచ్చానని, తనను ఎంతోమంది ఎన్నోరకాలుగా ఇబ్బందిపెట్టారని ఆరోపించారు. కానీ అనుకున్న లక్ష్యాలను సాధిస్తామని తెలిపారు. టీవీకేలో ఒకే ఒక అధికార కేంద్రం ఉందని, అది విజయ్ మాత్రమేనని స్పష్టం చేశారు. తమిళనాడులో ఇప్పుడు ప్రజా ప్రభుత్వం వచ్చిందని తెలిపారు. హామీల అమలుకు కొంత సమయం ఇవ్వండని, డీఎంకే ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి వెళ్లిందని ఆరోపణలు చేశారు.మహిళలు, యువకులు, రైతులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, మత్స్యకారులు మన టీవీకే ప్రభుత్వంలో అందరూ బాగుంటారు. పుట్టుకతో ప్రతి ఒక్కరూ సమానమే అనేది మన రాజీలేని ప్రాథమిక సిద్ధాంతం. మైనారిటీ సోదరులారా, మన టీవీకే ప్రభుత్వం మీకు అండగా నిలుస్తుంది. ఇందులో మీకు ఎలాంటి సందేహం అవసరం లేదు. హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు అందరి ప్రతిరూపమే ఈ విజయ్ ముఖం. మీరు నూరు శాతం ఈ విజయ్‌ను నమ్మవచ్చు. ఇంతటి గొప్ప అవకాశాన్ని కల్పించిన తమిళనాడు ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నేను ముఖ్యంగా ఇంకొకరికి కూడా కృతజ్ఞతలు చెప్పాలి వాళ్లే ఈ విజయ్ మామ చిట్టి నేస్తాలు. వాళ్ల వల్లే ఇదంతా సాధ్యమైంది. మీ రుణం ఎలా తీర్చుకోవాలో మీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ఈ విజయ్ మామ మీ కోసం అన్ని మంచి పనులు చేస్తాడు. నమ్మకంతో ఉండండి. రండి, మనమంతా కలిసి ఒక సరికొత్త పరిపాలనను అందిద్దామని అన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం సచివాలయానికి వెళ్లిన విజయ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. నూతన సీఎంకు అధికారులు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేశారు. తమిళనాడు కేబినెట్‌లో ప్రస్తుతం మిత్రపక్షాలకు నేతలకు చోటు దక్కలేదు. మిత్రపక్షాలను సంప్రదించి తర్వాత కేబినెట్ విస్తరణ చేయనున్నట్లు సమాచారం. విజయ్ తల్లిదండ్రులు చంద్రశేఖర్, శోభా చంద్రశేఖర్, ఇతర కుటుంబ సభ్యులు, టీవీకే నాయకులు, మద్దతు ఇచ్చిన పార్టీ నాయకులు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తరలివచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా హాజరయ్యారు. కార్యకర్తలు, సినీ ప్రముఖులు సైతం విజయ్ ప్రమాణ స్వీకారానికి వచ్చారు.ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన విజయ్‌కు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో ఆయన పరిపాలన అద్భుతంగా సాగాలని ఆకాంక్షించారు. ప్రజల అభివృద్ధి కోసం అన్ని రకాలుగా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తుందని అన్నారు. మరోవైపు విజయ్‌కు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అభినందనలు తెలిపారు. రాష్ట్ర రాజకీయ, సామాజిక చైతన్యాన్ని దీర్ఘకాలంగా నిర్వచిస్తూ వస్తున్న ఆదర్శాలు, పాలనను ముందుకు నడిపిస్తాయని తనకు పూర్తి నమ్మకం ఉందని ఆయన పేర్కొన్నారు. తమిళనాడు వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది ప్రజలు, ముఖ్యంగా ఆశయాలు కలిగిన యువత, టీవీకేపై తమ నమ్మకాన్ని ఉంచారు. ఆయన నాయకత్వంలో ఆదర్శాలు పాలనను ముందుకు నడిపిస్తూనే, దేశానికి స్ఫూర్తినిస్తాయని నాకు పూర్తి నమ్మకం ఉంది. కరుణ, సమ్మిళితత్వం, అంకితభావంతో ప్రజలకు సేవ చేయడంలో కొత్త ప్రభుత్వం గొప్ప విజయాన్ని సాధించాలని ఆశిస్తున్నాను" అని తెలిపారు.

# భూభారతి వచ్చినా అవే సమస్యలు!

మొదటిపేజీ తరువాయి..

సంబంధించిన సాఫ్ట్‌వేర్ మాడ్యూల్స్‌లో సాంకేతిక లోపాలు ఇంకా వెంటాడుతున్నాయి. ప్రభుత్వం కేవలం పోర్టల్ పేరు మార్చడంపై ఉన్న శ్రద్ధ, క్షేత్రస్థాయిలో దరఖాస్తుల పరిష్కారంపై చూపడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భూభారతిలో భాగంగా ప్రభుత్వం ప్రకటించిన సమగ్ర భూ సర్వే రైతుల్లో కొత్త ఆందోళనలను రేకెత్తిస్తోంది. అత్యాధునిక రోవర్లు, డ్రోన్ల ద్వారా ప్రతి సెంటు భూమిని కొలుస్తామని ప్రభుత్వం చెబుతున్నా, ఈ ప్రక్రియ పూర్తి కావడానికి కనీసం రెండు నుండి మూడు ఏళ్లు పట్టే అవకాశం ఉంది. ఈ లోపు పెండింగ్‌లో ఉన్న లక్షలాది సమస్యల పరిస్థితి ఏమిటన్నది ఎవరికీ అర్థం కావడం లేదు. సర్వే పూర్తయ్యే వరకు రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లలో జాప్యం జరిగితే సామాన్య రైతులకు సాగు పెట్టుబడి కోసం రుణాలు పుట్టడం కూడా గగనంగా మారే ప్రమాదం ఉంది.నిషేధిత భూముల జాబితా (22ఏ) అంశం భూభారతి వచ్చిన తర్వాత మరింత క్లిష్టంగా మారింది. ఎన్నికల సమయంలో ఈ భూములను జాబితా నుండి తొలగిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యేలు, ఇప్పుడు నోరు మెదపడం లేదు. అసైన్డ్, దేవాదాయ భూముల సమస్యలపై ప్రభుత్వం నుండి స్పష్టమైన గైడ్‌లైన్స్ రాకపోవడంతో అధికారులు చేతులెత్తేస్తున్నారు. దీంతో బాధితులు అటు సచివాలయం, ఇటు స్థానిక ఎమ్మెల్యేల ఇళ్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఇచ్చిన హామీలు ఇప్పుడు ప్రభుత్వానికి గుదిబండగా మారాయి. గతంలో కలెక్టర్లకు మాత్రమే ఉన్న అధికారాలను భూభారతి ద్వారా ఆర్డీవోలు, తహశీల్దార్లకు అప్పగించడం అవినీతి కి కొత్త ద్వారాలు తెరిచినట్లయిందని విమర్శలు వస్తున్నాయి. గతంలో కేవలం క్లిక్ 'తో అయ్యే పనులకు కూడా ఇప్పుడు క్షేత్రస్థాయిలో పైరవీలు చేయాల్సి వస్తోంది. రికార్డుల తారుమారు, ఒకరి భూమిని మరొకరి పేరు మీదకు మార్చడం వంటి ఫిర్యాదులు తహశీల్దార్ కార్యాలయాల్లో వెల్లువెత్తుతున్నాయి.






Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967